AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 141 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, మంగళవారం 01-07-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




శ్రీలంక నేవీ అదుపులో మన జాలర్లు



బంకర్ బస్టర్ క్షిపణులపై భారత్ దృష్టి: శత్రువుల భూగర్భ స్థావరాలే లక్ష్యం!

## విద్యావ్యవస్థ అస్తవ్యస్తం... ఏపీఈసెట్

# అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ

### హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియట్..!

అమాత్యా మేలుకో.. పప్పూ నిద్ర వదులు

ఈసెట్ కౌన్సెలింగ్‌లో తీవ్ర జాప్యం అంటూ ప్రభుత్వంపై విరుచుకుపడిన జగన్

ఫలితాలొచ్చి 45 రోజులైనా అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాలేదని విమర్శ

“అమాత్యా మేలుకో, పప్పూ నిద్ర వదులు” అంటూ ఘాటు వ్యాఖ్యలు



రాష్ట్రంలో కొత్తగా ఏర్పడిన ప్రభుత్వం విద్యావ్యవస్థను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తోందని, అందుకు ఏపీ ఈసెట్ అడ్మిషన్ల ప్రక్రియలో జరుగుతున్న మిగతా 2లో

## ఆఖరి వ్యక్తికి సైతం సంక్షేమ పథకాలు



అదే మా సంకల్పం: ప్రధాని నరేంద్ర మోదీ

విద్యానంద్‌జీ మహారాజ్ శత జయంతి వేడుకలు ప్రారంభం

మోదీకి ‘ధర్మ చక్రవర్తి’ బిరుదు ప్రదానం చేసిన నిర్వాహకులు

న్యూఢిల్లీ: ప్రపంచంలోనే అత్యంత ప్రాచీన నాగరికత, సజీవ సంస్కృతి మన సొంతమని ప్రధాని మోదీ పేర్కొన్నారు. మిగతా 2లో

## సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు’

### నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది!

ప్రభుత్వ వార్షికోత్సవం సందర్భంగా ‘సుపరిపాలనలో తొలిఅడుగు’ కార్యక్రమం

నెల రోజుల పాటు ప్రజల్లోకి వెళ్లాలని ఎమ్మెల్యేలు, ఎంపీలకు చంద్రబాబు ఆదేశం

మనం చేసిన మంచి పనులను వివరిస్తూనే, వైసీపీ కుట్రలను తిప్పికొట్టాలని పిలుపు

ప్రతి ఎమ్మెల్యే పనితీరుపై సర్వేలు చేయిస్తున్నా.. బాగోకపోతే చర్యలు తప్పవని హెచ్చరిక

తప్పులు పునరావృతం కావొద్దని, 2029 గెలుపే లక్ష్యంగా పనిచేయాలని సూచన

రాజకీయ ముసుగులో ఉన్న ఆర్థిక ఉగ్రవాదులతో ప్రమాదమని తీవ్ర విమర్శలు




సోషల్ మీడియా పై ఏపీ సీఎం చంద్రబాబు సంచలన వ్యాఖ్యలు చేశారు. సీఎం చంద్రబాబు అధ్యక్షతన మంగళగిరిలోని టీడీపీ కేంద్ర కార్యాలయంలో పార్టీ విస్తృత స్థాయి సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో సీఎం చంద్రబాబు మాట్లాడుతూ.. సోషల్ మీడియాలో అనుచిత పోస్టులపై సీఎం చంద్రబాబు మరోసారి సీరియస్ అయ్యారు. మిగతా 2లో

## సమర్థుడికే అధ్యక్ష బాధ్యతలు



- పార్టీ సారథి ఎవరో ఎల్లుండి తేలిపోతుంది
- బీజేపీ ఓబీసీ మోర్చా జాతీయ అధ్యక్షుడు లక్ష్మణ్
- సమర్థ నాయకుడికే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని బీజేపీ జాతీయ ఎన్నికల అధికారి, ఎంపీ లక్ష్మణ్ తెలిపారు.
- పార్టీ సారథి ఎవరో మంగళవారం తెలిపోతుందని చెప్పారు.

రామగిరి, : సమర్థ నాయకుడికే బీజేపీ రాష్ట్ర అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తామని మిగతా 2లో

## 100 ఏళ్ల అభివృద్ధికి

# ప్రణాళిక రచిస్తున్నాం

### 2029లో నియోజకవర్గాల పునర్విభజన.. కొత్త వారికి చాన్స్

### భారత్‌కే ఫ్యూచర్: సీఎం రేవంత్

### ప్రపంచమంతా మెచ్చేలా భారత్ ఫ్యూచర్ సిటీ నిర్మిస్తాం

### అభివృద్ధికి నేతలంతా కలిసి రావాలి

ప్రపంచశ్రేణి నగరంగా హైదరాబాద్‌నుం తీర్చిదిద్దేందుకు పనిచేస్తున్నాం

రాష్ట్ర సమ్మిళిత అభివృద్ధికి కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా విభజన

డిసెంబర్ 9లోగా విజన్ డాక్యుమెంట్

కాంగ్రెస్ వేసిన బీజంతోనే హైటెక్ సిటీ ఏర్పాటు

రాష్ట్రానికి మోదీ ఇచ్చింది, కిషన్‌రెడ్డి తెచ్చింది ఏముంది?

గచ్చిబౌలిలో పీజేఆర్ ఫ్లైఓవర్ ప్రారంభోత్సవంలో సీఎం రేవంత్‌రెడ్డి

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరాలైన న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో పోటీ పడేలా చేయాలన్న మా యజ్ఞం ఎంత మంది రాక్షసులు అడ్డుపడినా ఆగదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు.

ఎంత మంది అడ్డుపడినా ఆ అడ్డంకులు, అవాంతరాలు తొలగించుకుంటూ రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు.

ప్రభుత్వ ప్రయత్నానికి జీహెచ్ఎంసీ ప్రజాప్రతినిధులు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారని, మీరే ఈ ప్రభుత్వ ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు.

ప్రభుత్వానికి ఎన్నికలప్పుడే రాజకీయాలు అని, ఇప్పుడు ప్రజల అభివృద్ధే బాధ్యతగా భావిస్తున్నామన్నారు.



రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజన్‌కు సంబంధించి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు. 2029లో నియోజకవర్గ పునర్విభజన జరుగబోతున్నదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు.

హైదరాబాద్ నగరాన్ని ప్రపంచ స్థాయి నగరాలైన న్యూయార్క్, టోక్యో వంటి నగరాలతో పోటీ పడేలా చేయాలన్న మా యజ్ఞం ఎంత మంది రాక్షసులు అడ్డుపడినా ఆగదని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి హాట్ కామెంట్స్ చేశారు. ఎంత మంది అడ్డుపడినా ఆ మిగతా 2లో

## ఎన్నిసార్లు పసుపు బోర్డును ప్రారంభిస్తారు



- పసుపు బోర్డును నిజామాబాద్ లో ఇదివరకే రెండుసార్లు ప్రారంభించారని కేంద్ర హోం మంత్రి అమిత్ షా ఇప్పుడు మూడోసారి ప్రారంభించేందుకు వస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు.
- కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, యాకుత్ పురా నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు, యువకులు ఆమె సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు.

పసుపు బోర్డును నిజామాబాద్?లో ఇదివరకే రెండుసార్లు ప్రారంభించారని కేంద్ర మిగతా 2లో

## ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్.. శిథిలాల కింద చిక్కుకున్న 10 మంది



రాష్ట్రంలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు కురవడంతో వాగులు వంకలు పొంగిపొర్లుతున్నాయి.

రాష్ట్రంలో భారీ వర్షాలు బీభత్సం సృష్టిస్తున్నాయి. ఉత్తరాఖండ్‌లో భారీ వర్షాలు మిగతా 2లో

## రోజంతా కోర్టులో కూర్చోబెడతారా’

ఇరాన్‌పై దాడుల అనంతరం అమెరికా ఇజ్రాయెల్ మధ్య మరింత సాన్నిహిత్యం ఏర్పడింది.



వాషింగ్టన్: ఇరాన్‌పై దాడుల అనంతరం అమెరికా ఇజ్రాయెల్ మధ్య మరింత సాన్నిహిత్యం ఏర్పడింది. తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మరోమారు ఇజ్రాయెల్ ప్రధాని బెంజమిన్ నెతన్యాహుకు మిగతా 2లో

## గాజాలో 24 గంటల్లో 81 మంది మృతి

గాజా వ్యాప్తంగా ఇజ్రాయెల్ ఆర్మీ యథేచ్ఛగా సాగించిన దాడుల్లో గత 24 గంటల వ్యవధిలో కనీసం 81 మంది పాలస్తీనియన్లు చనిపోయారని, 422 మంది గాయాల పాలయ్యారని గాజా ఆరోగ్య విభాగం తెలిపింది.



డెయిర్ అల్-బలాహ్: గాజా వ్యాప్తంగా ఇజ్రాయెల్ ఆర్మీ యథేచ్ఛగా సాగించిన దాడుల్లో గత 24 గంటల వ్యవధిలో కనీసం 81 మంది పాలస్తీనియన్లు చనిపోయారని, మిగతా 2లో

## బీజేపీని ఎదిరించే దమ్మున్న పార్టీ కాంగ్రెస్




- దేశంలో బీజేపీని ఎదిరించే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని చీఫ్ వైఎస్ షర్మిల వెల్లడించారు. నేడు కృష్ణా జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వైఎస్ షర్మిల పాల్గొన్నారు.
- ఈ సమావేశంలో ఆమె రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తమ ప్రధాన అజెండా అని ప్రకటించారు.

నేను చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నందుకు ఆనందంగా ఉంది

అహంకారం వల్లే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 151 సీట్ల నుంచి 11కు పడిపోయిందని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు.

అమరావతిలో ఆయన మాట్లాడుతూ ఆనాటి పాలన దారుణమని చెప్పారు.పవిత్ర దేవాలయంలా పార్టీ కార్యాలయాన్ని భావిస్తామని గత ప్రభుత్వంలో దాడి చేస్తే ఎవరూ పట్టించుకోలేదన్నారు.

మనం అధికారంలో ఉండాలా లేదా ప్రతిపక్షంలో ఉండాలా అనేది ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు.

## అహంకారం వల్లే

# అలా జరిగింది

### అరాచకాలకు పాల్పడకూడదు

### మనం ఎక్కడ కూర్చోవాలో ప్రజలే నిర్ణయిస్తారు

అహంకారం వల్లే వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ 151 సీట్ల నుంచి 11కు పడిపోయిందని మంత్రి నారా లోకేశ్ ఎద్దేవా చేశారు. అమరావతిలో ఆయన మాట్లాడుతూ ఆనాటి పాలన దారుణమని చెప్పారు.పవిత్ర దేవాలయంలా పార్టీ కార్యాలయాన్ని భావిస్తామని గత ప్రభుత్వంలో



## తాడిపత్రిలో ఆటవిక రాజ్యం.. పోలీసులు అడ్డుకోవడమేంటి?’




- తాడిపత్రిలో ఆటవిక రాజ్యం నడుస్తోందని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి.
- తాడిపత్రి వెళ్లిన పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు.

### ఉత్తరాఖండ్‌లో క్లౌడ్ బరస్ట్.. శిథిలాల కింద చిక్కుకున్న 10 మంది

కురవడంతో వాగులు వంకలు పొంగిపోర్లుతున్నాయి. రహదారులు చెరువులను తలపిస్తున్నాయి.పలుచోట్లు కొండచరియలు విరిగి పడుతున్నాయి. కలపను విచాక్షణరహితంగా నరకడంతోనే కొండచరియలు విరిగిపడుతున్నాయని స్థానికులు తెలిపారు. ఈ క్రమంలో తాజాగా రాష్ట్రంలో క్లౌడ్ బస్టింగ్ జరిగిందని వాతావరణ శాఖ అధికారులు వెల్లడించారు.ఈ తరుణంలో ఉత్తరాఖండ్ లోని ఉత్తర కాశీ జిల్లాలో క్లౌడ్ బరస్ట్ సంభవించింది. దీని ప్రభావంతో బార్‌కోట్-యమునోత్రి మార్గంలోని సిలాయ్ బాంద్‌లో భారీ వర్షాలు కురిశాయి. ఈ భారీ వర్షాలకు నిర్మాణంలో ఉన్న ఓ హోటల్ ధ్వంసమైంది. ఈ సమయంలో అక్కడే పదిమంది కార్మికులు పనిచేస్తున్నారు. ఇక, ఒక్కసారిగా హోటల్ కూలిపోవడంతో పనిచేస్తున్న 10 మంది శిథిలాల కింద చిక్కుకున్నారు.

## రోజంతా కోర్టులో కూర్చోబెడతారా'

మద్దతుగా నిలిచారు. అతనిపై వచ్చిన అవినీతి అరోపణలపై జరుగుతున్న విచారణ అర్థంలేనిదన్నారు. ట్రంప్ తన ట్రూత్ సోషల్‌లో చేసిన ఒక పోస్ట్ లో ఇజ్రాయెల్ ప్రధానిపై చేస్తున్న ఆరోపణలు భయంకరమైనవిగా పేర్కొన్నారు.2019లో ఇజ్రాయెల్‌లో లంచం, మోసం, నమ్మక ద్రోహం ఆరోపణలతో తనపై మోపిన పలు అభియోగాలను ప్రధాని నెతన్యాహు ఖండించారు. ఈ అభియోగాలపై 2020లో విచారణ ప్రారంభమైంది. వీటిలో మూడు క్రిమినల్ కేసులు కూడా ఉన్నాయి. కాగా ఈ అవినీతి కేసులో తాను సాక్ష్యం చెప్పడాన్ని వాయిదా వేయాలని నెతన్యాహు కోరగా, కోర్టు దానిని తిరస్కరించింది. 'ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహుకు వ్యతిరేకంగా జరుగుతున్న చర్య చాలా దారుణం.

## గాజాలో 24 గంటల్లో 81 మంది మృతి

422 మంది గాయాల పాలయ్యారని గాజా ఆరోగ్య విభాగం తెలిపింది. గాజా నగరంలోని పాలస్తీనా స్టేడియంలో ఆశ్రయం పొందుతున్న 12 మంది శరణార్థులు సైతం ప్రాణాలు కోల్పోయారు. అపార్టుమెంట్లపై జరిగిన దాడిలో మరో 8 మంది మృతి చెందారని షిఫా ఆస్పత్రి వర్గాలు తెలిపాయి. మరో 23 మృతదేహాలను తమ ఆస్పత్రి మార్చురీకి తీసుకువచ్చారని నాస్సెర్ ఆస్పత్రి అధికారులు చెప్పారు. టుఫ్ఫాలో నలుగురు చిన్నారులు సహా 11 మంది మృతి చెందారని అహ్లి ఆస్పత్రి తెలిపింది. రఫాలోని ఆహార పంపిణీ కేంద్రం వద్ద జనంపై ఇజ్రాయెల్ ఆర్మీ జరిపిన కాల్పుల్లో ఆరుగురు, ఖాన్‌యూనిస్ నగరంలోని అల్ ఖరారాలో నలుగురు చనిపోయారు. గాజాలో అమెరికా, ఇజ్రాయెల్ ప్రభుత్వాల సాయంతో ఏర్పాటు చేసిన ఆహార పంపిణీ కేంద్రాల వద్ద జనంపై కాల్పులు జరపాలని ఆర్మీకి ఆదేశాలు జారీ చేసినట్లుగా వచ్చిన వార్తలను ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ తీవ్రంగా ఖండించారు.

## సమర్థుడికే అధ్యక్ష బాధ్యతలు

బీజేపీ జాతీయ ఎన్నికల అధికారి, ఎంపీ లక్ష్మణ్ తెలిపారు. పార్టీ సారథి ఎవరో మంగళవారం తెలిపోతుందని చెప్పారు. కార్యకర్తల అభిప్రాయం మేరకు పార్టీ నిర్ణయం ఉంటుందన్నారు. శనివారం నల్లగొండలో లక్ష్మణ్ విలేకరులతో మా ట్లాడారు. సామాన్య కార్యకర్త కూడా జాతీయ అధ్యక్షుడిగా, రాష్ట్ర అధ్యక్షుడిగా ఎన్నిక కావడం బీజేపీలోనే సాధ్యమన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్లతోనే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని కాంగ్రెస్ సర్కారును డిమాండ్ చేశారు. రిజర్వేషన్ల అంశాన్ని మ్యానిఫెస్టోలో పెట్టి, బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చాక.. ఇప్పుడు చేతులెత్తేయాలని చూస్తే.. కర్రు కాల్చి వాత పెట్టడానికి బీసీలు సిద్ధంగా ఉన్నారని హెచ్చరించారు. కాగా, బీసీలు ఆర్థికంగా బలోపేతం కావాలని ప్రధాని మోదీ చేస్తున్న జన, కులగణనను ప్రతిపక్షాలు జీర్ణించుకోలేకపోతున్నాయని లక్ష్మణ్ మండిపడ్డారు.

## ఎన్నిసార్లు పసుపు బోర్డును ప్రారంభిస్తారు

హొం మంత్రి అమిత్ షా ఇప్పుడు మూడోసారి ప్రారంభించేందుకు వస్తున్నారని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత విమర్శించారు.కూకట్ పల్లి, శేరిలింగంపల్లి, పటాన్ చెరు, యాకుత్ పురా నియోజకవర్గాలకు చెందిన విద్యార్థులు, యువకులు ఆమె సమక్షంలో తెలంగాణ జాగృతిలో చేరారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పసుపు బోర్డుకు పదే పదే ప్రారంభోత్సవాలు చేయడం కాదని ఎన్ డీఏ ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే పసుపు బోర్డుకు చట్టబద్ధత కల్పించాలన్నారు. నిజామాబాద్ లోనే పసుపుకు క్వింటాల్ కు రూ.15 వేల మద్దతు ధర ప్రకటించి వెళ్లాలని డిమాండ్ చేశారు. పసుపు బోర్డుకు చట్టబద్ధత కల్పించక పోవడంతో మొన్నటి బడ్జెట్ లో ఒక్క రూపాయి కూడా కేటాయించలేదన్నారు. నిజామాబాద్ జిల్లా రైతులు సంతోష పడేలా అమిత్ షా మద్దతు ధరపై స్పష్టత ఇవ్వాలని సూచించారు. రాష్ట్ర ప్రజలు ఎదుర్కొంటోన్న సమస్యలను తెలంగాణ జాగృతి నుంచి లేవనెత్తుతుంటే కాంగ్రెస్ పార్టీ ఉలిక్కి పడుతోందన్నారు. కాంగ్రెస్ పాలనలో విద్యార్థులు, మహిళలు, అన్నివర్గాల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఆఖరి వ్యక్తికి సైతం సంక్షేమ పథకాలు

ఎందరో యోగులు, గురువులు, ఆచార్యులు, సాధువులు అందించిన మన ఆలోచనలు, ఆశయాలు, తాత్వికత శాశ్వతమని, అందుకే భరతజాతి వేలాది సంవత్సరాలుగా సజీవంగా మనగలుగుతోందని వివరించారు. ప్రఖ్యాత జైన ఆధ్యాత్మిక గురువు ఆచార్య శ్రీవిద్యానంద్‌జీ మహారాజ్ శత జయంతి వేడుకలు, ఏడాదిపాటు జరిగే శతాబ్ది ఉత్సవాలు ఢిల్లీలో ప్రారంభమయ్యాయి. కేంద్ర సాంస్కృతిక శాఖ, భగవాన్ మహావీర్ అహింసా భారతి ట్రస్టు ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో ప్రధాని నరేంద్ర మోదీ, కేంద్ర సాంస్కృతిక, పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ పాల్గొన్నారు. ఆచార్య స్మారకార్థం తపాలా బిళ్ల ఆవిష్కరించారు. ఆచార్యుడి జీవిత విశేషాలతో కూడిన ఎగ్జిబిషన్ తిలకించారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీకి కార్యక్రమ నిర్వాహకులు 'ధర్మ చక్రవర్తి' బిరుదు ప్రదానం చేశారు. అనంతరం ప్రధానమంత్రి మాట్లాడుతూ... ఈ బిరుదుకు తాను అర్హుడినని భావించడం లేదని చెప్పారు. కానీ, గురువులు, యోగుల నుంచి ఏదీ లభించినా దాన్ని ప్రసాదంగా స్వీకరించడం మన సంప్రదాయం, సంస్కృతిలో భాగమని తెలిపారు. అందుకే 'ధర్మ చక్రవర్తి' ప్రసాదాన్ని స్వీకరించి, భరతమాతకు అంకితం ఇస్తున్నానని ఉద్ఘాటించారు.

## బీజేపీని ఎదిరించే దమ్మున్న పార్టీ కాంగ్రెస్

దేశంలో బీజేపీని ఎదిరించే దమ్మున్న పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని చీఫ్ వైఎస్ షర్మిల వెల్లడించారు. నేడు కృష్ణా జిల్లాలో జరిగిన కాంగ్రెస్ పార్టీ విస్తృత స్థాయి సమావేశంలో వైఎస్ షర్మిల పాల్గొన్నారు.ఈ సమావేశంలో ఆమె రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడమే తమ ప్రధాన అజెండా అని ప్రకటించారు. కాంగ్రెస్ పార్టీని రాష్ట్రంలో బీజేపీకి ప్రత్యామ్నాయంగా నిలబెట్టాలని, ఇతర పార్టీలు బీజేపీకి 'తొత్తులు, పొత్తులు'గా వ్యవహరిస్తున్నాయని విమర్శించారు. బీజేపీని ధైర్యంగా ఎదిరించే ఏకైక పార్టీ కాంగ్రెస్ మాత్రమేనని, ప్రజల సమస్యల కోసం నిరంతరం పోరాటం చేస్తుందని ఆమె స్పష్టం చేశారు.ఏపీలో కాంగ్రెస్ పార్టీని రాష్ట్రవ్యాప్తంగా బలోపేతం చేయడానికి కార్యకర్తలు, నాయకులు ప్రజా సమస్యలపై పోరాటాలు చేయాలని షర్మిల పిలుపునిచ్చారు. .

## తాడిపత్రిలో ఆటవిక రాజ్యం.. పోలీసులు అడ్డుకోవడమేంటి?'

అనంతపురం: తాడిపత్రిలో ఆటవిక రాజ్యం నడుస్తోందని ఆరోపించారు వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి. తాడిపత్రి వెళ్లిన పెద్దారెడ్డిని పోలీసులు అడ్డుకోవడం దుర్మార్గమైన చర్య అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసుల వైఖరి మారకపోతే ఎస్పీ కార్యాలయాన్ని ముట్టడిస్తాం అని హెచ్చరించారు.వైఎస్సార్‌సీపీ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే అనంత వెంకటరామిరెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'కేతిరెడ్డి పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు హైకోర్టు అనుమతి ఇచ్చింది. పెద్దారెడ్డికి తగిన భద్రత కల్పించాలని పోలీసులను హైకోర్టు ఆదేశించింది. హైకోర్టు ఆదేశాలు వచ్చి రెండు మాసాలైనా పెద్దారెడ్డి తాడిపత్రి వెళ్లేందుకు పోలీసులు అనుమతించలేదు.

### బంకర్ బస్టర్ క్షిపణులపై భారత్ దృష్టి: శత్రువుల భూగర్భ స్థావరాలే లక్ష్యం!

ప్రపంచం యుద్ధ సమీకరణాలు మారుతున్న నేపథ్యంలో, భారతదేశం తన రక్షణ సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేసుకుంటోంది. ఇటీవలి అంతర్జాతీయ పరిణామాల దృష్ట్యా, భూగర్భంలోని శత్రు లక్ష్యాలను సైతం ఛేదించగల శక్తిమంతమైన బంకర్ బస్టర్ క్షిపణుల అభివృద్ధిని వేగవంతం చేసినట్లు అధికారిక వర్గాలు వెల్లడించాయి. భవిష్యత్తులో ఎదురయ్యే సవాళ్లను ఎదుర్కొనేందుకు దేశీయంగానే ఈ అధునాతన ఆయుధ వ్యవస్థను సిద్ధం చేయడంపై ప్రభుత్వం దృష్టి సారించింది.ఈ బృహత్తర కార్యక్రమాన్ని రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థ (డీఆర్‌డీఓ) చేపట్టినట్లు తెలుస్తోంది. దీని కోసం 5,000 కిలోమీటర్లకు పైగా పరిధి కలిగిన అగ్ని-5 ఖండాంతర బాలిస్టిక్ క్షిపణికి కొత్త రూపాన్ని ఇస్తున్నారు. ఈ నూతన వేరియంట్ ఏకంగా 7,500 కిలోల బరువైన బంకర్ బస్టర్ వార్‌హెడ్‌ను మోసుకెళ్లగలదు. ఇది భూమిలోకి 80 నుంచి 100 మీటర్ల లోతు వరకు చొచ్చుకెళ్లి, ఆ తర్వాత పేలి భూగర్భంలోని లక్ష్యాలను పూర్తిగా ధ్వంసం చేయగలదని సంబంధిత వర్గాలు విశ్లేషిస్తున్నాయి.

## శ్రీలంక నేవీ అదుపులో మన జాలర్లు

కొలంబో: శ్రీలంక నావికా దళం ఆదివారం ఎనిమిది మంది భారతీయ మత్స్యకారులను అరెస్ట్ చేయడంతోపాటు, వారి ట్రాలర్లను స్వాధీనం చేసుకుంది. మన్నార్‌కు ఉత్తర ప్రాంతంలో ఆదివారం ఉదయం తమ ప్రాదేశిక జలాల్లో అక్రమంగా చేపలు పడుతున్న భారతీయ మత్స్యకారులను గుర్తించి అదుపులోకి తీసుకున్నట్లు శ్రీలంక నేవీ తెలిపింది. భారత్, శ్రీలంకల నడుమ సంబంధాల్లో మత్స్యకారుల సమస్య వివాదాస్పదమైంది.శ్రీలంక నేవీ పాక్ జలసంధిలో భారత మత్స్యకారులపై కాల్పులు జరపడం, తమ ప్రాదేశిక జలాల్లోకి అక్రమంగా ప్రవేశించారని అరెస్టులు చేయడం, వారి పడవలను స్వాధీనం చేసుకోవడం తరచూ జరుగుతున్నాయి.

# 100 ఏళ్ల అభివృద్ధికి ప్రణాళిక రచిస్తున్నాం

అడ్డంకులు, అవాంతరాలు తొలగించుకుంటూ రైజింగ్ తెలంగాణ-2047 లక్ష్యంతో ముందుకు వెళ్తామన్నారు. శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ నుంచి ఓఆర్ఆర్ వరకు ఆరు వరుసలు, 24 మీటర్ల వెడల్పుతో 1.2 కి.మీ నిర్మించిన పీజేఆర్ ఫ్లైఓవర్‌ను మంత్రులు శ్రీధర్‌బాబు, పొన్నం ప్రభాకర్, ప్రజాప్రతినిధులతో కలిసి ముఖ్యమంత్రి ప్రారంభించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో రేవంత్ మాట్లాడారు. ప్రభుత్వ ప్రయత్నానికి జీహెచ్‌ఎంసీ ప్రజాప్రతినిధులు అండగా నిలిచేందుకు ముందుకు వచ్చారని, మీరే ఈ ప్రభుత్వ ప్రణాళికలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలని సూచించారు. ప్రభుత్వానికి ఎన్నికలప్పుడే రాజకీయాలు అని, ఇప్పుడు ప్రజల అభివృద్ధే బాధ్యతగా భావిస్తున్నామన్నారు.చెరువుల్లోని అక్రమ నిర్మాణాలను మాత్రమే హైడ్రా కూల్చివేస్తున్నదని, హైదరాబాద్‌పై ఒత్తిడి పెరుగుతున్నందునే ఫ్యూచర్ సిటీని చేపట్టామని సీఎం రేవంత్ అన్నారు. ఎన్ కన్వెన్షన్‌లో 2 ఎకరాల భూమిని నాగార్జున ప్రభుత్వానికి స్వచ్ఛందంగా అప్పగించి నాగార్జున నిజమైన హీరో అనిపించుకున్నారన్నారు. మూడు లేయర్లుగా తెలంగాణను విభజిస్తున్నాం. నగర అభివృద్ధి విషయంలో రాబోయే 100 సంవత్సరాల ప్రణాళికతో ముందుకు వెళ్తున్నామన్నారు. డీజిల్ బస్సులను నగరానికి అవతలకు పంపిచే చర్యలు చేపట్టామని, ఎలక్ట్రిక్ కార్లు, ఆటోలు కొంటున్న వారికి పన్ను లేకుండా చేస్తున్నామన్నారు. రాబోయే 100 రోజుల్లో కోర్ అర్బన్ రీజన్‌కు సంబంధించి ప్రణాళికలు సిద్ధమవుతున్నాయని తెలిపారు.2029లో నియోజకవర్గ పునర్విభజన జరుగబోతున్నదని సీఎం ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అందులో శేరిలింగంపల్లి నాలుగు నియోజకవర్గాలుగా మారుతుందన్నారు. 2009లో నాలుగు ఏ విధంగా ఆరేడు మంది కొత్త ఎమ్మెల్యేలను అందించడానికి ఎలా ఉపయోగపడిందో.. 2029 పునర్విభజనలో శేరిలింగంపల్లి మరో నలుగురు కొత్త ఎమ్మెల్యేలను తయారు చేయడానికి ఉపయోగపడుతుందన్నారు.ప్రధాని మోడీ తెలంగాణకు ఏమిచ్చారో కిషన్‌రెడ్డి, బండి సంజయ్ గుండెలపై చేయి వేసుకుని చెప్పాలని ముఖ్యమంత్రి డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రజలు 8 మంది ఎంపీలు బీజేపీకి ఇస్తే మీరేం తెచ్చారో చెప్పాలన్నారు. తాము చేస్తున్న ప్రయత్నాలకు సహకరించకపోగా మిగతా రాష్ట్రాలకు అన్నీ ఇచ్చారని.. తాము మూసీ ప్రాజెక్టు, మెట్రో, రింగ్ రోడ్డు అడిగితే ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నించారు. అభివృద్ధి విషయంలో తమకు భేషజాలు లేవని చెప్పానని, ప్రధాని మోడీ, కేంద్ర మంత్రులను కలిసి విజ్ఞప్తులు చేస్తూనే ఉన్నామన్నారు.జంటనగరాల్లో 25 ఏళ్ల పాటు పీజేఆర్ శకం నడిచిందని.. ఉపాధి కోసం వచ్చిన వాళ్లకు పీజేఆర్ అండగా నిలిచారని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనియాడారు.శేరిలింగంపల్లి నియోజకవర్గం కొండాపూర్ నుంచి ఓఆర్ఆర్ వరకు ఆరు వరుసలు, 24 మీటర్ల వెడల్పుతో 1.2 కి.మీ నిర్మించిన పీజేఆర్ ఫ్లై ఓవర్‌ను సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో సీఎం మాట్లాడారు. పేదలపై ఎవరైనా దౌర్జన్యం చేస్తే పీజేఆర్ వెంటనే స్పందించేవారు.. రాత్రి, పగలు అనే తేడా లేకుండా అందరికీ అందుబాటులో ఉండేవారు.ప్రజా సమస్యలతో పాటు పార్టీకి ఆయన అందించిన సేవలు ఎన్నటికీ మర్చిపోలేం. పీజేఆర్ ఇల్లు ఒక జనతా గ్యారేజీని తలపించేదన్నారు. పీజేఆర్ చేసిన కృషి వల్లే హైదరాబాద్‌కు కృష్ణా, గోదావరి జలాలు వచ్చాయి. హైదరాబాద్ ప్రజల దాహార్తిని తీర్చేందుకు పీజేఆర్ చేసిన కృషి మరవలేనిదన్నారు.ఇవాళ నగరంలో సురక్షితమైన మంచినీరు తాగుతున్నారో వారంతా పీజేఆర్‌ను గుర్తుచేసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. హైటెక్ సిటీగా చెప్పుకునే ఈ ప్రాంతం అభివృద్ధి పథం వైపు నడుస్తూ ప్రపంచ దిగ్గజ కంపెనీలకు వేదికగా మారిన శేరిలింగంపల్లి, గచ్చిబౌలి ప్రాంతం గతంలో ఖైరతాబాద్ నియోజకవర్గంలో ఒక భాగం. పీజేఆర్ కృషిచోనే హైటెక్ సిటీ గచ్చిబౌలికి మంజూరైంది. నేదురుమల్లి జనార్దన్ రెడ్డి పునాది వేస్తే చంద్రబాబు దాన్ని మరోస్థాయికి తీసుకెళ్లారు. కాలక్రమంలో దీన్ని మహారాష్ట్రకు తరలించాలని కుట్రలు జరిగినా పీజేఆర్ అడ్డుపడ్డారు. హైదరాబాద్‌ను ప్రపంచశ్రేణి నగరంగా తీర్చిదిద్దాలనే సంకల్పంతో పనిచేస్తున్నామని.. ప్రపంచమంతా మెచ్చేలా 'భారత్ ఫ్యూచర్ సిటీ'ని నిర్మించనున్నామని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ప్రకటించారు. అలాగే తెలంగాణను కోర్ అర్బన్, సెమీ అర్బన్, రూరల్‌గా.. మూడు ప్రాంతాలుగా విభజించి ప్రణాళికాబద్ధమైన అభివృద్ధితో ముందుకు వెళ్తామని చెప్పారు. రాష్ట్ర సమ్మిళిత, సమగ్రాభివృద్ధి కోసం రూపొందిస్తున్న తెలంగాణ రైజింగ్ 2047 విజన్ డాక్యుమెంట్‌ను డిసెంబర్ 9లోగా విడుదల చేస్తామని వెల్లడించారు. గచ్చిబౌలిలో కొండాపూర్ నుంచి ఔటర్ రింగురోడ్డు వరకు రూ. 182.72 కోట్ల వ్యయంతో, ఆరు లేన్లతో నిర్మించిన దివంగత పి. జనార్దన్‌రెడ్డి ఫ్లైఓవర్‌ను సీఎం రేవంత్‌రెడ్డి శనివారం సాయంత్రం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓఆర్ఆర్ లోపలి భాగంలో కోర్ అర్బన్‌గా, ఓఆర్ఆర్ అవతలి నుంచి రీజనల్ రింగ్‌రోడ్డు వరకు సెమీ-అర్బన్‌గా, రీజనల్ రింగ్‌రోడ్డు అవతలి భాగాన్ని గ్రామీణ ప్రాంతంగా విభజించి అభివృద్ధి చేస్తామన్నారు. ముఖ్యంగా ఓఆర్ఆర్ ఆవలి వైపున 30 వేల ఎకరాల్లో ప్రపంచశ్రేణి భారత్ ఫ్యూచర్ సిటీని ప్రతిపాదించామని.. అందులో క్రీడలు, ఏఐ, ఐటీ, కాలుష్యరహిత ఫార్మా రంగాలను అభివృద్ధి చేస్తామని చెప్పారు. ఫ్యూచర్ సిటీలో పచ్చదనం కోసం దాదాపు 15 వేల ఎకరాల్లో పార్కులను, మిగతా ప్రాంతంలో మౌలిక సదుపాయాలను కల్పించనున్నట్లు వివరించారు. వచ్చే వందేళ్లలో హైదరాబాద్ అభివృద్ధికి ప్రణాళిక రచిస్తున్నామన్నారు.

# అహంకారం వల్లే అలా జరిగింది

దాడి చేస్తే ఎవరూ పట్టించుకోలేదన్నారు. మనం అధికారంలో ఉండాలా లేదా ప్రతిపక్షంలో ఉండాలా అనేది ప్రజలే నిర్ణయిస్తారని తెలిపారు. కానీ అరాచకాలకు పాల్పడకూదన్నారు. అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లు భావించి పని చేయాలని చెప్పారు.ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే తల్లికి వందనం పథకాన్ని అమలు చేశామన్నారు. కష్టపడి పని చేసిన కార్యకర్తలను తాము మర్చిపోమన్నారు. పార్టీలో మహిళలకు పెద్ద పీట వేస్తామని తెలిపారు. అనుబంధ విభాగాలను బలోపేతం చేస్తామని చెప్పారు.ఇందుకోసం పార్టీ సంస్థాగతంపై దృష్టి పెడతామని తెలిపారు. వచ్చే నెల 5 నాటికి అన్ని కమిటీలను పూర్తి చేస్తామని, సీనియర్ల అనుభవం, యువత శక్తిని పార్టీ కోసం వినియోగించుకుంటామని చెప్పారు. నాలుగు దశాబ్దాలుగా సీనియర్లే పార్టీని ముందుకు తీసుకెళ్లారని పేర్కొన్నారు. ఏడాది పాలనలో ప్రభుతం చేసిన సేవలను ప్రతి ఇంటికెళ్లి వివరించాలని పార్టీ నేతలకు మంత్రి నారా లోకేశ్ సూచించారు.ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యారంగంలో మార్పుపై ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ ఆసక్తికరమైన ట్వీట్ చేశారు.ఒకేరోజు 32 మంది విద్యార్థులు ప్రభుత్వ స్కూల్ లో చేరినట్లు వచ్చిన వార్తలపై ఎక్స్ వేదికగా ఆయన స్పందిస్తూ.."ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విద్యా రంగంలో మార్పు మొదలైంది. విద్యావ్యవస్థలో సమూల ప్రక్షాళన కోసం ఏడాదికాలంగా నేను చేపట్టిన సంస్కరణలు సత్ఫలితాలు ఇస్తున్నందుకు ఆనందంగా ఉంది. నక్కపల్లి మండలం దేవవరంలో ఒకేరోజు 32 మంది విద్యార్థులు ప్రైవేటు స్కూళ్ల నుంచి ప్రభుత్వ మోడల్ ప్రైమరీ పాఠశాలలకు మారడం హర్షణీయం. ఏపీ మోడల్ ఎడ్యుకేషన్ కోసం నేను చేస్తున్న కృషిలో భాగస్వాములుగా నిలుస్తున్న అధికారులు, ఉపాధ్యాయులు, తలిదండ్రులకు మనస్ఫూర్తిగా అభినందనలు." అని రాసుకొచ్చారు. కాగా ఇటీవల కాలంలో మంత్రి నారా లోకేష్ తో పాటు ప్రభుత్వ అధికారులు అందరూ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పిల్లలను ప్రభుత్వ స్కూళ్లలో చేర్పించే దిశగా.. అనేక కార్యక్రమాలు చేశారు. దీంతో ఏపీలోని అనేక ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్లు ఫుల్ అవుతున్నాయి.అధికారంలో ఉన్నా ప్రతిపక్షంలో ఉన్నట్లే వ్యవహరించాలని మంత్రి, తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ చెప్పారు. ప్రజల్లో ఉంటూ వారి సమస్యలు పరిష్కరించేందుకు కష్టపడాలన్నారు.తెలుగుదేశం పార్టీ విస్తృతస్థాయి సమావేశంలో మంత్రి లోకేశ్ ప్రసంగించారు. వైకాపా 151 సీట్లు 11 అయ్యాయంటే దానికి కారణం వారి అహంకారమేనని అన్నారు. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా తల్లికి వందనం అమలు చేశామని తెలిపారు. పద్ధతి ప్రకారం ఇచ్చిన ప్రతి హామీ పూర్తిచేయాలనే లక్ష్యంతో పనిచేస్తున్నామని తేల్చిచెప్పారు. దేశం, ప్రపంచం మొత్తం తిరిగినా తిరిగి వచ్చేది మనం పవిత్ర దేవాలయంలా భావించే పార్టీ కార్యాలయానికేనని చెప్పారు. దేవాలయం లాంటి పార్టీ కార్యాలయంపై దాడిచేస్తే పట్టించుకోని పరిస్థితి ఆనాటి పాలనలో చూశామని ధ్వజమెత్తారు."కష్టపడిన కార్యకర్తలను మరువద్దని నాయకులను కోరుతున్నా. పార్టీ పిలుపునిచ్చిన ప్రతి కార్యక్రమాన్ని సీరియస్‌గా తీసుకోవాలి. మనం ఎక్కడ కూర్చోవాలో ప్రజలే నిర్ణయిస్తారు. పార్టీ వ్యవస్థలో మహిళలను పెద్దఎత్తున భాగస్వాములను చేస్తాం. అనుబంధ విభాగాలను బలోపేతం చేయాల్సిన అవసరం ఉంది. పార్టీ సంస్థాగత నిర్మాణంపై దృష్టి సారించాలి. జులై 5 నాటికి కమిటీలన్నింటిని పూర్తిచేయాలి. సీనియర్లకు ఉన్న అనుభవం, యువతకు ఉన్న శక్తి రెండింటినీ జోడించాల్సిన అవసరం ఉంది. సీనియర్లే నాలుగు దశాబ్దాలు పార్టీని ముందుకు తీసుకెళ్లారు. సుపరిపాలనలో తొలి అడుగు కార్యక్రమాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి. ఏడాది పాలనలో కూటమి ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమాన్ని ప్రజలకు వివరించాలి. నెల రోజుల పాటు తూ.చ. తప్పకుండా అందరం డోర్ టూ డోర్ ప్రచారం చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి"అని మంత్రి లోకేశ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు.ధ్వజమెత్తారు. ప్రధానంగా అన్నపూర్ణ క్యాంటీన్‌ల పేర్లు మార్చడంపై ప్రభుత్వంపై మండిపడ్డారు కేటీఆర్. ఢిల్లీ బాస్‌లకు తెలంగాణ కాంగ్రెస్ నేతలు విధేయతను చూపించాలనుకుంటే.. మీ పేర్లను రాజీవ్ లేదా జవహర్‌గా మార్చుకోండి అంటూ చురకలంటిచారు.ఈ మేరకు తన సోషల్ మీడియా అకౌంట్ 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు. ' అన్నపూర్ణ క్యాంటీన్‌ల పేరు మార్చడం హాస్యాస్పదం.. సిగ్గుచేటు. మేం అధికారంలోకి వచ్చిన తర్వాత మీ తెలివి తక్కువ నిర్ణయాలను రద్ద చేస్తాం. 2028లో బీఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మీ నిర్ణయాలకు చరమగీతం పాడతాం' అనిహెచ్చరించారు.

## విద్యావ్యవస్థ అస్తవ్యస్తం... ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ

తీవ్ర జాప్యమే నిదర్శనమని వైసీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఫలితాలు వెలువడి నెలన్నర రోజులు గడుస్తున్నా ఇంతవరకు కౌన్సెలింగ్ ప్రారంభించకపోవడం ప్రభుత్వ అసమర్థతకు పరాకాష్ఠ అని విమర్శించారు.ఈసెట్ ఫలితాలు గత నెల మే 15వ తేదీన వెలువడినా, నేటికీ అడ్మిషన్ల ప్రక్రియపై ఎలాంటి షెడ్యూల్ విడుదల చేయకపోవడం ప్రభుత్వ నిర్లక్ష్యానికి అద్దం పడుతోందని జగన్ పేర్కొన్నారు. రాష్ట్రంలో విద్యా వ్యవస్థ ఎంత దారుణంగా అస్తవ్యస్తంగా మారిందో చెప్పడానికి ఈ ఒక్క ఉదాహరణ చాలని ఆయన అన్నారు. రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు తరగతులు ప్రారంభం కానుండగా, వేలాది మంది విద్యార్థుల భవిష్యత్తును గాలికి వదిలేశారని ఆయన ఆరోపించారు.ఈ సందర్భంగా ఆయన "అమాత్యా మేలుకో.. పప్పు నిద్ర వదులు" అంటూ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. వేలాది మంది విద్యార్థులు, వారి తల్లిదండ్రులు తీవ్ర ఆందోళన చెందుతుంటే ప్రభుత్వం నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదని పేర్కొన్నారు.ఈ ఏడాది ఇంజినీరింగ్ రెండో సంవత్సరంలో ప్రవేశాల కోసం రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 34 వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షకు హాజరుకాగా, వారిలో 31,922 మంది అర్హత సాధించిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఇంతమంది విద్యార్థుల భవిష్యత్తుతో ప్రభుత్వం చెలగాటమాడుతోందని జగన్ ఆరోపించారు. ఇప్పటికైనా ప్రభుత్వం వెంటనే స్పందించి, ఈసెట్ కౌన్సెలింగ్ షెడ్యూల్‌ను విడుదల చేసి, అడ్మిషన్ల ప్రక్రియను తక్షణమే ప్రారంభించాలని డిమాండ్ చేశారు.ఏపీ ఈసెట్ రిజల్ట్స్ వచ్చి 45 రోజులవుతున్నా ఇంకా కౌన్సిలింగ్ ప్రక్రియ ప్రారంభం కాకపోవడంపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి.. చంద్రబాబు సర్కారును నిలదీశారు ఇది ఏపీ విద్యావ్యవస్థలో నెలకొన్న దారుణ పరిస్థితులకు మరో నిదర్శనమంటూ వైఎస్ జగన్ ధ్వజమెత్తారు. ఈ మేరకు 'ఎక్స్' వేదికగా ట్వీట్ చేశారు వైఎస్ జగన్'రాష్ట్రంలో విద్యావ్యవస్థ అస్తవ్యస్తంగా తయారైందనడానికి ఏపీఈసెట్ అడ్మిషన్లే పెద్ద ఉదాహరణ. ఈసెట్ రిజల్ట్స్ వచ్చి దాదాపు 45 రోజులు అవుతున్నా ఇప్పటికీ కౌన్సిలింగ్ ప్రారంభం కాలేదు. మరోవైపు రేపటి నుంచి ఇంజినీరింగ్ విద్యార్థులకు క్లాసులు ప్రారంభం అవుతున్నాయి. ఇంజినీరింగ్ రెండో ఏడాదిలో అడ్మిషన్లకోసం 34వేల మంది పాలిటెక్నిక్ విద్యార్థులు ఈసెట్ పరీక్షలు రాస్తే అందులో 31,922 మంది ఉత్తీర్ణత సాధించారు. గతనెల మే 15న ఫలితాలు వెలువడినా, ఇప్పటికీ కౌన్సెలింగ్ ప్రక్రియపై షెడ్యూల్ విడుదలచేయకపోవడం, ఆ అడ్మిషన్ల ప్రక్రియ ప్రారంభం కాకపోవడం, విద్యావ్యవస్థలో నెలకొన్న దారుణ పరిస్థితులకు మరో నిదర్శనం. అమాత్యా మేలుకో.. పప్పు నిద్ర వదులు' అంటూ విమర్శించారు.హరీష్ రావు స్పందించారు.ఎక్స్ వేదికగా ఆయన జర్నలిజంపై ప్రశ్నలు వేస్తూ.. ఆసక్తికర ట్వీట్ చేశారు. అందులో "ఒక మీడియా ఛానల్ కొత్త స్థాయికి దిగజారి, మా పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పై అసభ్యకరమైన, వ్యక్తిగత దాడులను ప్రసారం చేస్తూ, రాజకీయ అజెండాను ముందుకు తీసుకువెళ్లింది. ప్రతి నాయకుడి వెనుక ఒక కుటుంబం ఉంటుందని మీడియా సంస్థలు గుర్తుంచుకోవాలి. వ్యక్తిత్వ విధ్వంసం జర్నలిజం కాదు, అది దురుద్దేశం.ఈ దుర్మార్గపు ప్రచారానికి వ్యతిరేకంగా చట్టపరమైన చర్యలు తీసుకునే హక్కు కేటీఆర్‌కు ఉంది. ఈ వ్యవహారంలో మేము కేటీఆర్‌కు పూర్తి మద్దతుగా నిలుస్తాము" అని రాసుకొచ్చారు. ఇదిలా ఉంటే కేటీఆర్ పై మహా న్యూస్ ఛానెల్ చేసిన ఆరోపణలు, కథనాలపై ఆగ్రహించిన బీఆర్ఎస్వీ నేతలు ఈ రోజు నిరసన వ్యక్తం చేశారు. అనంతరం న్యూస్ యాజమాన్యం తో వాగ్వాదానికి దిగి.. కార్యాలయంలోకి దూసుకెళ్లారు. ఈ క్రమంలో ఆఫీస్‌లోని పర్నీచర్ ధ్వంసం చేశారు. ఈ దాడిపై తెలుగు రాష్ట్రాల సీఎంలతో పాటు డిప్యూటీ సీఎంలు, మంత్రులు, రాజకీయ నేతలు స్పందించి.. బీఆర్ఎస్వీ దాడిని ఖండించిన విషయం తెలిసిందే.'

## 'సోషల్ మీడియాలో ఇష్టమొచ్చినట్లు పోస్టులు పెడుతున్నారు'

ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో వ్యక్తిగత హననం జరుగుతోందని చెప్పారు. ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని దిగజార్చేలా పోస్టులు పెడుతున్నారని సీఎం చంద్రబాబు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో సోషల్ మీడియాలో ఆడబిడ్డలపై ఇష్టానుసారంగా పోస్టులు పెడితే కఠిన చర్యలు తప్పవని సీఎం హెచ్చరించారు.అలాగే, అబద్ధాలు ప్రచారం చేయడానికి సోషల్ మీడియా ను ఆయుధంలా వాడుకుంటున్నారని వెల్లడించారు. అలాంటి పోస్ట్‌ల పట్ల అప్రమత్తంగా ఉండాలని టీడీపీ నేతలకు సూచించారు. పబ్లిక్ సేఫ్టీకి తన మొదటి ప్రాధాన్యత ఇస్తానని అన్నారు.. ఈ క్రమంలో 2019లో తాము అధికారంలోకి వచ్చి ఉంటే ఏపీ పరిస్థితి మరోలా ఉండేదని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు. ఈ క్రమంలో వచ్చే నెల(జులై) 2 నుంచి టీడీపీ ఇంటింటి ప్రచారం నిర్వహించాలని అధికారులకు సూచించారు. ఇది ప్రజా ప్రభుత్వమని.. ప్రజల సంక్షేమమే ముఖ్యమని సీఎం చంద్రబాబు తెలిపారు. ప్రభుత్వం చేసిన మంచి పనులను ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లాలని, అదే సమయంలో ప్రతిపక్ష వైసీపీ పన్నుతున్న కుట్రలను క్షేత్రస్థాయిలో ఎండగట్టాలని తెలుగుదేశం పార్టీ అధినేత, ముఖ్యమంత్రి చంద్రబాబు పార్టీ శ్రేణులకు దిశానిర్దేశం చేశారు. ఏడాది పాలన పూర్తయిన సందర్భంగా, నెల రోజుల పాటు ప్రజల్లో విస్తృతంగా పర్యటించాలని ఎమ్మెల్యేలు, ఎంపీలు, పార్టీ నేతలకు ఆయన పిలుపునిచ్చారు. ఆదివారం నాడు టీడీపీ కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేలు, ఎంపీలు, పరిశీలకులతో నిర్వహించిన 'సుపరిపాలనలో తొలిఅడుగు' కార్యక్రమంలో చంద్రబాబు మాట్లాడారు. ప్రజలు మనపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందని స్పష్టం చేశారు.

తప్పులు రిపీట్ చేయొద్దు!

గతంలో తాము చేసిన తప్పులు పునరావృతం కాకూడదని చంద్రబాబు గట్టిగా హెచ్చరించారు. నిజం గడప దాటేలోగా... అబద్ధం ఊరంతా చుట్టి వస్తుంది... అప్రమత్తంగా ఉండాలని కార్యకర్తలకు సూచించారు. "2014లో ఎన్నో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు చేశాం. కానీ, వాటిని ప్రజల్లోకి సరిగా తీసుకెళ్లలేకపోయాం, రాజకీయం మరిచిపోయాం. చాపకింద నీరులా టీడీపీపై అబద్ధాలను ప్రచారం చేసి ప్రజలను తప్పుదోవ పట్టించారు. వివేకానందరెడ్డి హత్యే దీనికి పెద్ద ఉదాహరణ. గుండెపోటు అని మొదట ప్రచారం చేసి, ఆ తర్వాత నాటకాలు ఆడి ప్రజల సానుభూతి పొందారు. కోడికత్తి డ్రామా, ఎన్నికల ముందు గులకరాయి డ్రామా వంటివి వారి కుట్ర రాజకీయాలకు నిదర్శనం. ఇలాంటి దుష్ప్రచారాలను తేలిగ్గా తీసుకోవద్దు. మనం చేస్తున్న మంచిని ఎంత బలంగా వివరిస్తామో, వారి కుట్రలను కూడా అదే స్థాయిలో ప్రజలకు వివరించాలి" అని చంద్రబాబు స్పష్టం చేశారు.

ప్రజలకు అందుబాటులో ఉంటే ఆదరిస్తారు... లేకుంటే టాటా చెప్పేస్తారు

ప్రజాప్రతినిధులు ప్రజలకు అందుబాటులో ఉండడం ప్రాముఖ్యతను చంద్రబాబు నొక్కిచెప్పారు. "పనిచేయడం ఒక ఎత్తయితే, జనానికి అందుబాటులో ఉండటం మరో ఎత్తు. ప్రజల్లోకి వెళ్లడానికి ఎలాంటి నామోషీ వద్దు. చేసిన పనులతో పాటు, చేయలేని పనులకు గల కారణాలను కూడా వివరించాలి. ప్రజలకు ఎంత దగ్గరగా ఉంటే, వారు అంతగా ఆదరిస్తారు. లేదంటే నిర్మొహమాటంగా టాటా చెప్పేస్తారు. ప్రజల ఆకాంక్షలకు అనుగుణంగా మన పనితీరు ఉండాలి" అని సూచించారు.

ప్రతి ఒక్క ఎమ్మెల్యేతో మాట్లాడతా... మంచి చెడులు వివిస్తా

ఎమ్మెల్యేలు, ఎంపీల పనితీరును తాను నిరంతరం గమనిస్తున్నానని, వివిధ మార్గాల్లో సర్వేలు చేయిస్తున్నానని చంద్రబాబు వెల్లడించారు. "ప్రతి ఎమ్మెల్యేతో త్వరలోనే నేను స్వయంగా సమావేశమవుతాను. ఇప్పటికే నలుగురితో మాట్లాడాను. వారు చెప్పేది ఓపిగ్గా వింటాను. వారిలో ఏమైనా లోపాలుంటే సరిదిద్దుకోవడానికి సమయం ఇస్తాను. మారితే సంతోషం, లేదంటే నిర్ణయం తీసుకోవడానికి వెనుకాడను. వారసులైనా సరే, కష్టపడి పనిచేస్తేనే గుర్తింపు ఉంటుంది. పని చేయకుండా పదవులు ఆశిస్తే కుదరదు, వారికో నమస్కారం పెట్టేస్తా" అని చంద్రబాబు తీవ్రంగా హెచ్చరించారు.

ప్రజలకు జవాబుదారీగా ఉందాం... పొరపాట్లు ఉంటే సరి చేసుకుందాం

పాలనలో ఏమైనా లోటుపాట్లు, పొరపాట్లు ఉంటే సరిదిద్దుకుని ముందుకు సాగుదామని చంద్రబాబు అన్నారు. "ప్రజలు మెచ్చాలి, కార్యకర్తలు ఆమోదించాలి. అదే మన లక్ష్యం. పార్టీ కోసం అహర్నిశలు పనిచేసిన కార్యకర్తలను ఎట్టి పరిస్థితుల్లోనూ మర్చిపోవద్దు. డబ్బులు పంచి ఎన్నికల్లో గెలవాలనుకోవడం బాధాకరం. గత ఎన్నికల్లో ప్రత్యర్థులు విచ్చలవిడిగా డబ్బు ఖర్చు చేసినా 11 సీట్లకే పరిమితమయ్యారు. డబ్బు అన్నివేళలా పనిచేయదు. మనం ఆదర్శవంతమైన రాజకీయాలు చేద్దాం" అని ఆయన పిలుపునిచ్చారు.

ప్రభుత్వ కొనసాగింపుతోనే అభివృద్ధి... కళ్ల ముందున్న వాస్తవమిది

సుస్థిర ప్రభుత్వంతోనే రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనిస్తుందని చంద్రబాబు అన్నారు. "2004, 2019లో టీడీపీ ఓడిపోవడం వల్ల రాష్ట్రం తిరోగమనం పట్టింది. గత ప్రభుత్వ పాలనలో రాష్ట్ర బ్రాండ్ ఇమేజ్ దెబ్బతింది. ఇప్పుడు మళ్లీ పారిశ్రామికవేత్తలు నమ్మకంతో ముందుకొస్తున్నారు. ఏడాదిలోనే రూ.9.34 వేల కోట్ల పెట్టుబడులకు ఒప్పందాలు జరిగాయి. దీని ద్వారా 8.50 లక్షల ఉద్యోగాలు వస్తాయి" అని తెలిపారు. పోలవరం, అమరావతి పనులు వేగవంతం చేశామని, విశాఖ స్టీల్ ప్లాంట్‌ను లాభాల బాట పట్టిస్తున్నామని వివరించారు.

కార్యకర్తలను మరువొద్దు

సంక్షేమంలోనూ, అభివృద్ధిలోనూ తమ ప్రభుత్వం ముందుందని చంద్రబాబు పేర్కొన్నారు. "64 లక్షల మందికి పెన్షన్లు, తల్లికి వందనం, ఉచిత గ్యాస్ సిలిండర్లు, డీఎస్సీ నోటిఫికేషన్, అన్నా క్యాంటీన్లు వంటి ఎన్నో కార్యక్రమాలు అమలు చేస్తున్నాం. ఆగస్టు 15 నుంచి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తాం.

# డ్రాపౌట్ లు ఎక్కువగా ఉన్న బడులపై ప్రత్యేక దృష్టి సారించాలి

కలెక్టర్ టి వినయ్ కృష్ణారెడ్డి

**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, డ్రాపౌట్ లు ఎక్కువగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని కలెక్టర్ టి.వినయ్ కృష్ణారెడ్డి విద్యా శాఖ అధికారులకు సూచించారు. ప్రస్తుత విద్యా సంవత్సరంలో అన్ని సర్కారు బడులలో విద్యార్థుల సంఖ్య గణనీయంగా పెరిగేలా చొరవ చూపాలన్నారు. సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో కలెక్టర్ సోమవారం మండల విద్యా శాఖ అధికారులతో సమీక్ష జరిపారు. జూన్ 06 నుండి 12 వరకు నిర్వహించిన బడిబాట సందర్భంగా నూతనంగా నమోదైన ప్రవేశాల గురించి ఒక్కో మండలం వారీగా వివరాలు అడిగి తెలుసుకున్నారు. వారం రోజుల పాటు విద్యార్థులు ప్రవేశాలపై ప్రత్యేక దృష్టిని కేంద్రీకరించాలని, ప్రభుత్వ బడులలో మెరుగుపడిన మౌలిక సదుపాయాలు, ఉత్తీర్ణత, భర్తీ అయిన టీచర్ల ఖాళీలు, నాణ్యమైన విద్యా బోధన, ఉచితంగా యూనిఫామ్ లు, టెక్స్ట్ బుక్కులు, నోట్ బుక్కులు సమకూరుస్తున్న విషయాల గురించి



ఇంటింటికి వెళ్లి విద్యార్థులు, వారి తల్లిదండ్రులకు వివరిస్తూ పిల్లలను ప్రభుత్వ బడులలో చేర్పించేలా కృషి చేయాలన్నారు. కాగా, అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఆధ్వర్యంలో మౌలిక సదుపాయాల మెరుగుదల కోసం చేపట్టిన మరమ్మతు పనులను వేగంగా పూర్తి చేయించాలని, ఈ పనులకు నిధులు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. అవసరమైన బడులలో కిచెన్ షెడ్ లు వంటి వాటి నిర్మాణాలకు ప్రతిపాదనలు పంపాలన్నారు. పదవ తరగతి ఉత్తీర్ణులైన ప్రతి విద్యార్థి కళాశాలల్లో చేరేలా పర్యవేక్షణ జరపాలని అన్నారు. పదవ తరగతి పూర్తి చేసుకుని పై చదువులలో చేరని వారిని గుర్తిస్తూ, ఒక్కో విద్యార్థి వారీగా పూర్తి వివరాలు సేకరించాలని ఆదేశించారు. ఇప్పటికే అన్ని పాఠశాలల్లో విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పూర్తిస్థాయిలో పంపిణీ జరిగాయని, నోట్ బుక్కులు కూడా 80 శాతం వరకు పంపిణీ అయ్యాయని మిగతా వాటిని కూడా జిల్లాకు కేటాయించిన వెంటనే విద్యార్థులకు ఆయా పాఠశాలల వారీగా అందేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. ఒక జత ఏకరూప దుస్తులు ఇప్పటికే విద్యార్థిని విద్యార్థులకు అందించామని, రెండవ జత యూనిఫామ్ లను మహిళా స్వయం సహాయక సంఘాలు త్వరగా కుట్టించి ఇచ్చేలా కృషి చేయాలని అన్నారు. సమావేశంలో అదనపు కలెక్టర్ అంకిత్, ట్రైనీ కలెక్టర్ కరోలిన్ చింగ్తియాన్ మావీ, డీఈఓ అశోక్, ఎంఈఓలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్మికులు జులై 9 దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చెయ్యాలి

సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు రాజనర్సు..

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాల పోరాటాలతో సాధించుకున్న 44 కార్మిక చట్టాల్లోని 29 కార్మిక చట్టం రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్స్ గా తీసుకొచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది ఈ కోడ్ ఆమాలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది అని సిఐటియు కామారెడ్డి జిల్లా ఉపాధ్యక్షులు కొందారపు రాజన్న. సోమవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికుల .సమిష్టి భేరాసాల శక్తి నిర్వీర్యం చేయబడుతుంది ఉద్యోగ భద్రత కోల్పోతారనీ, కార్మిక శాఖ కూడా నిర్వీర్యం చేయబడుతుంది అన్నారు. దేశం నుండి పరిస్థితిని అంతటిని సమీక్ష చేసిన కేంద్ర కార్మిక సంఘాలు స్వాతంత్ర ఫెడరేషన్లు అసోసియేషన్లు 2025 మేన దేశవ్యాప్తక సమ్మెకు పిలుపునిచ్చాయి. కానీ 2025 ఏప్రిల్ 25న పహాల్గం మార్గంలో జరిగిన ఉగ్రవాదాడిలో 26 మంది మరణించడం బాధాకరం అన్నారు. మే20 యోజన ఆపరేషన్ సింధూర్ నిర్వహించింది ఈ నేపథ్యంలో దేశ పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని 2025 నిన్న జరగవలసిన సమ్మెను 2025 జూలై 9 కి మార్పు చేసింది అని గుర్తు చేశారు. జులై 9 జరిగే సమ్మెను తెలంగాణ రాష్ట్రంలోని గ్రామపంచాయతీ కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని, గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లించాలని చేసిన వేతనాలు వెంటనే ఇవ్వాలని నాలుగు లేబర్ కోళ్ల రద్దు చేయాలని ప్రభుత్వ రంగ సంస్థల ప్రైవేట్ కారణ ఆపాలని, స్థానిక సంస్థలకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు నిధులు కేటాయించాలనీ అన్నారు. పంచాయతీ సిబ్బందిని కూడా రెండవ పిఆర్సి పరిధిలోకి తీసుకోవాలి ఉద్యోగ భద్రత కల్పించాలి అని అన్నారు.ఎనిమిది గంటల పని దినాన్ని అమలు చేయాలన్నారు. కలిసి వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలన్నారు. జీవో నెంబర్ 51 సవరించాలి మల్టీపర్పస్ మీద రద్దు చేసి పాత కేటగిరిలోని కొనసాగించి నియమించాలన్నారు. పంచాయతీ సిబ్బందికి రిటర్మెంట్ బెనిఫిట్ 10 లక్షలు ఇవ్వాలి ఇన్సూరెన్స్ 10 లక్షలు చెల్లించాలనీ అనారోగ్యానికి గురైన చనిపోయిన కార్మిక స్థానంలో వారి కుటుంబ సభ్యులకి ఉద్యోగం ఇవ్వాలన్నారు. తదితర న్యాయమైన డిమాండ్ల కోసం గ్రామపంచాయతీ కార్మికులు జూలై 9 చేసే సమ్మెను



విజయవంతం చేయాలని, కేంద్ర ప్రభుత్వం దిగివచ్చి నాలుగురేబర్ కోర్టులను రద్దు చేసి పాద చట్టాలు అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కిషన్ నాయక్, బాల నర్సు, మాచారెడ్డి పాల్వంచ నర్సింలు దశరథ రెడ్డి, బాలకిషన్, పోతారం రవి, తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి అద్దె లేదు, ఫుడ్ ఖర్చు లేదు... ఇలా చేస్తే హైదరాబాద్ లో అన్నీ ఫ్రీ

**రంగారెడ్డి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** హైదరాబాద్ నగరానికి ఉద్యోగాలు, ఉపాధి అవకాశాలకోసం వచ్చే పేదలకు జిహెచ్ఎంసి సాయం అందిస్తోంది. నగరంలో ఉచితంగానే వసతి కల్పించడమే కాదు మంచి అహారం అందిస్తోంది. ఈ సాయం కోసం ఏం చేయాలంటే మారుమూల పల్లెల్లోనే జీవన వ్యయం పెరిగింది... గతంలో మాదిరిగా ఏదీ ఉచితంగా రావడంలేదు... ప్రతిదీ డబ్బులిచ్చి కొనుక్కోవాల్సిందే. అలాంటిది హైదరాబాద్ వంటి మహానగరంలో ఓ మనిషి జీవించాలంటే ఎంత ఖర్చు ఉంటుందో ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. నగరంలో కేవలం సింగిల్ రూం అద్దె ఐదారువేలకు తక్కువలేదు... అహారం కోసం కూడా అదేస్థాయిలో ఖర్చవుతుంది. ఇక బంజారాహిల్స్, జూబ్లిహిల్స్ వంటి ఖరీదైన ప్రాంతాల్లో అయితే వేలకు వేలు ఖర్చవుతుంది. అయితే ఉద్యోగాల కోసం, ఉపాధి అవకాశాల కోసం తెలుగు రాష్ట్రాల్లోని వివిధ ప్రాంతాల నుండి చాలామంది హైదరాబాద్ కు వస్తుంటారు. వీరిలో ఎక్కడా పనిదొరక్క ఆర్థిక కష్టాలతోనే పుట్టిపెరిగిన ఊరిని, కుటుంబాన్ని వదిలిపెట్టివచ్చేవారే ఎక్కువమంది ఉంటారు. ఇలా ఖాళీచేతులతో వచ్చేవారు ఉండడానికి గూడు, తినడానికి కూడు లేక చాలా ఇబ్బంది పడుతుంటారు. ఇలాంటివారి కోసమే మానవత్వంలో ఆలోచించిన గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ సరికొత్త ఏర్పాటు చేసింది. పల్లెటూళ్ళలో ఎలాగైనా బ్రతకొచ్చు... ఇళ్లు లేకపోతే ఏ గుడిదగ్గరో, ఎవరింటి పంచనో%ో% తిండి లేకపోతే అడవుల్లో ఏ కాయో, పండో తిని బ్రతకొచ్చు. కానీ పట్టణాలు, హైదరాబాద్ వంటి మహానగరాల్లో అలాకాదు. ఏది కావాలన్నా దొరుకుతుంది%ో% కానీ అన్నింటికీ డబ్బులు చెల్లించాల్సిందే. చివరకు డిల్లీ వంటి నగరాల్లో స్వచ్ఛమైన గాలిని కూడా కొనే పరిస్థితి ఉంది%ో% హైదరాబాద్ లో ఇంకా ఇలాంటి పరిస్థితి రాలేదుగానీ వసతి, అహారం కోసం భారీగా డబ్బులు ఖర్చు చేయాల్సిందే. నగరానికి బ్రతుకుదెరువు కోసం వచ్చి చేతిలో చిల్లిగవ్వ లేనివారిలో కొందరు దిక్కుతోచని పరిస్థితుల్లో బిచ్చగాళ్లుగా మారుతున్నారు. బస్టాండ్లు, రద్దీ ప్రదేశాల్లో ఇలా డబ్బులు అడుక్కునేవాళ్లను%ో% ఫ్లైఓవర్ల, ఫుట్ పాత్ లపై నివాసముండేవారిని మనం నిత్యం చూస్తుంటాం. వీరంతా నగరంలో మంచి జీవితం లభిస్తుందని వచ్చి





చివరకు దిక్కుతోచని పరిస్థితిలో అగౌరవంగా బ్రతుకుతున్నవారే. ఇది గమనించిన జిహెచ్ఎంసి ఏదయినా పని చేసుకోవాలని భావించేవారికి కొంతకాలం ఫ్రీగా వసతి, అహారం అందించి గౌరవప్రదంగా జీవించే అవకాశాన్ని కల్పిస్తోంది. హైదరాబాద్ లో ఉండడానికి ఇళ్లు, తినడానికి తిండి లేకుండా ఇబ్బంది పడుతున్నవారు జిహెచ్ఎంసి కొన్ని స్వచ్ఛంద సంస్థలతో కలిసి నిర్వహిస్తున్న హోంలెస్ షెల్టర్లలో ఆశ్రయం పొందవచ్చు. ఏదయినా పని దొరికి డబ్బులు సంపాదించడం ప్రారంభించి బయటికి వెళ్లి బ్రతకగలమని నమ్మకం వచ్చేవరకు అక్కడ ఉండొచ్చు. ఇలా ఒకటిరెండు కాదు ఆరు నెలల వరకు హోంలెస్ షెల్టర్లలో ఫ్రీగా ఉండవచ్చు. హైదరాబాద్ లోని ప్రధాని ప్రభుత్వ హాస్పిటల్స్ గాంధీ, ఉస్మానియా వంటివాటిలో ఈ షెల్టర్లు ఉన్నాయి. అలాగే నగరంలో ప్రధాన ఆర్టిసి బస్టాండ్ జేబిఎస్ సమీపంలోని అఫ్జల్ గంజ్ లో ఓ షెల్టర్ ఉంది. యూసుఫ్ గూడా, లింగంపల్లి, శేరిలింగంపల్లి, టప్పాచబుత్రాలో కూడా హోంలెస్ షెల్టర్లు ఉన్నాయి. అయితే ఇవి కేవలం పురుషుల కోసం ఏర్పాటుచేసినవే. ఇక మహిళల కోసం కూడా నగరంలో ప్రత్యేక హోంలెస్ షెల్టర్లున్నాయి. ఉప్పల్, గోల్నాక, దిల్ సుఖ్ నగర్ లలో కేవలం మహిళల కోసమే హోంలెస్ షెల్టర్లు నిర్వహిస్తోంది జిహెచ్ఎంసి. నిరాశ్రయులై రోడ్డునపడ్డవారు, దిక్కులేని ఒంటరి మహిళలకు ఇక్కడ ఆశ్రయం కల్పిస్తున్నారు. హైదరాబాద్ నగరంలో 18వరకు హోంలెస్ షెల్టర్స్ ఉన్నాయి. ఇక్కడ దాదాపు 1000 మందివరకు ఆశ్రయం పొందుతుంటారు. ఉచితంగానే వసతి, అహారంతో పాటు అనారోగ్య, మానసిక సమస్యలుంటే వైద్యసాయం కూడా అందిస్తారు. ప్రముఖ వైద్యులు ఈ హోంలెస్ సెంటర్లలోని వారికి స్వచ్ఛందంగా వైద్యం అందించడానికి ముందుకు వస్తుంటారు. అలాగే జిహెచ్ఎంసి వారికి మందులను కూడా ఉచితంగానే అందిస్తుంది. ఉద్యోగాలు, ఉపాధి కోసం హైదరాబాద్ కు చేరుకునేవారు కూడా సంపాదన మొదలయ్యేవరకు ఈ హోంలెస్ షెల్టర్లలో ఆశ్రయం పొందవచ్చు. కేవలం ఆధార్ కార్డు ఉంటే చాలు.. ఇక్కడ ఉండేందుకు అవకాశం కల్పిస్తారు. అయితే ఈ హోంలెస్ షెల్టర్లలో కేవలం ఆరునెలల వరకు మాత్రమే ఉండే అవకాశం ఉంటుంది. ఒకవేళ ఆలోపు ఎలాంటి ఉద్యోగం, ఉపాధి దొరకలేదంటే మరో రెండునెలలు ప్రత్యేకంగా అనుమతి ఇస్తారు. కొన్నిసార్లు ఈ హోంలెస్ షెల్టర్లలో ఉండేవారికి నిర్వహకులే ఉపాధి అవకాశాలు చూపిస్తారు. ఇలా అందరూ గౌరవప్రదంగా జీవించాలి... ఎవరూ ఆర్థిక కష్టాలతో రోడ్డునపడి జీవితాన్ని దుర్భరంగా మార్చుకోవద్దనే సదుద్దేశంతో ఏర్పాటుచేసిన హోంలెస్ షెల్టర్లు ఇప్పటికే ఎంతోమంది జీవితాలను బాగుచేసాయి... ఇంకెంతో మందికి అమ్మలా మారి ఒడిన చేర్చుకుంటున్నాయి... నాన్నలా మారి కడుపు నింపుతున్నాయి.

# అర్హులందరికీ రాజకీయాలకతీతంగా సంక్షేమ పథకాలను అందించాలి

వర్షాకాలంలో ప్రజల సీజనల్ సమస్యలను పరిష్కరించాలి..

**రంగారెడ్డి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం యం సిపిఐ(యు) నాయకులు అందచేశారు, శేరిలింగంపల్లి మండలం అర్హులైన ప్రజలందరికీ సంక్షేమ పథకాలు అందించి ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయాలని యం సి పి ఐ (యు) మియాపూర్ డివిజన్ కార్యదర్శి ఇస్లావత్ దశరథ్ నాయక్ డిమాండ్ చేశారు.యం సి పి ఐ యు రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా శేరిలింగంపల్లి తహసిల్దార్ కార్యాలయంలో సీనియర్ అసిస్టెంట్ కు వినతి పత్రం అందించారు.ఈ సందర్భంగా ఇస్లావత్ దశరథ్ నాయక్ మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి రెండు సంవత్సరాలు కావస్తున్నా ఎన్నికల్లో ఇచ్చిన హామీలను అమలు చేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. పేదలు నివాస స్థలాల పట్టాలు ఇందిరమ్మ ఇండ్ల కోసం ఎంతో ఆశగా ఎదురుచూస్తున్న ఫలితం శూన్యమన్నారు. వందలాదిమంది వృద్ధులు, వికలాంగులు, వితంతువులు, పెన్షన్లకు అర్హులై ఉన్న దరఖాస్తులు చేసుకున్న మంజూరీ చేయకపోవడం అన్యాయం అన్నారు. వర్షాకాల సీజన్ ప్రారంభం కావడంతో శేరిలింగంపల్లి నియోజకవర్గంలో అనేక కాలనీలు సరైన డ్రైనేజీ లేక వరద నీటితో బురద పేరుకొని ఇబ్బందులు పడుతున్న పట్టించుకునే నాధుడే లేదని పేదల కాలనీలో సరైన పారిశుద్ధ్యం లేక దోమలు, ఈగలు,క్రిమి కీటకాలతో అవస్థలు పడుతూ రోగాల బారిన పడుతున్న కనీసం వైద్య శిబిరాలు సైతం ఏర్పాటు చేయకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా పాలకులు శేరిలింగంపల్లి నియోజకవర్గంలో ప్రజల సమస్యలపై దృష్టి సారించి పరిష్కరించాలని అలాగే ఎన్నికల్లో ఇచ్చిన హామీలను రాజకీయాలకతీతంగా అర్హులైన ప్రజలందరికీ వర్తింప చేయాలని లేకపోతే ప్రజల ఆగ్రహాన్ని గురికాక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మియాపూర్ డివిజన్ సహాయ కార్యదర్శి పల్లె మురళి, కమిటీకార్యదర్శి వర్గ సభ్యులు జి శివాని, యం. డి సుల్తాన బేగం, విద్యార్థి సంఘం నాయకుడు శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.






# సైబరాబాద్ పోలీసులు పదవీ విరమణ అధికారులకు వీడ్కోలు సమావేశం....



**రంగారెడ్డి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** ఈనెల30 తేదీన 2025 న కమిషనర్ కార్యాలయంలోని ఆడిటోరియంలో పన్నెండు మంది పోలీస్ అధికారులకు పదవీ విరమణ సన్మాన కార్యక్రమాన్ని సోమవారం నిర్వహించడం జరిగిందని సైబరాబాద్ సిపి అవినాష్ మోహంతి పేర్కొన్నారు, గౌరవించటానికి సైబరాబాద్ పోలీసు కమిషనరేట్ గౌరవప్రదమైన వీడ్కోలు వేడుకను నిర్వహించింది. ఈ కార్యక్రమానికి పోలీసు కమిషనర్ అవైనాష్ మొహంతి, ఐపిఎస్. వేడుకలో, కమిషనర్ పదవీ విరమణ చేసిన అధికారులను వారి పెన్షన్ పత్రాలతో సమర్పించారు, వారి కెరీర్ అంతటా వారి అస్థిరమైన అంకితభావం నిబద్ధతకు లోతైన కృతజ్ఞతలు తెలిపారు. చట్టం క్రమాన్ని నిర్వహించడంలో వారి కీలక పాత్రలను విభాగం యొక్క పెరుగుదల సామర్థ్యానికి వారి గణనీయమైన కృషిని హైలైట్ చేశాడు. పదవీ విరమణ అనంతర జీవితాన్ని స్వీకరించడానికి వారిని ప్రోత్సహిస్తూ, వారి కుటుంబాలపై దృష్టి పెట్టాలని, అభిరుచులను కొనసాగించాలని, సమాజ సేవలో పాల్గొనాలని, సమాజానికి తోడ్పడటానికి వారి అనుభవ సంపదను ఉపయోగించుకోవాలని ఆయన వారికి సలహా ఇచ్చారు.పదవీ విరమణ చేసే అధికారులు వారి కుటుంబ సభ్యులు, సహచరులు చేరారు, వెచ్చని, భావోద్వేగ వాతావరణాన్ని సృష్టించినందున వీడ్కోలు ఘనంగా జరిగింది. సీనియర్ అధికారులు, ఎస్బి డిసిపి సాయి శ్రీ, కార్ హెచ్క్యూఆర్టిఎస్ డిసిపి సంజీవ్, అడ్మిన్ ఎడిసిపి రవిచందన్ రెడ్డి, మాధపూర్ ఎస్బి ఎడిసిపి రవికుమార్, మేడ్చల్ ఎస్బి ఎడిసిపి ఎఫ్రెహ్మాన్, కార్ హెచ్క్యూఆర్టిఎస్ సిఎస్డబ్ల్యు ఎడిసిపి హనుమంత్ రావు, ఎస్బి ఎసిపి బి. తదితరులు పాల్గొన్నారు

# కూరగాయల మార్కెట్లో సౌకర్యాలు కల్పించండి...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** రోజు వారి సంత, వారాంతపు సంత లో వర్షాకాలంతో పాటు ఎండాకాలం ఇబ్బంది కలుగుతున్నాయని రైతులు.. ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గ్రామపంచాయతీకి రోజు వారితో పాటు వారాంతపు సంత టాక్సీలు చెల్లించిన కనీసం వసతులు లేకుండా పోయాయని వ్యాపారస్తులు రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్న. ప్రభుత్వం కామారెడ్డి జిల్లా బిబిపేట్ మండల్ లో 9 గ్రామాల నుండి డైలీ వీక్లీ మార్కెట్ వచ్చి వస్తువులను తీసుకపోవడం వల్ల ప్రజలకు కూడా భూమిపైన పెట్టడం వల్ల దుమ్ము దూళి, వర్షం నీళ్లు ఉండడంతో ప్రజలు దృష్టి పెట్టడం లేదు అంటున్నారనీ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం సహకరిస్తే దుకాణ సముదాయాలను కేటాయించాలని కూరగాయల వ్యాపారులు కోరుతున్నారు.ప్రభుత్వం ఆదుకోవాలని మార్కెట్ కమిటీ చైర్మన్ కొరివి నర్సింలు మాట్లాడుతూ. 9 గ్రామాల నుండి వేల సంఖ్యలో మార్కెట్ వస్తున్నందున వర్షానికి ఎండకు కనీసం నీడ పట్టుకున్న ఉండే విధంగా చూడాలని దీని పెద్ద మార్కెట్ గా నిర్మించాలని ఆయన కోరారు. జిల్లా సరిహద్దుల్లో చివర్లో ఉన్న మండలం ఉన్నందున మార్కెట్ కావాల్సిన నీటి సమస్య , 24 కరెంటు ఉంచే విధంగా జనాలకు ఏ వస్తు తీసుకున్న కనపడేటట్టు ఉండాలని అన్నారు. అధికారులు స్పందించి కూరగాయల వ్యాపారులకు సౌకర్యాలు కల్పించాలని కోరారు.

# నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎస్సి సామాజిక వర్గానికి కేటాయించాలి....

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు చిరంజీవి డిమాండ్....



**రామన్నపేట జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** నల్లగొండ జిల్లా కాంగ్రెస్ అధ్యక్ష పదవి ఎత్తి సామాజిక వర్గానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు కొండేటి మల్లయ్య కు ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నోముల చిరంజీవి డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన వికల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత 20 సంవత్సరాలుగా కాంగ్రెస్ పార్టీలో వేసి రకంగా పనిచేయడంతో పాటు గతంలో జడ్పిటిసి సభ్యునిగా ఏకగ్రీవంగా ఎన్నికైన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన గుర్తు చేశారు. అనంతరం నకిరేకల్ పార్టీని తన భుజస్కంధాలపై మోస్తూ ఎన్నో సేవలు చేశారని కొనియాడారు. గత శాసనసభ ఎన్నికలలో నకిరేకల్ నియోజకవర్గం నుండి కాంగ్రెస్ పార్టీ టికెట్ ఆశించిన విషయాన్ని ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. అధిష్టానం భవిష్యత్తులో సముచిత స్థానం కల్పిస్తామని హామీ ఇవ్వడంతో ఆయన అధిష్టానం నిర్ణయానికి కట్టుబడి పార్టీ అభ్యర్థి విజయం కోసం కృషి చేశారని చెప్పారు. మూడున్నర దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసంకృషి చేసిన ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన కొండేటి మల్లయ్య కు కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్ష బాధ్యతలు అప్పగిస్తేనే జిల్లాలో కాంగ్రెస్ పార్టీ మరింత బలోపేతం అయ్యేందుకు అవకాశం ఉందని అన్నారు. ఈ విషయంపై కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకత్వం దృష్టిసారించి, మల్లయ్య కు జిల్లా అధ్యక్షుడు బాధ్యతలు కట్టబెట్టాలని కోరారు....

# అధికారులు నిర్లక్ష్యం చేయకుండా జవాబీదారుగా పని చేయాలి

ప్రజావాణిలో పెండింగ్ దరఖాస్తులను పరిష్కరించాలి..

141 దరఖాస్తుల స్వీకరణ..

జిల్లా కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ ..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** అధికారులు జవాబీదారుగా విధులు నిర్వహించాలని కలెక్టర్ ఆశిష్ సంగ్వాన్ పేర్కొన్నారు. జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలోని సమావేశ మందిరంలో లో ప్రజల నుంచి కలెక్టర్ , అదనపు కలెక్టర్ విక్టర్ ,లోకల్ బాడీ కలెక్టర్ చందర్ డిఆర్డిఓ పి.సురేందర్, సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ప్రజల నుండి దరఖాస్తులు స్వీకరించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడారు. పెండింగ్ దరఖాస్తులపై శ్రద్ధ పెట్టాలని , ప్రజావాణిలో మొత్తం 141 దరఖాస్తు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఆయా శాఖల అధికారులకు ఎండార్స్మెంట్ చేసినట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోరుతూ ప్రజలు ఇచ్చిన దరఖాస్తులను కూలం కషంగా పరిశీలించి, పెండింగ్ ఉంచకుండా, సత్వర పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో సంబంధిత వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డప్పు కళాకారులకు డబ్బులు అందజేసిన జ్ఞానేందర్



**ఆలేరు జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని సాయిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు బయ్య జ్ఞానేందర్ తన పితృమూర్తి అంజయ్య పదవ వర్ధంతి సందర్భంగా సాయి గూడెం గ్రామంలోని డప్పు కళాకారులకు 25 డప్పులను బహుకరించారు. ఈ కార్యక్రమంలో డప్పు కళాకారుల సంఘం అధ్యక్షులు ముద్దేపాక లక్ష్మయ్య, నాయకులు కిష్టయ్య, గోపయ్య, శంకర్, శేఖర్, గడిపే యాదగిరి, సంగి నరసయ్య, అంజయ్య, గ్యార జాను, సురేష్, ముద్దేపాక కిష్టయ్య, సురేష్, కరుణాకర్, రమేష్, భాను, సురేష్, నరేష్, ప్రవీణ్, శాంతి కుమార్, అనిల్, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు నల్లమాస రమేష్, నాయకులు చింతకాయల శ్రీనివాస్, ఊదరి ఆంజనేయులు, బొడ్డు సత్తయ్య, నల్లమాస కృష్ణ, శ్రీరామోజు రమేష్, బొడ్డు మల్లేష్, గోవింద్, మల్లేష్, గంగాదారి రమేష్, భయ్యా వెంకటేష్, జావిద్, భీమగాని సాయిరాం, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు....

# బిఆర్ఎస్వి విభాగం ఆధ్వర్యంలో బడిబాట



**యాదగిరిగుట్ట జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్ర ప్రభుత్వం విద్యా శాఖను నిర్లక్ష్యం చేస్తూ, పేద విద్యార్థులను చదువులకు దూరం చేస్తుందని బిఆర్ఎస్వి విభాగం నాయకులు కర్రె చంద్రశేఖర్ ఆరోపించారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా యాదగిరిగుట్ట మండలంలోని మల్లాపూర్ గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమం సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం అర్థవంతంగా ఉందని అన్నారు. విద్యార్థులకు సరిపడా పాఠ్యపుస్తకాలు, పాఠశాలల్లో మరుగుదొడ్లు, తరగతి గదులు, విద్యార్థులకు యూనిఫామ్, ఉపాధ్యాయులు, క్రీడా స్థలం లాంటి అనేక మౌనిక సదుపాయాలు లేక ప్రభుత్వ పాఠశాలలు మూతపడే పరిస్థితి నెలకొన్నదని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు ప్రభుత్వం బడ్జెట్లో అధిక శాతం నిధులు కేటాయించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ పాఠశాలలను ప్రభుత్వం బలోపేతం చేసేందుకు చర్యలు తీసుకోకుంటే బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల ఉపాధ్యక్షులు మోటే శేఖర్, నాయకులు ఎండీ ఇమామ్, కడెం శ్రీధర్, కర్రె చింటూ, శ్రీకాంత్, పుల్లెల మధు, ఓరుగంటి అనిల్, వల్లపు రాజు, తదితరులు పాల్గొన్నారు.....

# కార్యాలయంలో సిట్లు ఖాళీ...

9 మంది అధికారులకు ముగ్గురు మాత్రమే హాజరు....

ప్రజల ఇబ్బందులు....









**మోత్కూర్ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోత్కూర్ మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు ఉద్యోగులు ఎవరూ లేకపోవడంతో కార్యాలయం వెలవెల పోయింది. కార్యాలయంలో సూపరిండెంట్ దయాకర్, సీనియర్ అసిస్టెంట్ మహమ్మద్ సమీ, కంప్యూటర్ ఆపరేటర్ భూషపాక నరేష్ మాత్రమే విధులు నిర్వహిస్తున్నారు. కార్యాలయంలో వివిధ పనుల కోసం వచ్చిన ప్రజలు కార్యాలయ సిబ్బంది లేకపోవడంతో తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఎంపీడీవో జిల్లా పరిషత్ కార్యాలయంలో అత్యవసర సమావేశానికి హాజరు అయ్యారని మండల సూపరిండెంట్ దయాకర్ చెప్పారు. మండల పరిషత్ కార్యాలయంలో మిగతా సిబ్బంది ఎవరు కూడా సకాలంలో, సమయానుకూలంగా పనులు చేయడం లేదని ప్రజలు ఆరోపిస్తున్నారు. అధికారులు తమ ఇష్టానుసారంగా వస్తూ వెళ్తుంటారని తెలిపారు. సంబంధిత అధికారులు వెంటనే స్పందించి, ఇలాంటి సంఘటనలు భవిష్యత్తులో పునరావృతం కాకుండా చూసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు....

# "దూసుకొస్తున్న మృత్యు వాహనం"

-అక్రమ సిమెంట్ గో డౌన్ కు

-పాఠశాల, ఆలయం ఉన్న ఇరుకుగా రోడ్డులో

-భయాందోళనకు గురవుతున్న స్కూల్ విద్యార్థులు.. కాలనీవాసులు.



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ పరిధిలోని 23వ వార్డు లో మహాలక్ష్మి ఆలయం ప్రధాన గేట్ ప్రక్కన మున్సిపల్ అనుమతులు లేకుండా అక్రమంగా ఏర్పాటుచేసిన సిమెంట్ గోడౌన్ కు సర్వ సమాజ్ నూతనంగా నిర్మాణం చేసిన ముఖద్వారంలో నుండి సిమెంట్ లోడుతో భారీ వాహనం రావడంతో విద్యార్థులు, విద్యార్థుల తల్లిదండ్రులు, మహాలక్ష్మి కాలనీవాసులు భయాందోళనకు గురవుతున్నారు. ఉదయం 9 గంటల ప్రాంతంలో శ్రీ చంద్ర స్కూల్ వద్ద స్కూలు వాహనాలతో, విద్యార్థులతో, మహాలక్ష్మి మందిరానికి వచ్చే భక్తులతో, ప్రభుత్వ కార్యాలయాలకు వెళ్లే వారితో, వ్యాపారస్తులతో చాలా రద్దీగా ఉంటుంది. ఇదే సమయంలో భారీ వాహనం స్కూలు, మహాలక్ష్మి ఆలయం మీదుగా సిమెంట్ లోడుతో భారీ వాహనం రావడంతో స్కూల్ పిల్లలకు, ఆలయానికి వచ్చే భక్తులకు, కాలనీ ప్రజలకు ప్రమాదాలు జరిగే ఆస్కారం ఉందని కాలనీ ప్రజలు భయాందోళనకు గురవుతున్నారు. ఎలాంటి ప్రమాదాలు జరగకముందే సిమెంట్ గోడౌన్ ను తరలించాలని కాలనీవాసులు మున్సిపల్ అధికారులకు కోరుతున్నారు.

# న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం ప్రభుత్వాలు కృషి చేయాలి

అఖిలభారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర కార్యదర్శి పార్థసారథి డిమాండ్....







**జనగామ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** న్యాయవాదుల సమస్యల పరిష్కారం కోసం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కృషి చేయాలని అఖిలభారత న్యాయవాదుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పార్థసారథి డిమాండ్ సోమవారం నాడు అఖిలభారత న్యాయవాదుల సంఘం జనగామ జిల్లా కమిటీ సమావేశం ప్రముఖ న్యాయవాది గాజుల రవీందర్ కార్యాలయంలో ఆయన అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశానికి ఆయన జాతీయ నాయకులు ఏదునూతల శ్రీనివాసరావు, రాష్ట్ర కార్యదర్శి మందడపు శ్రీనివాసులతో కలిసి హాజరై మాట్లాడుతూ దేశంలో నూతన చట్టాల వలన సామాన్య ప్రజలకు కాకుండా దేశ ప్రజలందరికీ సత్వర న్యాయం అందడం లేదని అన్నారు. అన్యాయాన్ని ప్రశ్నించే వారిపై దేశద్రోహం కేసులు పెట్టి జైలుకు పంపిస్తున్నారని ఆరోపించారు. నూతన కార్మిక చట్టాలు తీసుకొచ్చి ఎనిమిది గంటల పని గంటలకు 12 గంటలకు పెంచి ఉద్యోగులను, కార్మికులను ఇబ్బందులకు గురిచేసనుకు కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతోందని మండిపడ్డారు. నూతన చట్టాలు అమలు అయిన తర్వాత న్యాయవాదులపై దాడులు అధికం అయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. అఖిలభారత న్యాయవాదుల సంఘంగా నూతన చట్టాల సవరణ, న్యాయవాదుల రక్షణ చట్టం, జీవిత బీమా, నివాస స్థలాలు తదితర సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేయడంతో పాటు యువ న్యాయవాదులకు చట్టాలపై శిక్షణ తరగతులు నిర్వహించి, న్యాయవాద వృత్తిలో న్యాయవాదులు రాణించే విధంగా మెలకలు నేర్పిస్తున్నామని చెప్పారు. న్యావధ సమస్యల పరిష్కారం కోసం జరిగే పోరాటాలలో న్యాయవాదులందరూ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేసేందుకు సిద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో జిల్లా కన్వీనర్ గాజుల రవీందర్, కో కన్వీనర్ గా మహేశ్వరం, బద్రీనాథ్, గద్దల అమృత రావు, వట్టపు వినయ్ కుమార్, న్యాయవాద సామాజిక మీడియా ఇంచార్జిగా బిట్ల గణేష్, సభ్యులుగా బాలబోయిన సంపత్, చాగంటి శ్రీనివాస్, గుగులోత్ శ్రీనివాస్ నాయక్, బసుక ఠాగూర్ ప్రసాద్, దడిగే సందీప్ లను సమావేశం ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు వారు ప్రకటించారు. నూతనంగా ఎన్నికైన నాయకులు మాట్లాడుతూ న్యాయవాద సమస్యల పరిష్కారం కోసం శక్తి వంచన లేకుండా కృషి చేస్తామని హామీ ఇచ్చారు....

# గుంతలు పడిన సిసి రోడ్డుకు మరమ్మత్తులు చేపట్టి, ప్రమాదాల బారి నుండి ప్రజలను కాపాడాలి

సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు డిమాండ్....





**భూదాన్ పోచంపల్లి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** గుంతలు పడ్డ సిసి రోడ్డు మరమ్మత్తులను వెంటనే చేపట్టి ప్రమాదాలకు గురికాకుండా ప్రజల ప్రాణాలను కాపాడాల్సిన బాధ్యత ప్రజా ప్రతినిధులు, అధికారులపై ఉందని సిపిఎం రాష్ట్ర నాయకులు కొండమడుగు నరసింహ అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని పిల్లాయిపల్లి గ్రామంలో సిపిఎం గ్రామ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన కార్యక్రమంలో భాగంగా ఆయన గ్రామంలోని అంకం ఎల్లయ్య నివాసం నుండి గువ్వలేటి చౌరస్తా వరకు గుంతలు పడ్డ సిసి రోడ్డుకు మరమ్మతులు చేపట్టాలని డిమాండ్ చేస్తూ గ్రామపంచాయతీ కార్యదర్శి వినతి పత్రాన్ని అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఈ రోడ్డు వెంట అనేకమంది విద్యార్థులు పాఠశాలకు నిత్యం పోయి వస్తుంటారని చెప్పారు. గ్రామంలోని ఎస్సీ సామాజిక వాడ, కమలానగర్ కాలనీవాసులు, రంగనాయక స్వామి దేవాలయం, మైనార్టీలకు చెందిన మజీద్ తో పాటు అనేకమంది రైతులు, వృత్తిదారులు నిత్యం వందనాది మంది ప్రయాణిస్తుంటారని తెలిపారు. ఈ రోడ్డు వెంబడి అధిక లోడుతో వందనాలు లారీల రాకపోకల వలన సిసి రోడ్డు మొత్తం ధ్వంసమై కంకర తేలి, గుంతలు పడి ప్రయాణికులు అనేక సందర్భాల్లో ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం స్పందించి గుంతలు పడిన సిసి రోడ్డుకు మరమ్మతులు చేపట్టి, ప్రజల ప్రాణాలను కాపాడాలని కోరారు. లేకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం డివిజన్ మాజీ కార్యదర్శి, గ్రామ మాజీ సర్పంచ్ గూడూరు అంజిరెడ్డి, సిపిఎం మండల కార్యదర్శి కోటా రామచంద్రారెడ్డి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు, గూడూరు బుచ్చిరెడ్డి, శాఖ కార్యదర్శి పత్తి బిక్షపతి, ప్రజలు కంజర్ల బిక్షపతి, కల్లేపల్లి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సీ వర్గీకరణ ఆధారంగా కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వాలి







అన్ని శాఖలలో ఎస్సీ వర్గీకరణను పకడ్బందీగా అమలు చేయాలి....


ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు చంద్రస్వామి డిమాండ్....

**మోటకొండూర్ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన ఎస్సీ వర్గీకరణ చట్టంలో పేర్కొన్న విధంగా గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ప్రకారం కుల ధ్రువీకరణ పత్రాలను ఇవ్వాలని ఎమ్మార్పీఎస్ రాష్ట్ర నాయకులు నల్ల చంద్ర స్వామి మాదిగ డిమాండ్ చేశారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని ముత్తిరెడ్డిగూడెం గ్రామంలో ఎమ్మార్పీఎస్ ముఖ్య నాయకుల సమావేశం ఆడేపు శ్రీనివాస్ మాదిగ అధ్యక్షతన జరగగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ సాధన కోసం పద్మశ్రీ అవార్డు గ్రహీత, ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో రాజీలేని పోరాటాలు చేసి విజయం సాధించిందని గుర్తు చేశారు. అనేక వ్యయ ప్రయాసాలను ఓర్చి సాధించిన రిజర్వేషన్ ఫలాలను ప్రభుత్వం అన్ని శాఖలలో పకడ్బందీగా అమలు చేయాలని ఈ సందర్భంగా ఆయన డిమాండ్ చేశారు. ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ సామాజిక వర్గానికి దక్కకుండా కుట్రలు జరుగుతున్నాయని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణలో కేటాయించిన గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3 ప్రకారం కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వడం లేదని ఆరోపించారు, ప్రస్తుతం జరుగుతున్న విద్య, ఉద్యోగ నియమకాలలో మాదిగలు అత్యధికంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం కుల ధ్రువీకరణ పత్రాలు జారిపై ప్రత్యేక దృష్టి సారించి, ఎస్సీ వర్గీకరణ విధి విధానాలను అనుసరించి కుల ధ్రువీకరణ పత్రాలను జారీ చేయాలని డిమాండ్ చేశారు. ఎస్సీ ఉద్యోగుల పదోన్నతులలో ఎస్సీ వర్గీకరణ చట్టాన్ని అమలు చేయాలని కోరారు. ఎన్నో త్యాగాల ద్వారా సాధించుకున్న ఎస్సీ వర్గీకరణ ఫలాలను మాదిగ సామాజిక వర్గానికి దూరం చేస్తే సహించబోమని హెచ్చరించారు. విద్య, ఉద్యోగ నియమకాలలో ఎస్సీ వర్గీకరణను అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమ ప్రస్థానం ప్రారంభమైన అనంతరమే మాదిగ జాతి ప్రత్యేక గౌరవం, గుర్తింపు లభించిందని గుర్తు చేశారు. మాదిగ సామాజిక వర్గం, మాదిగ ఉప కులాలకు వర్గీకరణ విజయం అందించిన ఎమ్మార్పీఎస్ 32వ ఆవిర్భావ దినోత్సవం పైన జులై 7న ఘనంగా నిర్వహించుకుని, జాతీయ జెండా పండుగగా భావించి, ఎమ్మార్పీఎస్ జండాలను ఎగురవేయాలని పిలుపునిచ్చారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. నూతన అధ్యక్షులుగా చిట్టిగల్ల ఉప్పలయ్య మాదిగ, ఉపాధ్యక్షుడిగా ఆడెపు మధు మాదిగ, చిట్టిగల్ల నరేష్ మాదిగ, కార్యదర్శిగా ఆడెపు నరేష్ మాదిగ, సహాయ కార్యదర్శిగా చిట్టి గల్ల మహేందర్ మాదిగ, ప్రచార కార్యదర్శిగా ఆడెపు గణేష్ మాదిగ తో పాటు పదిమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఆడెపు శ్రీనివాస్ మాదిగ, కార్యవర్గ సభ్యులుగా గంధమల్ల నాని మాదిగ, ఆడెపు ఉపేందర్ మాదిగ, వెంకన్న మాదిగ, బిక్షపతి మాదిగ, సోములు మాదిగ, యాదగిరి మాది, భాస్కర్ మాదిగ, యాదగిరి మాదిగ, ఉదయ్ మాదిగ, చిట్టిగల్ల ఆపిరానందన్ మాదిగ, చిట్టిగల్ల ఉప్పలయ్య మాదిగ, ఆడెపు మధు మాదిగ, చిట్టి గల్ల నరేష్ మాదిగ, మహేందర్ మాదిగ, ఆడెపు గణేష్ మాదిగ

# నేడే జాతీయ వైద్యుల దినోత్సవం

లెక్చరర్ ఉమాశేషారావు వైద్య.




**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** బ్రహ్మ సృష్టిని సృష్టిస్తే ఆయు స్సు పోసి పునర్జన్మనుప్రసాదిం చే ,మనుష్య రూపంలో ఉన్న దైవం డాక్టర్ .వైద్య వృత్తి యొ క్క విస్తారమైన ప్రముకృతను ఈ రోజుగుర్తుచేసుకుంటు,ప్రతి సంవత్సరం జూలై 1 పశ్చిమ బెంగల్ మాజీ ముఖ్యమంత్రి, వైద్య శాస్త్ర మార్గదర్శకుడు డాక్టర్.బిదాన్ చంద్రరాయ్ జనన మరణ వార్షికోత్సవ లనుజరుపుకుంటుంది.ఆయన మరణించిన, జనించిన తేదీ యాదృచ్ఛికంగా జూలై1,ఆయ న వైద్య శాస్త్రం లో చేసిన సేవ లు,కృషికి జూలై1 వ తేదీన జాతీయ వైద్యుల దినోత్సవం జరుపుతారు.మనదేశంలో 1991 లో ప్రారంభం అయ్యిం ది.2025 ఇతివృత్తం నిర్ణయిం చ నప్పటికి ఆరోగ్య స్పృహ కలిగించడం, రోగి మరియు వైద్యుల సంబంధాలు మెరుగు పర్చడం మొదలు అయినవి మంచి సేవలు చేసి,వృత్తి లో రాణించిన వారిని సన్మానించ డం,ఒక వేళ వైద్యులు మర ణించినట్లయితే సమాధి పై పువ్వులు ఉంచడంఆనవాయి తీగా వస్తుంది ఒక్కొదేశం లో ఒక్కరోజు జరుపుకుంటారు. డాక్టర్ మారియన్ మాస్,డాక్టర్ కింబ జక్సన్ మరియు క్రిస్టినా లాంగ్ లతో కలసి వారోత్సవా లు నిర్వహించాలని సూచిం చారు.మన దేశం లో వైద్యుల కు సరియైన అవాకాశాలు లేక ప్రభుత్వ కాలేజీల్లో చదివి కూ డా వీదేశాలకు వెళ్లి స్థిరపడు తున్నారు.గ్రామీణ ప్రాంతాల్లో పనిచేయాలి అనే నిబంధన కూడా నమమాత్రంగా మారిం ది.ప్రభుత్వ రంగంలోని ఆసు పత్రులు మౌలిక వసతుల లేమి,పరికరాల కొరత,బెడ్ల కొరత,నిపుణులు కొరత తో వేదిస్తున్నాయి.పెద్ద పెద్ద పట్ట ణాలు పోయి తాలూకా కేంద్రా ల్లో కూడా కార్పొరేట్ఆసుపత్రు లు వెలుస్తున్నాయి. వైద్యరం గం మొత్తం డబ్బులు చుట్టూ మరి ,రోగులకు టెన్షన్ పెట్టె పరీక్షలు చేస్తూ జేబులకు చిల్లులుపడుతున్నాయి.వైద్యం ఖరీదు అయి పోయిం ది.ఇక్కడ ప్రభుత్వ వైద్యులకు వచ్చే ఆదాయం తో పోల్చితే చాలతక్కువ.వైద్యుల పట్ల దాడులను కఠినంగా శిక్షించా లి.అంకితభావంతో వృత్తి ని దైవంగా భావించే వైద్యులు దైవం తో సమానం ఎప్పుడు ప్రజల మదిలో సుస్థిర స్దాన ఉంటుంది.ఈ మధ్య నకిలీల బెడద కూడా పెరిగి సరి అయిన అర్గతలు లేకుండా తమ వృత్తి ని కొనసాగిస్తూ అప్పుడప్పుడుపట్టుపడుతున్నారు. వైద్యో నారాయనోహరి అనేనానుడిసత్యము.వైద్యడు లేని ఊరు ,పురోహితుడు లేని ఊరు అనే తెలుగు పద్యం లో కూడా వైద్యుని విలువ స్పష్టం అవుతూనే ఉంది.ఆడవారు మొగ్గ చూపని ఫిజియోథెరపీ లోతమఅమ్మయిడాక్టర్.సాహితి వైద్యకెనడాదేశంలోఫిజియో థెరపీ డాక్టర్ గాసేవలుఅందిస్తు న్నారు. పరమెడికల్ డాక్టర్ ల సేవలను గుర్తుచేసుకుంటు అ న్ని రకాల వైద్యుల కు శుభా కాంక్షలు.

# అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేయాలి



లబ్ధిదారుల ఎంపిక ప్రజల సమక్షంలో చేపట్టాలి....

ఇందిరమ్మ ఇళ్ల కోసం దశలవారీగా పోరాటాలు కొనసాగిస్తాం....

సిపిఎం జిల్లా నాయకులు సుధాకర్....

**వైరా జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** అర్హులైన ప్రజలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించాలని డిమాండ్ %శీ% సోమవారం నాడు వైరా మున్సిపాలిటీ పరిధిలోని గంటలపాటు గ్రామస్తులతో కలిసి సిపిఎం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం%శ్రీశీ% నిర్వహించిన గ్రీవెన్స్ లో ఖమ్మం జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా నాయకులు సుంకర సుధాకర్ మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు కేటాయించని పక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులతో కలిసి దశలవారీగా పోరాటాలు చేపడతామని హెచ్చరించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పేదలందరికీ ఐదు లక్షల రూపాయలతో ఇందిరమ్మ ఇల్లు నిర్మించేందుకు కృషి చేస్తామని గత ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను ప్రభుత్వం ఏర్పడిన ఇన్నాళ్లకు మోడిగే నక్కపై తాటికాయ పట్టచందంగా ఆషాడ మాసం, వర్షాకాలంలో అరకురగా గ్రామానికి నాలుగు నుండి ఐదు విల్లన్ కేటాయించి స్థానిక సంస్థల ఎన్నికలలో లబ్ధి పొందేందుకు కుట్రలు చేస్తోందని ఆరోపించారు. ఇందిరమ్మ కమిటీలు ఏకపక్షంగా, పక్షపాతంగా వ్యవహరించి తమకు నచ్చిన వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయించాలని విమర్శించారు. ఇందిరమ్మ కమిటీలు ఎంపిక చేసిన జాబితా ప్రకారం ప్రత్యేక అధికారి తో విచారణ జరిపించి లబ్ధిదారులను ఎంపిక చేశారని ఈ విధానం వలన అసలైన అర్హులకు అవకాశం లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందిరమ్మ కమిటీల ప్రతిపాదనతో సంబంధం లేకుండా వార్డు, గ్రామ సభలలో ప్రజల సమక్షంలో ఎంపిక చేయాలని డిమాండ్ చేశారు. సానుకూలంగా స్పందించిన జిల్లా కలెక్టర్ అర్హులైన ప్రజలందరికీ ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం వైరా పట్టణ కార్యదర్శి చింతని చలపతిరావు, డివిజన్ నాయకులు మచ్చ మనీ, పట్టణ నాయకులు గుమ్మ నరసింహారావు, కామినేని రవి, వాసిరెడ్డి విద్యాసాగర్ రావు, దుద్దుకూరి వీరమ్మ, గుడ్ల లక్ష్మయ్య, కంచం జయమ్మ, దొంతబోయిన శ్రీదేవి, నాగమణి, అడవి వెంకటరమణ, మెరుగు మరియమ్మ, ధనమ్మ, కిన్నెర కృష్ణ, తదితరులు పాల్గొన్నారు....

# ఆశ వర్కర్ల సమ్మెను విజయవంతం చేయండి

కే .చంద్రశేఖర్ సిఐటియు జిల్లా కన్వీనర్ ...

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** జులై 9 నా జరిగే దేశాన్ని దేశ సమ్మెలో దేశవ్యాప్తిక సమ్మెలో తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ సిఐటి పాల్గొంటుందని తెలియజేస్తూ సమ్మె నోటీస్ సిఐటియు కామారెడ్డి జిల్లా కన్వీనర్ కే చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ఈ సందర్భంగా మాట్లాడుతూ. శతాబ్ద కాలంగా కార్మిక వర్గం అనేక త్యాగాలు పోరాడుతూ సాధించుకున్న 29 కార్మిక చట్టం రద్దుచేసి నాలుగు కోర్డ్ గా తీసుకువచ్చి వాటి అమలుకు కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తీవ్రంగా ప్రయత్నిస్తున్నది ఈ చర్య భారత రాజ్యాంగంలో ఆర్టికల్ 19/1%ఎ% ఆర్టికల్ 21.24 39(డి) కి కోర్స్ అమలు జరిగితే కార్మిక సంఘాల ఏర్పాటు కష్టతరం అవుతుంది అన్నారు. సమ్మె హక్కుకు సైతం ఉద్యోగ భద్రత ఉపాధి కోల్పోతారు పరిమితులు ఏర్పడతాయి వీటితో పాటు ఆరోగ్య రంగాన్ని ప్రైవేటుకరణ చేస్తూ నిర్వీర్యం చేస్తున్నది అన్నారు. ఆశా వర్కర్లకు నేటికీ స్థిర కనీస వేతన నిర్ణయం చేయకుండా కేంద్ర ప్రభుత్వం మోసం చేస్తోంది 2025 జూలై 9 జరిగే దేశ సమ్మెలో మా సంఘం తెలంగాణ ఆశ వర్కర్స్ యూనియన్ సిఐటియు కూడా పాల్గొనాలని నిర్మించాం అన్నారు. వివాదాల చట్టం 1947 లోని సెక్షన్ 22 సబ్ సెక్షన్ (1)ని అనుసరించి సమ్మె నోటీస్ జరిచేస్తున్నాము చేస్తున్నాము



**నాలుగు లేబర్ కూడా వెంటనే రద్దు చేయాలి అన్నారు.**

-29 కార్మిక చట్టం పునర్దించాలి ఆ శాఖ వర్కర్ల ను కార్మిక చట్టం పరిధిలోకి తేవాలన్నారు.

-ఆశా వర్కర్లకు కనీస వేతనం 26,000 నిర్ణయించాలి -

ఆశా వర్కర్లను (ఎన్.హెచ్.ఎం) నీ శ్వాసిత ఆరోగ్య కార్యక్రమం పథకంగా నిర్ణయించాలన్నారు.

-ఆశా వర్కర్లను మూడో తరగతి ఉద్యోగులుగా గుర్తించాలన్నారు.

దేశవ్యాప్తంగా ఒకే విధమైన పని పరిస్థితిలో అమలులోకి తేవాలన్నారు. వేతనంతో కూడిన ప్రస్తుత సెలవులు 20 రోజుల క్యాజువల్ సెల్లులు, వేదనతో కూడిన మెడికల్ సెలవులను నిర్ణయించాలన్నారు. రిటర్మెంట్ బెనిఫిట్స్ పెన్షన్ ప్రకటించే వరకు పదవి వివరణ ఉండరాదన్నారు. సీనియార్టీ ప్రతిపాదికన ఆశ వర్కర్లను (ఏఎన్ఎం) పోస్టుల్లో పదోన్నతి కల్పించాలి అని డిమాండ్ చేశారు.అన్ని పీహెచ్సీలు , జిల్లా రాష్ట్ర ఆస్పత్రులలో ఆశలకు విశ్రాంతి గదులు ఏర్పాటు చేయాలన్నారు. విధుల నిర్వహణ కోసం ఆశా వర్కర్లకు స్కూటర్ ఇవ్వడంతో పాటు దానికి అయ్యే పెట్రోల్ ఖర్చులను చెల్లించాలన్నారు. ఆన్లైన్ పని కోసం మంచి నాణ్యమైన ట్యాప్ ట్యాబులు డేటా ప్యాక్ నెట్వర్క్ ఇవ్వడంతో పాటు సరైన శిక్షను అందించాలన్నారు. ఆరోగ్యం ఆసుపత్రులతో సహా అన్ని ప్రాథమిక సేవలు ప్ఎల్ ప్రైవేట్ కరణ ప్రతిపాదనను ఉపసంహరించుకోవాలన్నారు. ప్రభుత్వ రంగ సంస్థల పిఎస్ఈ లు సేవలను ప్రైవేటు కరణ చేయ రాదు అన్నారు. రైతులు వ్యవసాయ కార్మిక సమస్యలు పరిష్కరించాలన్నారు. నిత్యావసరవాసులు ధరలు పెరుగుదలను నియంత్రించాలన్నారు. . లేనిపక్షంలో దేశవ్యాప్త సమ్మెతో పాటు అనేక పోరాటం చేయవలసి వస్తుందని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కే రాజనర్సు సిఐటియు జిల్ల ఉపాధ్యక్షులు , సిఐటియు నాయకులు కిషన్ నాయక్ నర్సింలు, బాల్ నర్స్ పాల్గొన్నారు

# ఆలేరు ప్రభుత్వ హాస్టల్ ను వంద పడకల హాస్పిటల్ గా ఏర్పాటు చేయాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మల్లేశం డిమాండ్...




**ఆలేరు జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు ప్రభుత్వ హాస్పిటల్ గా వంద పడకల హాస్పిటల్ గా అభివృద్ధి చేసి ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కల్లూరి మల్లేశం ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం నాడు ఆయన సిపిఎం మండల కమిటీ సీనియర్ నాయకులు సుదగాని సత్య రాజయ్య అధ్యక్షతన ఆలేరు పట్టణ కేంద్రంలోని సిపిఎం కార్యాలయంలో జరిగిన మండల కమిటీ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రంలో గల ప్రభుత్వ హాస్పిటల్లో 30 పడకల నుండి 100 పడకల హాస్పిటల్ గా ఏర్పాటు చేసి అభివృద్ధి చేసేందుకు ప్రభుత్వం కృషి చేయాలని డిమాండ్ చేశారు. 30 పడకల హాస్పిటల్ గా ఉన్న హాస్పిటల్ ను 15 హాస్పటల్ గా కుదించడం అత్యంత దుర్మార్గమైన చర్యగా అభివర్ణించారు. ఆలేరు ప్రాంత ప్రజలు 100 పడకల హాస్పిటల్ గా ఏర్పాటు చేయాలని డిమాండ్ చేస్తుంటే 30 పడకల హాస్పిటల్ ను 15 పడకల హాస్పిటల్ గా ప్రకటించడం పాలకుల అవగాహన రాహిత్యానికి నిదర్శనమని అన్నారు. ఆలేరు ప్రాంత ప్రజలకు గైనిక్, గుండె, జనరల్, కన్ను, పన్ను లాంటి అనేక రకాల వైద్య సేవలు అందించేందుకు ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఆరోగ్యపరంగా ఏ చిన్న ఇబ్బంది తలెత్తిన ఆలేరు ప్రాంత ప్రజలు హైదరాబాదు లాంటి మహా నగరాలకు వెళ్ళవలసిన పరిస్థితి ఏర్పడిందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆలేరు ప్రభుత్వ హాస్పిటల్ స్థాయిని పెంచి, ఆలేరు ప్రాంత ప్రజలకు మెరుగైన ఆరోగ్య సేవలు అందించేందుకు ప్రభుత్వ విప్, బీర్ల ఐలయ్య, భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డిలో కృషి చేయాలని కోరారు. ఆలేరు ప్రజల చిరకాల వాంఛ అయిన రెవిన్యూ డివిజన్ కేంద్రాన్ని ఏర్పాటు చేయాల్సిన అవసరాన్ని ఈ సందర్భంగా ఆయన వివరించారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను అమలు చేయకుంటే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో మండల కార్యదర్శి ధూపటి వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు నల్లమాస తులసయ్య, పిక్క గణేష్, అందే అంజయ్య, జాలపు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు....

# రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడులో మరణించిన కార్మికులకు సంతాపం తెలిపిన ఎంపీ, ఎమ్మెల్యేలు

**ఆలేరు జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** పాషా మైలారం లోని రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో కార్మికులు మరణించడం పట్ల భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన వారికి వారు ప్రగాఢ సంతాపం ప్రకటించి, వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు. ఆదివారం నాడు పసుపు బోర్డు ప్రారంభం కోసం కేంద్ర హోమం శాఖ మంత్రి అమిత్ షా వచ్చారని తెలిపారు. గతంలో వర్చువల్ పసుపు బోర్డు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు బిజెపి అధ్యక్షుని నియమించారని అన్నారు. పసుపు బోర్డు పేరుతో తెలంగాణలో బిజెపి పార్టీ చేసిన రాజకీయాల్లోనూ ప్రజలు చూస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో దోచుకోలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దోచుకోవడానికి ఏమీ లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమైనా నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తుందని చెప్పారు. అమిత్ షా తప్పుడు సంకేతాలు చేయడం మానుకోవాలని హితువు పలికా. తెలంగాణ రాష్ట్రానికి అమిత్ షా ఎందుకు వచ్చారో తెలియదని తెలిపారు. అమిత్ షా రాజకీయం కోసం తప్ప రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం రాలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీ ఎంపీ సీట్ల బిఆర్ఎస్ పార్టీ సహకరించిన విషయాన్ని యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసునని అన్నారు. రానున్న రోజులలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్ళనున్నారని జోష్యం చెప్పారు. హైదరాబాదులో మెట్రోకు పునాదులు వేసింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. కిషన్ రెడ్డి తెలంగాణ, హైదరాబాద్ సమస్యల పరిష్కార విషయంలో నోరు విప్పకుండా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ నగర ప్రజలకు కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి చేసిందేమీ లేదని అన్నారు. విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం గోరంగా వైఫల్యం చెందిందని చెప్పారు. హైదరాబాద్ మెట్రో కోసం అయిదారు సార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కట్టిన పన్నులలో రాష్ట్ర వాటా వెనక్కి రావడంలేదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తన ప్రయత్నం తాను చేస్తున్నారని చెప్పారు. కిషన్ రెడ్డి కూడా కేంద్ర మంత్రిగా ఉండి రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పరస్పరం సహకరించుకుంటూ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసేందుకు చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నాయని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు సహకరించాలని కోరారు. లేకుంటే తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు....




## సర్వసమాజ కమిటీ ఆధ్వర్యంలో
# వినతి పత్రం అందజేసిన నీలం రవి





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** సోమవారం నాడు భీంగల్ పట్టణ కేంద్రంలో సొసైటీ మరియు అగ్రికల్చర్ ఏ ఈ నీ కలిసి వినతి పత్రం ఇచ్చిన సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి మాట్లాడుతూ భీంగల్ పట్టణంలో ఎరువులు గాని విత్తనాలు గాని నకిలీ అమ్మినట్లు రుజువు అయితే సర్వసమాజ్ కమిటీ దీనికి ఖండించి అధికారుల దృష్టికి తెచ్చి కేసులు పెట్టే లాగా చేస్తామని ఫర్టిలైజర్ షాప్ వాళ్లకు ఏ షాప్ అయినా వదిలి పెట్టమని హెచ్చరించారు ఈరోజు భీమ్గల్ సర్వసమాజ్ కమిటీ ఆధ్వర్యంలో సొసైటీ మరియు అగ్రికల్చర్ ఏఈకి వినతి పత్రం ఇవ్వడం జరిగింది ఖరీఫ్ సీజన్ చాలు అయినందువల్ల ఎరువులు మరియు విత్తనాలు రైతులకు సరిపడా ఉంచాలని కోరడం జరిగింది మరియు ఎవరైతే ఫర్టిలైజర్ షాపులో నకిలీ విత్తనాలు నకిలీ మందులు అమ్మినచో షాపులు తనిఖీ చేసి వారిపై చర్య తీసుకోవాల్సిందిగా కోరాము రైతులు కష్టపడి పండించే పంట చేతికి రాకపోతే నష్టపోయిన రైతు ఆత్మహత్యకు బలి అవుతారని అధికారులు నకిలీ విత్తనాలు ఎరువులు అమ్ముతే షాప్ యజమానిపై కఠిన చర్యలు తీసుకోవాలని సర్వ సమాజ్ కమిటీ ద్వారా కోరుతున్నాం ఈ కార్యక్రమంలో సర్వ సమాజ్ కమిటీ అధ్యక్షుడు నీలం రవి ఉపాధ్యక్షుడు మోహన్ సర్వ సమాజ్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు

# ఎరువులు, విత్తనాల విక్రయ కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్....






**ఆలేరు జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా ఆలేరు పట్టణ కేంద్రంలోని శ్రీ లక్ష్మీ నరసింహా విత్తన, ఎరువుల దుకాణాన్ని జిల్లా కలెక్టర్ హనుమంతరావు సోమవారం నాడు ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన విత్తనాల నిలువ పట్టికను, విత్తన ప్యాకెట్లపై గల వివరాలను పరిశీలించారు. రైతులకు నాణ్యమైన విత్తనాలు అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని ఈ సందర్భంగా ఆయన నిర్వాహకులను ఆదేశించారు. విత్తనాలను తప్పకుండా నిర్ణీత ధరలకు మాత్రమే అమ్మాలని, అధిక ధరలకు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. రైతులు విత్తనాలు కొనుగోలు చేసేటప్పుడు విధిగా విత్తనాల ప్యాకెట్లపై వివరాలను సరిచూసుకోవాలని సూచించారు. విత్తనాల కొనుగోలు చేశాక బిల్లు రసీదును పంట కాలం పూర్తయ్యేంతవరకు భద్రపరచుకోవాల్సిన అవసరాన్ని తెలిపారు. యూరియా సరఫరాలో ఎటువంటి ఇబ్బందులు లేవని రైతులకు అవసరమైన యూరియా అందుబాటులో ఉందని హామీ ఇచ్చారు. అయినా కృత్రిమ కొరత సృష్టిస్తే తగు చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీనివాస్, ఏఈఓ శివకుమార్, శ్రీరాములు, సిద్ధార్థ, రైతులు, విత్తన, ఎరువుల విక్రయ కేంద్రాల నిర్వహకులు, తదితరులు పాల్గొన్నారు....

# పేదలకు భూమి పట్టాలు ఇవ్వాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్..

ప్రజావాణిలో మెమోరాండం సర్వే కొరకు ఎమ్మార్వో కు రాసిన కలెక్టర్



**జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన హాజరై పేదలకు భూములు ఇవ్వాలని ప్రజావాణిలో దరఖాస్తు చేసినట్లు సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి చంద్రశేఖర్ అన్నారు. సోమవారం ప్రజావాణికిఈ సందర్భంగా చంద్రశేఖర్ మాట్లాడుతూ కామారెడ్డి పట్టణంలోని 170,174 సర్వే నెంబరు లో మొత్తం 14 ఎకరాల ప్రభుత్వ భూమి ప్రభుత్వ రికార్డుల ప్రకారం ఉండాలని డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు ఐదు ఎకరాలు పోయిన రెండు ఎకరాల్లో పేదలు గుడిసెలు వేసుకున్న, మిగతా ఈడెకరాల భూమిని రియల్ ఎస్టేట్ వ్యాపారులు సంఘంలో కొద్దిమంది పెద్ద మనుషులు దాన్ని కబ్జా చేసి కన్స్ట్రక్షన్లు వెంచర్లు చేసుకొని అమ్ముకుంటున్నారు అది ఫిర్యాదు చేశారు. ఆ భూమిలో పేద కార్మికులు బడుగు బలహీన వర్గాల వారు గత 20.25 సంవత్సరాల నుంచి గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నారు వారికి పాములు తేళ్లు కుట్టి చనిపోయిన అగ్ని ప్రమాదం వల్ల గుడిసెలన్నీ కాలిపోయిన వారికి ఆధారం లేకపోవడంతో అక్కడే ఉంటున్నారు అన్నారు. ప్రభుత్వం సర్వే చేసి వారందరికీ ఇళ్ల పట్టాలు ఇచ్చి ఐదు లక్షల ఇందిరమ్మ స్కీం అమలు చేసి వారందరికీ ఇల్లు కట్టించి ఇవ్వాలనీ కోరారు. అప్పటివరకు కనీస అవసరాలు అయినా కరెంటు మంచినీరు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నుండి వచ్చే బెనిఫిట్స్ ఇవ్వాలని వారికి బ్యాంకు లోన్లు కూడా ఇవ్వాలని లేనిపక్షంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ప్రభుత్వంపై పోరాడవలసి వస్తుందని వెంటనే సర్వే చేసి వారికి న్యాయం చేయాలని లేని పక్షంలో దీనికి ప్రభుత్వ బాధ్యత వహించవలసి ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుడిసె బాధితులు రాజమణి.సునీత.రజిత.కమ్రా.లలిత.అస్మా.పర్వవ.రాజమణి .సుకన్య.సుంకరి రాజమణి.లక్ష్మి.కదం రూప తదితరులు పాల్గొన్నారు.

# కార్మిక వర్గ శ్రేయస్సే సిఐటియు ధ్యేయం...

సిఐటియు రాష్ట్ర కార్యదర్శి భూపాల్....




**మోట కొండూరు జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** కార్మిక వర్గానికి ఏ సమస్య వచ్చిన, నిత్యం అందుబాటులో ఉంటూ, వారి సమస్యల పరిష్కారం కోసం సిఐటియు కృషి చేస్తుందని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి, యూనియన్ అధ్యక్షులు భూపాల్ అన్నారు. సోమవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూర్ మండలంలోని కాటేపల్లి గ్రామంలో గల ప్రీమియర్ ఎక్స్ ప్లోజివ్స్ లిమిటెడ్ కంపెనీలో నూతనంగా ఏర్పాటు చేసిన సిఐటియు జెండాను ఆయన ఆవిష్కరించారు. అనంతరం జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ కార్మిక వర్గానికి అత్యంత నష్టం చేసే నూతన లేబర్ కోడ్ల రద్దు డిమాండ్ తో జులై 9న చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వం కార్మికుల సంక్షేమాన్ని విస్మరించి, కార్పొరేట్ శక్తుల భజన కోసం ప్రభుత్వాన్ని నడిపిస్తున్నారని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం 29 కార్మిక చట్టాలను రద్దుచేసి, కార్మికులకు నష్టం చేసే నాలుగు లేబర్ కోడ్లను తీసుకువచ్చిందని తెలిపారు. ఆ కోడ్లకు వ్యతిరేకంగా జులై 9న జాతీయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించ తలపెట్టిన సార్వత్రిక సమ్మెలో కార్మిక వర్గం పాల్గొని తమ సత్తాను చాటాల్సిన ఆవశ్యకతను తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యనిర్వహక అధ్యక్షులు, సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం, సిఐటియు జిల్లా అధ్యక్షులు దాసరి పాండు, నాయకులు సిహెచ్ రమేష్, పి గణేష్, జీ మాతయ్య, భీమగాని రాములు, బి వెంకటయ్య, నగేష్, వెంకటేష్, కాటేపల్లి యూనియన్ ప్రధాన కార్యదర్శి సిద్ధులు, ఉపాధ్యక్షులు ప్రవీణ్, ఆర్గనైజింగ్ కార్యదర్శి చందు, అఖిలేష్, సహాయ కార్యదర్శి భరత్, నాగరాజు, కోశాధికారి నవీన్ రెడ్డి, నాయకులు భాను, మల్లేష్, నాగిరెడ్డి, రమేష్, మధు, తరుణ్, మధు, శివప్రసాద్, తదితరులు పాల్గొన్నారు....

# ప్రమాదాలు జరిగితే కాని అధికారులు పట్టించుకోరా


న్యాయవాది నల్లుల సంగీత





**బెల్లంపల్లి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణలోని సింగరేణి ఏరియా అస్పత్రి నుండి,బజారు ఏరియా కూరగాయల మార్కెట్ వరకు గల రోడ్లు గుంతలు పడి ప్రమాదకరంగా మారి ప్రజల వాహనాల రాకపోకలకు ఇబ్బందిగ మారయి,ప్రజలకు ప్రమాదాలు జరిగితేగాని పట్టించుకోరాని ఒక ప్రకటనలో న్యాయవాది సంగీత ప్రశ్నించారు.మున్సిపల్ అధికారులు మారిన,రాజకీయ నాయకులు మారిన ఈ రోడ్డు మాత్రం మారడం లేదన్నారు. ఈరోడ్డు ప్రమాదాలు పొంచియున్న మున్సిపల్ అధికారులు గాని,ఆర్%డ%బి అధికారులు గాని పట్టించుకోవడం లేదని బెల్లంపల్లి బీజేపీ నాయకురాలు న్యాయవాది నల్లుల సంగీత ఆరోపించారు...రాత్రి సమయంలో రోడ్లపై గుంతలల్లో నిలిచిఉన్న నీళ్లతో గుంతలు కనపడక ప్రజలకు ప్రమాదాలు జరిగే అవకాశాలు ఉన్నాయని,అందువల్ల ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని, సంగీత అన్నారు.ఎప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి రోడ్ల మరమ్మత్తులు చేపట్టాలని వారు కోరారు...

# పంచాయతీ సెక్రెటరీ మరియు కారోబార్లతో సమీక్ష సమావేశం నిర్వహించిన ఎంపీడీవో



**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు సోమవారం నాడు భీంగల్ మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో సీజనల్ వ్యాధులపై, వన మహోత్సవం మరియు ఇందిరమ్మ ఇండ్ల పై పంచాయతీ కార్యదర్శులు కారోబార్ లు %ఖీూ% లతో ఎంపీడీఓ గంగుల సంతోష్ కుమార్ చే సమీక్ష సమావేశం నిర్వహణ.. ఎంపీడీవో మాట్లాడుతూ గ్రామాల్లో అంటురోగ నివారణ సీజన వ్యాధుల ప్రబలకుండా సిబ్బంది ఎప్పటికప్పుడు పారిశుద్ధ పనులు చేపట్టాలని నీరు నిలువ ఉండకుండా చర్య తీసుకోవాలి అదేవిధంగా ప్రతి శుక్రవారం డ్రైడే ఫ్రైడే ప్రోగ్రాం నిర్వహించాలని చెప్పడం జరిగింది అదేవిధంగా వన మహోత్సవం కొరకు స్థలాలు గుర్తించి గుంతలు తీసే పనులు ప్రారంభించాలని చెప్పడం జరిగింది.. ఇందిరమ్మ ఇండ్లు త్వరితిగతిన ప్రారంభం అయ్యే విధంగా చూడాలని ఇండ్ల నిర్మాణం వేగవంతం చేయాలనీ నిర్మాణం పనులు ఆగకుండా గ్రామాల్లో పంచాయతీ సెక్రెటరీ చూసుకోవాలని పని ఆగినట్లయితే ఎంపీడీవోకి తెలియపరచాలని చెప్పారు ఇసుక విషయానికొస్తే ఇంద్రమ్మ ఇండ్లకు ప్రభుత్వం డబ్బులు చెల్లించకుండా సరఫరా చేస్తుందని ఎంపీడీవో చెప్పారు ఈ కార్యక్రమంలోాజూశీ నర్సయ్యూూ ూూ లు ఖీూ లు అధికారులు కారోబారు లు పాల్గొన్నారు

# గోగికర్ నారాయణ సేవలు మర్చిపోలేనివి

-ఘనంగా సన్మానించిన చిన్ననాటి స్నేహితులు..

-ఎంపీడీవో బ్రహ్మానందం..



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, విద్యార్థులు చదువుకొని నిష్ణాతులు కావాలనే తపనతో గోగికర్ నారాయణ విద్య రంగానికి చేసిన సేవలు మర్చిపోలేనివని ఎంపీడీవో బ్రహ్మానందం అన్నారు. ఆర్మూర్ మండలం సుర్బిర్యాల్ జిల్లా పరిషత్ పాఠశాలలో సోమవారం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నారాయణ పదవి విరమణ సన్మాన కార్యక్రమం జరిగింది. ముఖ్యఅతిథిగా పాల్గొని ఆయన మాట్లాడుతూ చిన్ననాటి నుండి నారాయణ చదువులో చురుకుగా ఉండేవాడని చెప్పారు. నాయకత్వ లక్షణాలు, అందరిలో కలిసిపోయే మనస్తత్వం ఉందన్నారు. అప్పటి గురువులు మాడవేడి నారాయణ, చక్రధర్ స్వామీల చదువు తమను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దిందన్నారు. ఉపాధ్యాయ వృత్తి స్వీకరించిన తర్వాత ప్రభుత్వ పాఠశాలల్లోని అనేకమంది విద్యార్థులకు విద్య నేర్పించి నిష్ణాతులుగా తీర్చిదిద్దారన్నారు. విద్య రంగానికి ఆయన చేసిన సేవలు మర్చిపోలేనివని ప్రశంసించారు. అనంతరం రాష్ట్రపతి అవార్డు గ్రహీత మాడవేడి నారాయణ, రిటైర్డ్ ప్రధానోపాధ్యాయులు చక్రధర్ స్వామి మాట్లాడుతూ తాము చదువు చెప్పిన విద్యార్థి ఉపాధ్యాయ వృత్తి స్వీకరించి ఎందరో విద్యార్థులను ఉన్నత వ్యక్తులుగా తీర్చిదిద్దడం హర్షించదగ్గ విషయం అన్నారు. విద్యార్థులు ప్రదర్శించిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం ప్రధానోపాధ్యాయులు, పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు, వివిధ పాఠశాల నుంచి వచ్చిన ఉపాధ్యాయులు, చిన్ననాటి స్నేహితులు నారాయణ దంపతులకు పూలమాలలు, శాలువా, మెమొంటోలతో ఘనంగా సన్మానం చేశారు.

# ఎఫ్టిఎల్ లో ఆక్రమ నిర్మాణాలను పరిశీలించిన అధికారులు

-ఎన్ ఫోర్స్ మెంట్ టీంకు అప్పగించనున్న అధికారులు



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, పట్టణం కోటార్మూర్ ఎర్రకుంట పెద్ద చెరువు ఎఫ్ టి ఎల్ లో ఆక్రమణలను ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ డిఈ కృష్ణమూర్తి, తహసిల్దార్ సత్యనారాయణ సోమవారం పరిశీలించారు. ఈ నీటిపారుదల శాఖకు చెందిన పెద్ద చెరువు 47 ఎకరాల విస్తీర్ణంలో ఉంది. చెరువు చుట్టుపక్కల భూముల విలువలు పెరిగిపోవడంతో ఎఫ్ టి ఎల్ ను ఆక్రమించి కొందరు నిర్మాణాలు చేపట్టారు. చెరువు స్థలం ఆక్రమణకు గురైనట్లు మత్స్యకారులతో పాటు గ్రామస్తులు కొందరు కలెక్టర్ తో పాటు రాష్ట్ర నీటిపారుదల శాఖ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుల మేరకు నీటిపారుదల, రెవెన్యూ, మున్సిపల్ అధికారులు సంయుక్త సర్వే చేసి చెరువు స్థలాన్ని గుర్తించి హద్దులు పాతారు. హద్దులు పెట్టిన ఎఫ్ టిఎల్ లో ఆక్రమణలు ఉంటే తొలగించాలని ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు నీటిపారుదల శాఖ డిఈ కృష్ణమూర్తి, తహసిల్దార్ సత్యనారాయణ వెళ్లి చెరువులో ఉన్న నిర్మాణాలను పరిశీలించారు. ఈ కట్టడాలను తొలగించడానికి ఎన్ ఫోర్స్ మెంట్ కన్వీనర్ అయిన మున్సిపల్ కమిషనర్ కు అప్పగిస్తామన్నారు. ఈ కమిటీ సమావేశమై చెరువులోని ఎఫ్ టి ఎల్ లో ఉన్న కట్టడాలను తొలగిస్తారన్నారు. వీరి వెంట మండల రెవెన్యూ సర్వేయర్ రత్నాకర్, ఆర్ ఐ దశరథ్, నీటిపారుదల శాఖ జేఈ నాగరాజు ఉన్నారు.

# కాంగ్రెస్ నుండి బిఆర్ఎస్ లోకి జంప్ జలని...




**శేరిలింగంపల్లి, జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి కాంగ్రెస్ పార్టీని నమ్ముకొని, అహర్నిశలు కష్టపడి పనిచేసిన నాయకులకు తగిన న్యాయం జరగకపోవడంతో, తెలంగాణ వ్యాప్తంగా కాంగ్రెస్ ఖాళీ అవుతున్న విషయం విదితమే, ఈ నేపథ్యంలో తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీతోనే భవిష్యత్ ఉందని, కేసీఆర్, కేటీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ ఉన్నత స్థాయిలో నిలుస్తుందని బలంగా నమ్ముతూ, సోమవారం సీనియర్ నాయకులు సాయి నందన్ ముదిరాజ్ ఆధ్వర్యంలో గ్రేటర్ హైదరాబాద్ బిఆర్ఎస్ యూత్ మాజీ వైస్ ప్రెసిడెంట్ మారబోయిన రవి యాదవ్ సమక్షంలోపాపి రెడ్డి కాలనీ నుండి దాదాపు 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మారబోయిన రవి యాదవ్ వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా స్వగతం తెలిపారు. రవి యాదవ్ మాట్లాడుతూ గత పదేళ్ల కెసిఆర్ చేసిన అభివృద్ధిని చూసి కాంగ్రెస్ కార్యకర్తలు తమ నాయకుడు ఎలాంటి అభివృద్ధి చేయడం లేదని వారంతా బిఆర్ఎస్ లో చేరారు. దళిత బంధు, కళ్యాణలక్ష్మి, రుణమాఫీ, 420 పార్టీ కాంగ్రెస్ పార్టీ మాటలు చెప్పడం తో తప్ప పని చేయడానికి రాదు. నిన్న గచ్చిబౌలి ఔటర్ రింగ్ రోడ్ జంక్షన్ లో నూతనంగా ప్రారంభించిన పిజెఆర్ ఫ్లైఓవర్ మన బిఆర్ఎస్ పార్టీ అయామ్ లోనే 80% పనులు పూర్తి చేసుకున్నమన్నారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కే. ఎన్ రాములు, డాక్టర్ రవి కుమార్, ప్రభాకర్ గౌడ్, స్వామినాథ్, గడ్డం శ్రీనివాస్ , కొండకల్ శ్రీనివాస్, వెంకటరెడ్డి, గంగాధర్ గౌడ్, శ్రీకాంత్ యాదవ్, శంకర్, అనిత, పవన్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో 28 ఫిర్యాదులు స్వీకరించిన కమిషనర్ సాయి చైతన్య

-పోలీస్ కమిషనర్ కార్యాలయంలో

-ఫిర్యాదుదారుల సమస్యలను చట్ట ప్రకారం పరిశీలించాలని తోటి అధికారులకు ఆదేశం




**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, నిజామాబాద్ జిల్లా పోలీస్ కమిషనర్ కార్యాలయంలో కమిషనర్ సాయి చైతన్య సోమవారం ప్రజావాణి కార్యక్రమాన్ని నిర్వహించి ఫిర్యాదు దారుల నుండి 28 అర్జీలను స్వీకరించి వాటిని తక్షణమే పరిష్కారం కోసం సంబంధిత పోలీస్ పోలీస్ స్టేషన్లో సిఐ,ఎస్ఐలకు ఫోనులో మాట్లాడి సమస్యల స్థితిని, పరిష్కారానికి పలు సూచనలు చేశారు. ప్రజలు నిర్భయంగా మూడో వ్యక్తి ప్రమేయం, పైరవీలు లేకుండా స్వచ్ఛందంగా పోలీసు సేవలను వినియోగించుకుంటూ వారి వారి సమస్యలను చట్ట ప్రకారం పరిష్కరించుకునేలా, పోలీసులు ప్రజలకు మరింత దగ్గర అయ్యేలా, శాంతి భద్రతలు పరిరక్షిస్తూ ముందుకు సాగడమే లక్ష్యంగా జిల్లా పోలీస్ శాఖ పనిచేస్తుందని కమిషనర్ సాయి చైతన్య తెలిపారు. ప్రజా సమస్యల పై ఫిర్యాదులు నేరుగా స్వీకరిస్తూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమం ద్వారా సమస్యలు పరిష్కరిస్తున్నామని అన్నారు.

# కోటార్మూర్ నూతన గ్రామ అభివృద్ధి కమిటీ ఎన్నిక

-అధ్యక్షునిగా మెరుగు మహేందర్ గౌడ్

-ఉపాధ్యక్షునిగా బరుకుంట చిన్న రాజన్న

-కోశాధికారిగా తొగర్ల రవి

-ప్రధాన కార్యదర్శిగా మామిడి లూకా రెడ్డి



**నిజామాబాద్ జిల్లా ప్రతినిధి మనోహర్ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** ఆర్మూర్, మున్సిపల్ పరిధిలోని కోటార్మూర్ 2025-26 కు సంబంధించి సోమవారం నూతన గ్రామ అభివృద్ధి కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షునిగా మెరుగు మహేందర్ గౌడ్, ఉపాధ్యక్షునిగా బరుకుంట చిన్న రాజన్న, కోశాధికారిగా తొగర్ల రవి, ప్రధాన కార్యదర్శిగా మామిడి లూకా రెడ్డి, జాయింట్ సెక్రటరీగా చౌడ కిషన్, అడ్వైజర్ గా దొంగమంటి శ్రీకాంత్, సభ్యులుగా గంగారాం, గోరింటాకు నరేష్ గౌడ్, డి సి రాములు, కనక గంగా మోహన్, చాకలి రాములు, శాల ప్రసాద్, మునిపల్లి నరసయ్యలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం నూతన కార్యవర్గ సభ్యులు మాట్లాడుతూ మా మీద నమ్మకంతో మా అందరిని ఏకగ్రీవంగా ఎన్నుకున్న గ్రామస్తులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోటార్మూర్ గ్రామానికి సంబంధించిన అన్ని కులాల సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## భీంగల్ మండల కేంద్రంలో ఈరోజు బదిలీపై వచ్చిన ఎస్ఐ సందీప్





**నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** భీంగల్ పోలీస్ టౌన్ కి నూతన ఎస్ఐ గా వచ్చిన సందీప్ ఈరోజు బాధ్యత స్వీకరించడం జరిగింది భీంగల్ లో విధులు నిర్వహించిన ఎస్ ఐ జి మహేష్ నిజామాబాద్ ఏ ఆర్ కి బదిలీ అయ్యారు నూతన ఎస్ఐగా ఏ ఆర్ నుంచి భీంగల్ బదిలీ అయ్యారని భీంగల్ సి ఐ చెప్పారు కొత్తగా వచ్చిన ఎస్ ఐ సందీప్ గారికి అఖండ భూమి దినపత్రిక అభినందనలు తెలియచేస్తుంది నూతన ఎస్ఐ బాధ్యత స్వీకరించిన తర్వాత భీంగల్ సిఐ గారితో మర్యాదపురంగా కలవడం జరిగింది నూతన ఎస్ ఐ కి భీంగల్ పోలీస్ శాఖ సిబ్బంది ఘన స్వాగతం పలికారు

## సరికొత్త మలుపు తిరగనున్న బిజెపి వ్యవహారం...

**ఆలేరు జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** బిజెపి తెలంగాణ రాష్ట్రంలో బాగా వేయడానికి తనకు కలిసి వచ్చిన ప్రతి అంశాన్ని ఆసరా చేసుకుని ముందుకు సాగేందుకు కేంద్ర నాయకత్వం వేస్తున్న ఎత్తుగడలకు తెలంగాణ రాష్ట్రంలో ఎదురు దెబ్బ తగిలింది. బిజెపి రాష్ట్ర నూతన అధ్యక్షునిగా రామచంద్రరావు ను ప్రకటించగానే సీనియర్ ఎమ్మెల్యే రాజాసింగ్ పలు ఆరోపణలు చేస్తూ తన ప్రాథమిక సభ్యత్వానికి రాజీనామా చేశారు. తాను రాష్ట్ర అధ్యక్ష పదవి కోసం నామినేషన్ వేసేందుకు రాష్ట్ర కార్యాలయానికి వెళ్ళగా తనను అడ్డుకుంటూ, బలహీన నాయకుడిని రాష్ట్ర అధ్యక్షుడిగా ప్రకటించారని ఆరోపించారు....

## ఇందిరమ్మ లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేస్తున్న వారిపై చర్యల కోసం బిఆర్ఎస్ డిమాండ్







**భువనగిరి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రంలోని భువనగిరి మున్సిపాలిటీ పరిధిలోని 35వ వార్డులో ఇందిరమ్మ కమిటీ పేరుతో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల నుండి డబ్బులు డిమాండ్ చేస్తూ, తమకు నచ్చిన వారికి ఇందిరమ్మ ఇండ్లను కేటాయిస్తున్నారని ఆరోపిస్తూ సోమవారం నాడు పట్టణ కేంద్రంలోని ప్రిన్స్ చౌరస్తాలో ఆందోళన కార్యక్రమం నిర్వహించారు, అనంతరం ప్రభుత్వ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ రేషన్ కార్డులు ఇప్పిస్తామని లబ్ధిదారుల నుండి డబ్బులు వసూలు చేసి మూడు, నాలుగు రోజులు అవుతున్న నేటి వరకు భువనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి స్పందించకపోవడాన్ని వారు తప్పుపట్టారు. తక్కువ ధరకు సలాకు, ఉచిత ఇసుకను ఇస్తామని మంత్రులు తెలిపితే భువనగిరిలో మాత్రం ఇందిరమ్మ ఇండ్లు మొదలైన నాటి నుండి ఎక్కడ కూడా లబ్ధిదారులకు అందడం లేదని ఆరోపించారు. అనంతరం వివిధ డిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్కు అందజేశారు. సానుకూలంగా స్పందించిన ఆయన ప్రభుత్వం దృష్టికి వెళ్లి తగు న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు....

## పోలీస్ అమరులకు ఏపీఎం ధనరాజ్ ఆధ్వర్యంలో మహిళా సమాఖ్య సభ్యుల నివాళులు.



**ఆలమూరు,జూన్ 30(అఖండ భూమి న్యూస్):** విధి నిర్వహణలో మృతి చెందిన అమరవీరులు ఎస్ఐ అశోక్ కి, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ లకి ఏపిఎం ధనరాజ్ అధ్యక్షతన ఆలమూరు పోలీస్ స్టేషన్ లో మండల మహిళా సమాఖ్య సభ్యులు నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో మండల మహిళా సమాఖ్య ప్రెసిడెంట్ కొత్తపల్లి ధనలక్ష్మి,కోశాధికారి ఎర్రంశెట్టి చంద్రకళ,ఎం నవీన్,కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆలమూరు ఎస్సై అశోక్ కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పిన ఎమ్మెల్యే బండారు



**ఆలమూరు,జూన్ 30(అఖండ భూమి న్యూస్):** విధి నిర్వహణలో భాగంగా గంజాయి కేసుకి సంబంధించి నిందితుల కోసం హైదరాబాదు వెళుచున్నప్పుడు కోదాడ పట్టణం వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో ఆలమూరు ఎస్సై అశోక్, కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ లు మృతి చెందడం ఎంతో బాధాకరమని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు అన్నారు. ఎస్సై అశోక్ సొంతూరైన పశ్చిమ గోదావరి జిల్లా నరసాపురం వెళ్లి ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అశోక్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు.మంచి ప్రతిభ గల పోలీసు ఆఫీసర్ ని కోల్పోవడం బాధాకరమని,పోలీస్ శాఖలో వారు చేసిన సేవలను కొనియాడారు.వారి కుటుంబసభ్యులకు ధైర్యం చెప్పారు.ఎమ్మెల్యే బండారు వెంట ఆలమూరు మండలానికి చెందిన టిడిపి నాయకులు ఉన్నారు.

## పదవీ విరమణ చేసిన పారిశుధ్య కార్మికులకు ఘనంగా సత్కరించిన మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు



**చిలకలూరిపేట జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘం 1వ డివిజన్ పరిధిలో పారిశుధ్య కార్మికులు గా పని చేస్తూ పదవీ విరమణ పొందిన పారిశుధ్య కార్మికులు, ఏ,నరసమ్మ.ఏక శిరి వరలక్ష్మీ,లకు ఒకటవ డివిజన్ శానిటరీ ఇనస్పెక్టర్ చేరెడ్డి రమణ రావు ఆధ్వర్యంలో వీడ్కోలు సభను ఘనంగా నిర్వహించారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ పీ. శ్రీ హరిబాబు.ముఖ్య అతిథిగా హాజరై పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సత్కరించి పీఎఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పదవి విరమణ పొందిన సహచర ఉద్యోగులు వారి పదవి కాలంలో ఎంతో అత్యుత్త సేవలు అందించారని కొనియాడారు.. వీరు ఉద్యోగ విరమణ అనంతరం కూడా మంచి ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో ఉండాలని దేవుడ్ని ప్రార్దిస్తున్నట్లు తెలిపారు. పదవి విరమణ చేసిన వీరిని బాధ్యతతో చూసుకోవాలని కుటుంబ సభ్యులకు సూచించారు.. ఈ కార్యక్రమంలో డివిజన్2 శానిటరీ ఇనస్పెక్టర్ సునీత. శానిటేషన్ మేస్త్రీలు సెక్రటరీ లు. సిబ్బంది తో పాటు, ఎఐటియుసి. సిపిఐ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# రసాయన పరిశ్రమలో జరిగిన పేలుడులో మరణించిన కార్మికులకు సంతాపం తెలిపిన ఎంపీ, ఎమ్మెల్యేలు

**ఆలేరు జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** పాషా మైలారం లోని రసాయన పరిశ్రమలో జరిగిన ప్రమాదంలో కార్మికులు మరణించడం పట్ల భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు విచారం వ్యక్తం చేశారు. మృతి చెందిన వారికి వారు ప్రగాఢ సంతాపం ప్రకటించి, వారు త్వరగా కోలుకోవాలని భగవంతుని ప్రార్థించారు. ఆదివారం నాడు పసుపు బోర్డు ప్రారంభం కోసం కేంద్ర హోమం శాఖ మంత్రి అమిత్ షా వచ్చారని తెలిపారు. గతంలో వర్చువల్ పసుపు బోర్డు ప్రారంభించిన విషయాన్ని గుర్తు చేశారు. నేడు బిజెపి అధ్యక్షుని నియమించారని అన్నారు. పసుపు బోర్డు పేరుతో తెలంగాణలో బిజెపి పార్టీ చేసిన రాజకీయాల్లోనూ ప్రజలు చూస్తున్నారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో దోచుకోలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రంలో దోచుకోవడానికి ఏమీ లేదని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఏమైనా నిధులు ఇస్తే రాష్ట్ర ప్రభుత్వం ప్రజా సంక్షేమానికి ఉపయోగిస్తుందని చెప్పారు. అమిత్ షా తప్పుడు సంకేతాలు చేయడం మానుకోవాలని హితువు పలికా. తెలంగాణ రాష్ట్రానికి అమిత్ షా ఎందుకు వచ్చారో తెలియదని తెలిపారు. అమిత్ షా రాజకీయం కోసం తప్ప రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం కోసం రాలేదని స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్రం నుండి బిజెపి పార్టీ ఎంపీ సీట్ల




బిఆర్ఎస్ పార్టీ సహకరించిన విషయాన్ని యావత్ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు తెలుసునని అన్నారు. రానున్న రోజులలో బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పరస్పర సహకారంతో ముందుకు వెళ్ళనున్నారని జోష్యం చెప్పారు. హైదరాబాదులో మెట్రోకు పునాదులు వేసింది నాటి కాంగ్రెస్ ప్రభుత్వం అని గుర్తు చేశారు. కిషన్ రెడ్డి తెలంగాణ, హైదరాబాద్ సమస్యల పరిష్కార విషయంలో నోరు విప్పకుండా రాష్ట్రానికి అన్యాయం చేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్ నగర ప్రజలకు కిషన్ రెడ్డి కేంద్ర మంత్రిగా ఉండి చేసిందేమీ లేదని అన్నారు. విభజన హామీలను నెరవేర్చడంలో కేంద్ర ప్రభుత్వం ఘోరంగా వైఫల్యం చెందిందని చెప్పారు. హైదరాబాద్ మెట్రో కోసం అయిదారు సార్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఢిల్లీకి వెళ్లిన విషయాన్ని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రజలు కట్టిన పన్నులలో రాష్ట్ర వాటా వెనక్కి రావడంలేదని తెలిపారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం తన ప్రయత్నం తాను చేస్తున్నారని చెప్పారు. కిషన్ రెడ్డి కూడా కేంద్ర మంత్రిగా ఉండి రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేయాలని కోరారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు పరస్పరం సహకరించుకుంటూ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసేందుకు చీకటి ఒప్పందాలు కుదుర్చుకున్నాయని అన్నారు. బిజెపి, బిఆర్ఎస్ పార్టీలు తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకువచ్చేందుకు సహకరించాలని కోరారు. లేకుంటే తెలంగాణ ప్రజల ఆగ్రహానికి గురికాక తప్పదని హెచ్చరించారు....

# దివ్యాంగులకు ఉపకరణాలు పంపిణీ చేసిన ఎమ్మెల్యే బండారు సత్యానందరావు



**ఆలమూరు,జూన్ 30(అఖండ భూమి న్యూస్):** దివ్యాంగులు అన్ని రంగాల్లో ముందడుగు వేయడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు చేదోడు అందిస్తున్నాయని కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు వ్యాఖ్యానించారు. రావులపాలెం ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో సోమవారం ఆర్టిఫిషియల్ లింబ్స్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా, అలింకో ద్వారా ఏర్పాటుచేసిన కృత్రిమ ఉపకణాలు ఎమ్మెల్యే బండారు సత్యానందరావు, కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ చేతుల మీదుగా దివ్యాంగులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బండారు మాట్లాడుతూ నియోజకవర్గ పరిధిలో 436 మంది దివ్యాంగులకు సుమారు రూ.68 లక్షలతో 630 కృత్రిమ ఉపకరణాలను అందజేసినట్లు తెలిపారు. ప్రభుత్వ రంగ సంస్థ అలింకో భారత ప్రభుత్వంలోని సామాజిక న్యాయం, సాధికారత మంత్రిత్వ శాఖలోని దివ్యాంగుల సాధికారత సంక్షేమం కోసం పనిచేస్తుందన్నారు. కృత్రిమ అవయవాలు ఉపకరణాలు వాటి భాగాల లభ్యత, వినియోగం, సరఫరా పంపిణీని ప్రోత్సహిస్తుందన్నారు. ఆర్థోపెడిక్, దృష్టి, వినికిడి లోపం, మేధో వైకల్యం గల వికలాంగుల ఆరోగ్య సంరక్షణ కొరకు పరికరాలు వ్యక్తిగత రక్షణ కిట్లు ఉచితంగా అందిస్తుందన్నారు.వికలాంగుల రక్షణతో పాటు ఆసుపత్రులు, ఇతర సంక్షేమ సంస్థలకు చేయూతనందిస్తుందన్నారు. పిల్లలు, మహిళలు, వృద్ధులు వికలాంగులకు తగిన శిక్షణ ఇస్తుందని, గత ఏడాది నవంబర్ లో అలింకో సంస్థ వికలాంగులకు వైద్య పరీక్షలు నిర్వహించి దివ్యాంగుల్లో లోపాలను శాస్త్రీయపరంగా గుర్తించి అర్హులైన వారికి కృత్రిమ అవయవాలు పంపిణీకి చర్యలు చేపట్టిందన్నారు. కృత్రిమ అవయవాల పంపిణీకై జిల్లాకు రూ.4 కోట్లు సంస్థ కేటాయించిందని తెలిపారు. ఇందులో కొత్తపేట నియోజకవర్గానికి రూ.68 లక్షలు (రూ.68,21,953) వెచ్చించినట్లు వివరించారు. బ్యాటరీ ఆపరేటర్ మోటార్ సైకిల్లు 101, ట్రై సైకిళ్లు 59, వీల్ చైర్లు 69, నడక కర్రలు 65 తో సహా మొత్తం 630 పరికరాలు ఈ కార్యక్రమంలో 417 మంది దివ్యాంగులకు ఉచితంగా అందజేశారు.ఆలమూరు మండలంలోని దివ్యాంగులకు ఎంపీడీవో రాజు అధ్యక్షతన పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలమూరు మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు,ప్రధానకార్యదర్శి సలాది నాగేశ్వరరావు,ఈదల రాంబాబు.,డిసి చైర్మన్ మెర్ల గోపాలం,టిడిపి నాయకులు నాగిరెడ్డి వెంకటరత్నం,వైట్ల శేషుబాబు,కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# నాడు ఐటీ.. నేడు క్వాంటమ్, ఏఐ ముఖ్యమంత్రి ప్రతి ఆలోచనా యువత భవిత.. రాష్ట్రప్రగతి కోసమే : ప్రత్తిపాటి

ఏపీని సరికొత్త ఆవిష్కరణలకు కేంద్రబిందువుగా మార్చడమే చంద్రబాబు లక్ష్యం

రాష్ట్రంలోని నిరుద్యోగులకు ఉపాధి.. ఉద్యోగావకాశాలు కల్పించాలన్నదే లోకేశ్ ఆలోచన

గ్రామీణ ప్రాంత యువత కమ్యూనికేషన్ స్కిల్స్..ఆంగ్లంపై పట్టు సాధించాలి

**చిలకలూరిపేట జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** పెట్టుబడులు.. పరిశ్రమల ఆకర్షణతో రాష్ట్రయువతకు బంగారు భవిష్యత్ ను అందించి, రాష్ట్రాన్ని అన్నిరంగాల్లో అగ్రస్థానంలో నిలపాలన్న లక్ష్యంతోనే ముఖ్యమంత్రి చంద్రబాబు, ఐటీశాఖ మంత్రి నారా లోకేశ్ పనిచేస్తున్నారని మాజీమంత్రి, శాసనసభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు తెలిపారు. రాష్ట్ర యువత సాంకేతిక పరిజ్ఞానం అందిపుచ్చుకోవడంలో ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలవాలన్నదే చంద్రబాబు ఆకాంక్ష అని, ఆ దిశగా యువత తమను తాము మెరికల్లా తీర్చిదిద్దుకోవాలని ప్రత్తిపాటి సూచించారు.పట్టణంలోని మార్గదర్శి డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన జాబ్ మేళాకు ముఖ్యఅతిథిగా హాజరైన ప్రత్తిపాటి... మేళా ప్రారంభించిన అనంతరం యువతను ఉద్దేశించి మాట్లాడారు.



గతంలో ఐటీని అభివృద్ధిచేసిన చంద్రబాబు..

క్వాంటమ్ కేంద్రంగా అమరావతిని తీర్చిదిద్దాలన్న సదాశయం దిశగా ముఖ్యమంత్రి అడుగులు వేస్తున్నారని, గతంలో ఉమ్మడిరాష్ట్రంలో ఐటీరంగాన్ని అభివృద్ధిచేయడంలో చంద్రబాబు కీలకపాత్ర పోషించిన విషయం నేటియువత గ్రహించాలని ప్రత్తిపాటి సూచించారు. అమరావతిని క్వాంటమ్.. ఏ.ఐ రంగాలకు హబ్ గా మార్చాలన్న ముఖ్యమంత్రి ప్రణాళికలన్నీ రాష్ట్ర ప్రగతిలో భాగమేనని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. టీ.సీ.ఎస్, ఐ.బీ.ఎం, ఎల్ %ఆ% టీ సహకారంతో అమరావతిలో అతిపెద్ద క్వాంటమ్ వ్యాలీని సృష్టిస్తున్నారని, దానివల్ల భవిష్యత్ లో ఏపీ యువత క్వాంటమ్ కంప్యూటింగ్ లో ప్రపంచానికే మార్గదర్శిగా నిలుస్తుందని ప్రత్తిపాటి తెలిపారు.

**అదనపు అర్హతలు ఉంటేనే అన్నిరంగాల్లో రాణిస్తారు..**

గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చే యువత కమ్యూనికేషన్ స్కిల్స్, ఆంగ్లంపై పట్టు సాధించాలని ప్రత్తిపాటి సూచించారు. తెలుగువారికి కష్టపడేతత్వం ఎక్కువని, దానికి తోడు నలుగురిలో రాణించాలంటే మంచి స్కిల్స్ తప్పనిసరి అని ప్రత్తిపాటి చెప్పారు. భవిష్యత్ లో ప్రతీది ఐటీతో ముడిపడి ఉంటుందని, ఆ రంగంలో రాణించాలన్నా.. విదేశాల్లో స్థిరపడాలన్నా... ప్రతి ఒక్కరూ చదువుతో పాటు అదనపు అర్హతలు సాధించాలని ప్రత్తిపాటి స్పష్టంచేశారు. జాబ్ మేళాలు నిర్వహించే కంపెనీలు కూడా ప్రతిభగల వారికి అవసరమైన అదనపు నైపుణ్యం అందించి, ఉద్యోగ శిక్షణలో రాటుదేలేలా చేయాలన్నారు. కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ చేబ్రోలు మహేష్, టిడిపి నాయకులు నెల్లూరి సదాశివరావు, షేక్ టీడీపీ కరీముల్లా, జవ్వాజి మధన్ మోహన్, పఠాన్ సమాధ్ ఖాన్, మద్దమాల రవి, బేరింగ్ మౌలాలి, టీడీపీ నాయకులు తదితరులున్నారు.

## పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో అవార్డు గ్రహీత డిఎల్పిఓ రాజు కి ఘన సన్మానం





**ఆలమూరు, జూన్ 30(అఖండ భూమి న్యూస్):** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఆలమూరు మండలం పంచాయతీ కార్యదర్శుల ఆధ్వర్యంలో డిఎల్పిఓ ఏ రాజు కి ఘన సత్కారం.యోగ కార్యక్రమాల నిర్వాహణలో జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,ఆర్డీవో చేతుల మీదుగా ఎంపిడివో బెస్ట్ సర్వీస్ అవార్డు అందుకున్న సందర్భంగా సోమవారం మండల పరిధిలోని పంచాయతీ సెక్రటరీలు ఆలమూరు మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఎంపిడివో ఏ రాజు కి దుశ్శాలువాలు కప్పి పూలమాలలతో ఘనంగా సన్మానించారు.ఈ సందర్భంగా ఎంపిడిఓ రాజు మాట్లాడుతూ అందరి సహకారంతో ఇంతటి గౌరవం దక్కిందని నాతో పాటు మీరు భాగస్వాములైనందు వలనే యోగా కార్యక్రమాల్ని విజయవంతం చేయగలిగామని అందుకు సహకరించిన ప్రతి ఒక్కరికి అభినందనలు తెలియజేస్తున్నానని డిఎల్పిఓ రాజు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బందితో పాటు మండల పరిధిలోని ఆయా గ్రామాల పంచాయితీ కార్యదర్శులు వేణి,దేవి,కృష్ణ,సాయి ప్రసాద్,అశోక్, ప్రకాష్,అయ్యన్న,వెంకట్ రెడ్డి,ఏ దేవి శబరి, వీరమాత,వల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కానిస్టేబుల్ బ్లెసన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే బండారు,రూ.50 వేలు ఆర్థిక సాయం అందజేత



**ఆలమూరు,జూన్ 30(అఖండ భూమి న్యూస్):** ఇటీవల కోదాడ వద్ద జరిగిన రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ బ్లెసన్ జీవన్ కుటుంబ సభ్యులను సోమవారం కొత్తపేట ఎమ్మెల్యే బండారు సత్యానందరావు పరామర్శించారు. మండల కేంద్రం ఆలమూరులో కానిస్టేబుల్ జీవన్ ఇంటికి వెళ్ళి కానిస్టేబుల్ బ్లెసన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఆయన కుటుంబసభ్యులతో కొద్దిసేపు చర్చించారు. కుటుంబానికి రేషన్ కార్డుతో పాటు అవుట్ సైడ్ తదితరుల అంశాలను కుటుంబ సభ్యులు ఎమ్మెల్యే బండారు దృష్టికి తీసుకువచ్చారు. ఈ విషయాలపై స్థానిక తాసిల్దార్ ప్రకాష్ బాబు తో చర్చించి వారికి న్యాయం చేయాలని ఆయన సూచించారు. అనంతరం మీ కుటుంబానికి అండగా ఉంటామని ఆయన హామీ ఇచ్చి రూ.50 వేలు ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో కొత్తపేట డిఎస్పి సుంకర మురళీమోహన్, రావులపాలెం రూరల్ సిఐ విద్యాసాగర్, తాసిల్దార్ ప్రకాష్ బాబు,ఎఎస్ ఐ సూర్యచంద్రరావు,ఆలమూరు మండల టిడిపి అధ్యక్షుడు ఈదల సత్తిబాబు తో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# వన్డే సి.ఎంలా ఒక గంట ఎగ్జిక్యూటివ్ ఇంజనీరుగా పితాని భాస్కరరావు పదోన్నతి,గంటలో పదవీవిరమణ,మాజీ ఎమ్మెల్యే మల్లాడి జిమ్మిక్కులా?

**యానం జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** యానం ప్రజాపనుల శాఖ కార్యాలయంలో అసలేం జరుగుతోంది? ప్రజాపనుల శాఖ కార్యాలయంలో జూనియర్/అసిస్టెంట్ ఇంజనీర్లుగా సుమారు 34 సంవత్సరాలుగా బదిలీలు లేకుండా సంవత్సరాల తరబడి యానంలోనే ఉద్యోగ బాధ్యతలు నిర్వహించడానికికారణాలేమిటి,, మాజీఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు చెప్పు చేతల్లో రాజకీయ మరియు ప్రభుత్వ అధికారులా? ప్రజాపనుల శాఖ కార్యాలయంలో పనిచేసే ఇంజనీర్లు కోట్లు సంపాదించడానికే మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు కాళ్ళదగ్గర పనిచేస్తున్నారా? ప్రజాపనుల శాఖ కార్యాలయం ద్వారా ప్రజలకు రోడ్లు, కాలువలు,మరియు ఇతరపనులకి నాణ్యత లేకపోయినా అధికారులు సంతకాలు పెట్టి,కాంట్రాక్టుదారుని వద్దనుండి జూనియర్- అసిస్టెంట్-ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్లు కోట్లు సంపాదించడానికే మాజీ ఎమ్మెల్యే మల్లాడి అండదండలతో యానంలోనే ఉంటూబదిలీలు లేకుండా ఇంజనీర్లుగా పనిచేస్తున్నారా? మాజీ ఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు చేతిలో ప్రభుత్వ కార్యాలయాల అధికారులు ప్రజలకు సేవకులా? మాజీ ఎమ్మెల్యే మల్లాడికి సేవకులా? ప్రజలు-కట్టే పన్నులు ద్వారా ప్రభుత్వ అధికారులు నెలసరి-జీతం తీసుకుంటూ మల్లాడి కృష్ణారావు చేతులలో కీలుబొమ్మలాగా ఉంటున్నారే తప్ప, ప్రజల కోసం పనిచేయడం లేదని ప్రజలు బహిరంగంగా విమర్శిస్తున్నారు... ప్రభుత్వ కార్యాలయాలలో పనిచేసే అధికారులు ఎవరైనాసరే ప్రతీ 3 సంవత్సరాల కొకసారి బదిలీలు ఉంటాయి,,కానీ యానాం నియోజకవర్గంలో అధికారులను బదిలీలు చేయపోవడానికి కారణాలేమిటి?? గత 25 సంవత్సరాల క్రితం యానం నియోజకవర్గాన్ని ఒక నియంతలా-ఏలి ప్రజలు సంక్షేమాలు చూడని మాజీఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు పుదుచ్చేరి మరియు యానంలో ఉన్న ప్రభుత్వ అధికారులను మరియు రాజకీయ నాయకులను మల్లాడి చెప్పుచేతల్లోకి వచ్చేలా,రాజకీయ నాయకులతో,ప్రభుత్వ అధికారులతో మల్లాడి కృష్ణారావు తప్పులు చేయించి దానిని వీడియో కెమెరాలలో బంధించి, వాళ్లని బ్లాక్మెయిల్ చేస్తూ,మాజీ ఎమ్మెల్యే మల్లాడి ఏదిచెబితే అదిచేస్తూ ఆ- అధికారులతో పాటు మల్లాడి కృష్ణారావు కోట్లకు పడగలేత్తాడని యానం మరియు పరిసర గ్రామాలలో గుసగుసలు వినిపిస్తున్నాయి...వివరాలలోకి వెళితే యానం ప్రజాపనుల శాఖ కార్యాలయంలో మాజీఎమ్మెల్యే మల్లాడి కృష్ణారావు అండదండలతో మల్లాడి కృష్ణారావు ఏదిచెబితే అదిచేస్తూ సుమారు 34 సంవత్సరాలుగా బదిలీలులేకుండా జూనియర్ ఇంజనీర్ గా విధులు నిర్వహించిన పితాని భాస్కరరావు పదవీ-విరమణ రోజునే మధ్యాహ్నం అసిస్టెంట్ ఇంజనీర్ గా ఉత్తర్వులు రావడం,మళ్లీ 30 నిమిషాలలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా ఉత్తర్వులు రావడం వెనుక ఆంతర్యం ఏమిటని వాపోతున్న యానం ప్రజలు.. యానం ప్రజాపనుల శాఖ కార్యాలయంలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీరు విధులలో ఉండగా అతనిని రాజకీయ ఒత్తిళ్లతో మల్లాడి కృష్ణారావు సెలవు పెట్టేలాచేసి,అదే పదవిలో పితాని భాస్కరరావుని కూర్చోబెట్టిన మల్లాడి కృష్ణారావే అని వాపోతున్న ప్రజలు.. పితాని భాస్కరరావు పై గతంలో పుదుచ్చేరి ఉన్నతాధికారులు-విజిలెన్స్ అధికారులకు ప్రజలు ఫిర్యాదులు చేశారని,పితాని భాస్కరరావుని కాపాడే పనిలో మల్లాడి కృష్ణారావు పితాని భాస్కరరావు పై ఎటువంటి కేసులు






లేకుండా పదవి విరమణ రోజునే జూనియర్ ఇంజనీర్ నుండి అసిస్టెంట్ ఇంజనీర్ గా, మళ్లీ గంటలో ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ గా పదవి రావడానికి సాధ్యం లేదని బహిరంగంగా చర్చించుకుంటున్న ప్రజలు-రాజకీయ విశ్లేషకులు...

# ఎం.ఆర్.పి.ధరలకు మించి యానం నియోజకవర్గంలో అధికధరలకు జోరుగా మద్యం అమ్మకాలు మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అధికారులా??




**యానాం జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** వినియోగదారులను దోపిడీ నుండి కాపాడటానికి- వస్తువుల ధరలను నియంత్రించడానికి యం.ఆర్.పి వ్యవస్థను ఏర్పాటు చేసిన ప్రభుత్వం,వినియోగదారుడు ఏవస్తువు కొన్నా యం.ఆర్.పి ధరలకు మించి వస్తువులను, వ్యాపారస్తులు అమ్మడం చట్టరీత్యా నేరం..వినియోగదారుల హక్కులను పరిరక్షించడానికి ప్రభుత్వం కొన్ని నిబంధనలను రూపొందించింది, వీటిలో ఒక వస్తువుపై ముద్రించిన గరిష్ట ధర కంటే ఎక్కువ ధరలకు అమ్మకూడదు.ఒకవేళ ఎవరైనా యం.ఆర్.పి కంటే ఎక్కువ ధరలకు విక్రయిస్తే, వినియోగదారులు సంబంధిత అధికారులకు ఫిర్యాదు చేయవచ్చు.ఈ ప్రభుత్వ ఉత్తర్వులను గాలిలో కలిపేస్తున్న యానం ఎక్సైజ్ శాఖ అధికారులు.. వివరాలలోకి వెళితే యానం నియోజకవర్గం లో ఉన్న మద్యం వ్యాపారులు మద్యం బాటిల్ పై ఉన్న ఎం.ఆర్.పి ధరలకు మించి అధికధరలకు వినియోగదారులకు అమ్ముతున్నారని మరియు ఎం.ఆర్.పి ధరలపట్టిక ఏ-మద్యం దుకాణము ముందు లేదని, వినియోగదారుడు కొన్నమద్యానికి బిల్లు అడగగా బిల్లుఇచ్చేది లేదని,మద్యం-బాటిళ్లకు ప్రభుత్వం రేట్లు పెంచాయని,మద్యం సీసాలపై ఎం.ఆర్.పి రేట్లుఉన్నా,ప్రభుత్వం రేట్లు పెంచాయికాబట్టి మేము అధికధరలకు విక్రయిస్తామని,మద్యం దుకాణదారులు వినియోగదారులకు చెబుతున్నారని,ఈ విషయంపై పలువురు యానం ఎక్సైజ్ ఇన్స్పెక్టర్ రెవిన్యూ ఆర్.జ్యోతి వెంకటేశ్వరరావుకు ఫిర్యాదు చేయగా మీ-ఫిర్యాదు పై మేము చర్యలు తీసుకుంటామని చెప్పారని,అయితే ఫిర్యాదు చేసి సుమారు నెలరోజులు కావస్తున్నా మద్యం దుకాణదారులపై చర్యలు తీసుకుపోవడానికి కారణం ఏమిటని? అధిక మొత్తంలో ఎక్సైజ్ అధికారులకు ముడుపులు అందుతున్నాయా?? ప్రజాసమస్యపై ప్రజలు ఫిర్యాదుచేస్తే ఎక్సైజ్ అధికారులు స్పందించరా?మా మామూళ్లు మాకువస్తే చాలు,ప్రజలు సమస్యలు మాకు పట్టవు అన్నట్టుగా ఎక్సైజ్ అధికారులు వ్యవహరిస్తున్నారా? ఎం.ఆర్.పి ధరల కన్నా దుకాణదారులు- వినియోగదారులకు ఎక్కువ అమ్మితే వినియోగదారుల హక్కుల ఉల్లంఘనగా పరిగణించాలని, వినియోగదారుల రక్షణ చట్టాల ప్రకారం, ఇలాంటి చర్యలకు పాల్పడిన వారిపై జరిమానా,లైసెన్స్ రద్దు ఇతర చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఈ అధికారులకు తెలియదా??అని వాపోతున్న ప్రజలు..ఏది ఏమైనా మద్యం వ్యాపారులు వినియోగదారులకు ఎం..ఆర్.పి ధరలకు విక్రయించేలా,ఎం.ఆర్. పి.ధరలపట్టిక పెట్టేలా, కొన్న మద్యానికి బిల్లు అడిగితే ఇచ్చేలా, ఎక్సైజ్ అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు ప్రజలు- మందుబాబులు(టాక్స్ పేయర్స్)తెలిపారు.

# ప్రత్తిపాటి సారథ్యంలో పట్టణ సమగ్ర అభివృద్ధికి ప్రణాళికలు మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని








సాదా సీదాగా ముగిసిన మున్సిపల్ సాధారణ సమావేశం..

పట్టణంలో రోడ్ల మరమ్మతులు ,ప్యాచ్ వర్కులు చేపట్టండి...విజ్ఞప్తి చేసిన కౌన్సిలర్లు





**చిలకలూరిపేట జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలోనీ మైలవరపు గుండయ్య కౌన్సిల్ సమావేశ మందిరంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫానీ అధ్యక్షతన జరిగిన మున్సిపల్ సాధారణ సమావేశంలో ఎజెండాలోని 37 అంశాలను కౌన్సిల్ సభ్యులు చర్చించిన అనంతరం ఆమోదం తెలిపారు. సమస్యలు పరిష్కరించాలని కోరిన అధికార, ప్రతిపక్ష సభ్యులు తమ వార్డుల పరిధిలోని అభివృద్ధి పనులు చేయాలని,సమస్యలను పరిష్కరించాలని అధికార ,ప్రతిపక్ష సభ్యులు సమావేశంలో అధికారుల దృష్టికి పలు సమస్యలను తీసుకువచ్చారు , ప్రధానంగా డ్రైన్లు, రోడ్లు నిర్మాణం వంటి సమస్యలు దీర్ఘకాలంగా చెప్తున్నామని వాటిని పరిష్కరించాలని. టీడీపీ కౌన్సిలర్లు కూనల ప్రమీల. చెవిటి గంటి పార్వతి. కొత్త కుమారి. జంగా సుజాత,వైసీపీ కౌన్సిలర్లు కోట నాయక్, శ్రీ లక్ష్మీ లు కోరారు,వైస్ చైర్మన్ వలేటి వెంకటేశ్వరావు మాట్లాడుతూ పట్టణం నుండి వస్తున్న మురుగునీరు మా పంట పొలాలను కలుషితం చేస్తున్నాయి వాటినో నక్కవాగులోకి వెళ్ళే విధముగా కచ్చా కాల్వల్లోని పూడికలు తీయాలని, వీలైనంత త్వరగా డ్రైనేజీ నిర్మాణం చేపట్టాలని అధికారులను కోరారు..వైసీపీ కౌన్సిలర్ కోట నాయక్ మాట్లాడుతూ ఎమ్మెల్యే ప్రత్తిపాటి పుల్లారావు సారు వార్డుకి 5,10 లక్షల రూపాయలు అభివృద్ధి పనులు చేసుకోమని తెలిపి ఉన్నారు వాటి సంగతి ఏమిటి అని అధికారులను ప్రశ్నించారు.పదో వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి మాట్లాడుతూ అమృత్ పథకం పరిస్థితి ఏమిటి, కళామందిర్ సెంటర్ లో ఉన్న షాపింగ్ కాంప్లెక్సు రూముల పరిస్థితి ఏమిటి అని అధికారులను సూటిగా ప్రశ్నించారు.పట్టణంలో త్రాగునీరు అందించే ఫైప్ లైన్ లికేజ్ లు మరమ్మతులు చేస్తున్న, పట్టణంలో విచ్చలవిడిగా త్రాగునీరు లీకులు ద్వారా వృధాగా మురికి కాల్వలో పోతున్నాయని అధికారులు దృష్టి కి తీసుకువచ్చారు.ఈ విషయం పై మున్సిపల్ డీ ఈ అబ్దుల్ రహీం సమాధానం ఇచ్చారు. అమృత్ పథకానికి సంబంధించి పైప్ లైన్లకు ఇంటర్ కనెక్షన్లు ఏర్పాటు చేయటంతో కొన్నిచోట్ల పైప్ లైన్లకు లీకూలు ఏర్పడుతున్నాయని వాటిని వెంటనే మరమ్మతులు చేపడుతున్నామని. నీరు వృధా కాకుండా లీకులు మరమ్మతులు చేసే బాధ్యత తీసుకుంటామని ఆయన తెలిపారు.పట్టణం లో త్రాగునీరు అందని ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీరు అందించాలని బేరింగ్ మౌలాలి అధికారులను కోరారు. అదే విధముగా అసిస్ట్ సంస్థ ద్వారా పట్టణంలో చేతి పంపులు వేయడం సంతోషం మని కౌన్సిలర్ లు హర్షం వ్యక్తం చేశారు.

**పట్టణంలో రోడ్లు మరమ్మతులు ,ప్యాచ్ వర్కులు చేపట్టండి...**

పట్టణంలో ప్రధాన రహదారులు అన్ని గుంటలు ఏర్పడి ద్విచక్ర వాహనదారులు ప్రమాదాలకు గురవుతున్నారని , ముఖ్యంగా పాఠశాలలకు వెళ్లే పిల్లలు ప్రమాదాల గుర్రై గాయాల పాలవుతున్నారని కావున రహదారుల్లో ఏర్పడిన గుంటల్లో మరమ్మత్తులు చేయాలని అదేవిధముగా పైపు లైన్ మరమ్మతులు చేపట్టిన ప్రాంతాల్లో సైతం రోడ్లు ప్యాచ్ వర్కులు చేపట్టండి అని కౌన్సిలర్లు అధికారులకు విజ్ఞప్తి చేశారు.ముఖ్యంగా చౌత్ర సెంటర్ నుండి విజయ బ్యాంక్ వరకు ప్యాచ్ వర్కులు చేయాలని, వర్షా కాలం లో ఇబ్బందులు లేకుండా చూడాలని కౌన్సిలర్ ప్రమీల కోరారు.ఈ విషయం పై కమిషనర్ శ్రీహరి బాబు సమాధాన మిచ్చారు.ప్యాచ్ వర్కులు రెండు రోజుల లో చేయిస్తామని ఆయన తెలిపారు.కొండ్రుపాడులో రోడ్డు లేక ఇబ్బందులు పడుతున్నామని ,ఆరు నెలలనుంచి అడుగుతున్నా ఇంత వరకు చేయలేదని, వీధి దీపాలు వెలగడం లేదని ఆ వార్డు కౌన్సిలర్ జాంగా సుజాత సభ దృష్టి కి తీసుకువచ్చారు. ఈ విషయల పై డి ఈ అబ్దుల్ రహీం సమాధాన మిచ్చారు.రోడ్డు నిర్మాణానికి ప్రతిపాదన లు సిద్ధం చేశామని తెలిపారు. విధి దీపాలు మరమ్మతులు చేయిస్తామని అవసరమైన చోట కొత్తవి ఏర్పాటు చేస్తామని అని అన్నారు.తూర్పు దళిత వాడ లో కుక్కలు ఎక్కువగా ఉన్నాయని వాటిని పట్టు కోవాలని కౌన్సిలర్ యడ్ల ఇందిరా సభ దృష్టి కి తీసుకువచ్చారు. దీనిపై కమిషనర్ పీ. శ్రీ హరిబాబు సమాధానం ఇచ్చారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ పట్టణ అభివృధి కార్యక్రమాలకు సంబంధించిన అంశాలను మన శాసన సభ్యులు ప్రత్తిపాటి పుల్లారావు దృష్టికి తీసుకెళ్లడం జరిగిందిని త్వరలో పనులు చేపట్టటం జరుగుతుందని తెలియజేసి సమావేశం ముగిసినట్లు బెల్ కొట్టి ముగించారు.



# శ్రీశైల దేవస్థానంలో మొక్కలునాటే కార్యక్రమము

**(శ్రీశైలం జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** పర్యావరణ పరిరక్షణకు మరియు క్షేత్రాన్ని మరింతగా సుందరీకరించేందుకు శ్రీశైలక్షేత్ర పరిధిలో పలుచోట్ల మొక్కలను నాటబడుతున్నాయి. ఈ వర్షాకాలం ముగిసేలోగా కనీసం 3000 మొక్కలు నాటేవిధంగా ప్రణాళికలు రూపొందించబడ్డాయి. ముఖ్యంగా దేవతా వృక్షాలు, నీడనిచ్చేమొక్కలు, పూలచెట్లు, సుందరీకరణ మొక్కలు ఆయా ప్రదేశాలలో నాటేవిధంగా సమగ్ర విధానాన్ని రూపొందించడం జరిగింది. మొత్తం మొక్కలలో 30% మేర దేవతావృక్షాలు నాటడం జరుగుతుంది. ఈ దేవతా వృక్షాలలో బిల్వం, కదంబం, రుద్రాక్ష, తెల్లమద్ది, ఉసిరి, రావి, మేడి, వేప మొదలైన వృక్షాలు నాటబడుతాయి. అదేవిధంగా పలు పార్కింగ్ ప్రదేశాలు, ఆరుబయలు ప్రదేశాలు మొదలైనచోట్ల నీడనిచ్చే చెట్లు నాటబడుతున్నాయి. వలయరహదారికిరువైపులా కూడా మరిన్ని మొక్కలు నాటడం జరుగుతోంది. ఈ మొక్కలు నాటే కార్యక్రమములో భాగంగా పంచమఠాల చుట్టూ దేవతా మొక్కలు నాటబడుతున్నాయి. విభూతిమఠం ప్రాంగణములో కార్యనిర్వహణాధికారి శ్రీ యం. శ్రీనివాసరావు ఉసిరి, జమ్మి, పొగడ, కదంబం, తెల్లమద్ది మొక్కలను నాటడం జరిగింది. ఈ సందర్భంగా కార్యనిర్వహణాధికారి మాట్లాడుతూ నాటిన చెట్ల సంరక్షణపట్ల కూడా ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని ఉద్యానవన అధికారులను ఆదేశించారు. క్రమం తప్పకుండా మొక్కలకు నీళ్ళు పోస్తుండాలన్నారు. పంచమఠాల వద్ద మరింత ఆధ్యాత్మిక వాతావరణాన్ని కల్పించేందుకు. దేవతామొక్కల పెంపకం ఎంతో దోహదం చేస్తుందన్నారు. ఈ కార్యక్రమములో ఆలయ సహాయ కార్యనిర్వహణాధికారి ఎం. హరిదాసు, అర్చకులు, ఉద్యానవన అధికారులు జి. ఈశ్వరరెడ్డి, యస్. లోకేష్, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్ గల్లా రామచంద్రరావు (రాము) పుట్టినరోజు వేడుకలు

కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించిన ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ, మణి దంపతులు



**కాకినాడ జిల్లా జగ్గంపేట జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** భూపతిపాలెం రెసిడెన్షియల్ స్కూల్ చైర్మన్, జగ్గంపేట నియోజకవర్గ తెలుగు యువత అధికార ప్రతినిధి జ్యోతుల నెహ్రూ ప్రియ శిష్యుడు గల్లా రామచంద్రరావు (రాము) పుట్టినరోజు వేడుకలు జగ్గంపేట మండలం ఇర్రిపాక ఎమ్మెల్యే స్వగృహంలో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి జగ్గంపేట శాసనసభ్యులు, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ మణి దంపతులు హాజరై కేక్ కట్ చేసి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసి ఆశీస్సులు అందించారు. ఈ సందర్భంగా గల్లా రాము మాట్లాడుతూ దైవ సమానులు నా గురువు జ్యోతుల నెహ్రూ సమక్షంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించుకోవడం పుణ్య దంపతుల ఆశీస్సులు తీసుకోవడం చాలా ఆనందంగా ఉందని జగ్గంపేట నియోజకవర్గంలోని నాలుగు మండలాల కూటమి నాయకులు సోషల్ మీడియా ద్వారా, ఫోన్ ద్వారా వ్యక్తిగతంగా నాకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసిన వారందరికీ హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని అన్నారు. ఈ కార్యక్రమంలో గోకవరం సొసైటీ చైర్మన్ ఘాజింగం సత్తిబాబు, జగ్గంపేట నియోజకవర్గం తెలుగు యువత ఉపాధ్యక్షులు బద్ది సురేష్, నాగం వెంకటపతి, దాసరి సీతారామకృష్ణ, గేడ్డం బాబు, తదితరులు పాల్గొన్నారు.

# పేదవారి ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్

బిబిబిగోకవరం క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు

ఎమ్మెల్యే , టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ తలపెట్టిన అన్న క్యాంటీన్ కొనసాగింపులో భాగంగా అన్నదానం నిర్వహించిన కన్నబాబు





**జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** పేదవారి ఆకలి తీర్చేందుకే అన్న క్యాంటీన్ లక్ష్యమని గోకవరం మండల క్లస్టర్ ఇంచార్జ్ కన్నబాబు అన్నారు. జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ తలపెట్టినటువంటి అన్నా క్యాంటీన్ కొనసాగింపులో భాగంగా సోమవారం జగ్గంపేటలో ఎన్టీఆర్ విగ్రహం వద్ద అన్న క్యాంటీన్ నిర్వహించడం జరిగిందన్నారు. యువ నాయకులు కాకినాడ జిల్లా అధ్యక్షులు జ్యోతుల నవీన్ కుమార్ ఎప్పటికప్పుడు పర్యవేక్షణలో దిగ్విజయంగా ఈ కార్యక్రమం ముందుకు సాగుతుందన్నారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల ఆకలి తీర్చడం కోసం చేపట్టిన అన్న క్యాంటీన్ ను గత వైసిపి ప్రభుత్వం నిర్వీర్యం చేసి పేదల పొట్ట కొట్టిందన్నారు. కూటమి ప్రభుత్వం సారథ్యంలో రాష్ట్రంలో మరల అన్న క్యాంటీన్ కొనసాగించడం ఎంతో సంతోషదాయకమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమంలో జగ్గంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ అడపా భరత్ కుమార్, టిడిపి రాష్ట్ర కార్యదర్శి ఎస్వీఎస్ అప్పలరాజు,జగ్గంపేట మండల అధ్యక్షులు మారిశెట్టి భద్రం, రాష్ట్ర ఆర్యవైశ్య సంఘ డైరెక్టర్ కొత్త కొండబాబు , నియోజవర్గ సమన్వయ కమిటీ సభ్యులు మండిగగంగాధర్, గోకవరం మండల టిడిపి మీడియా కోఆర్డినేటర్ కొంగరపు రాజు, దాపర్తి సీతారామయ్య, బోలగుండ రాజారెడ్డి, పాండ్రంగి రాంబాబు, మారిశెట్టి గంగ, మారిశెట్టి రాధా, దేగల సత్యనారాయణ , కాజా తదితరులు పాల్గొన్నారు.

# ధనాపురం గ్రామంలో హై స్కూల్ దగ్గర రోడ్డు మార్గంలో బారి కేడ్లు ఏర్పాటు చేయాలని, డి.ఎస్.ఎఫ్ ఆధ్వర్యంలో సబ్ కలెక్టర్ మౌర్య భరద్వాజ్ గారికి వినతి పత్రం ఇవ్వడం జరిగింది



**జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** వినతి పత్రాన్ని ఉద్దేశించి %ణూఖీ% జిల్లా అధ్యక్షుడు ధనపురం ఉదయ్ ప్రదీప్ మాట్లాడుతూ...... ధనాపురం గ్రామంలో హై స్కూల్ పాఠశాలకు వందల మంది విద్యార్థులు చదువుకోడానికి వస్తున్నారు... కానీ అక్కడ బారి కేడ్లు లేనందువల్ల వాహనాలు అతివేగంగా రావడం వల్ల విద్యార్థులు పాఠశాలకు వెళ్లేటప్పుడు వచ్చేటప్పుడు ప్రమాదాలు జరిగే అవకాశం ఉంది... కావున పాఠశాల ఆవరణ రోడ్డు మార్గంలో బారి కేడ్లు ఏర్పాటు చేయాలని, సబ్ కలెక్టర్ గారికి తెలియజేస్తూ వారు మాట్లాడడం జరిగింది ... సబ్ కలెక్టర్ గారు తక్షణమే అధికారులకు చెప్పి భారీ కేడ్లు ఏర్పాటు చేపిస్తానని చెప్పడం జరిగింది.

# డిప్యూటీ ఎంపీడీవో ఎన్ ఎన్ వి మూర్తి ని సత్కరించిన మండల పరిషత్ సిబ్బంది



**జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం డిప్యూటీ ఎంపీడీవో గా పనిచేస్తున్న ఎన్ ఎన్ వి మూర్తి దుం బ్రి గడ డిప్యూటీ ఎంపీడీవో గా బదిలీ కావడంతో సోమవారం నాతోరం మండల ప్రజాపరిషత్ కార్యాలయం నందు పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్ సిబ్బంది ఘనంగా సన్మానించి సత్కరించారు ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎంపీపీ సాగిన లక్షణం మూర్తి మాట్లాడుతూ డిప్యూటీ ఎంపీడీవో ఎన్ ఎన్ వి మూర్తి ఉద్యోగం పట్ల ఎంతో నిబద్ధత నిజాయితీగా పనిచేశారని ఇటువంటి అధికారి మన మండలం నుండి వెళ్లడం బాధాకరమైన విషయమని ఆయన అన్నారు గ్రామ పంచాయతీలలో నెలకొన్న సమస్యలపై వెంటనే పరిష్కరించే విధంగా చొరవ చూపేవారని అన్నారు అనంతరం ఆయన సత్కరించి సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో మండల పరిషత్ ఏవో పి పార్థసారథి మండల ఇంజనీరింగ్ అధికారి వెంకటేశ్వర్ అమ్మ పంచాయతీ కార్యదర్శులు మండల పరిషత్తు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి అధ్యక్షులుగా పీవీఎం మాధవ్ నియామకం



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు నాయకులు సోమవారం భారతీయ జనతా పార్టీ ఆంధ్ర ప్రదేశ్ నూతన రాష్ట్ర అధ్యక్షులుగా నియామకం అయినందున ఆయనకు కృతజ్ఞతలు తెలియజేస్తూ పివిఎన్ మాధవ్ భారతీయ జనతా పార్టీకి ఎనలేని సేవలు చేసి పార్టీ ప్రతిష్ట కోసం ఆయన పనిచేసినందున జాతీయ నాయకులు మాధవ్ ని గుర్తించి రాష్ట్ర భారతీయ జనతా పార్టీ అధ్యక్షులుగా నియమించినందున జిల్లా రాష్ట్ర జాతీయ నాయకులకు కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని నాతవరం మండలం భారతీయ జనతా పార్టీ కార్యకర్తలు సీనియర్ నాయకులు హర్షం వ్యక్తం చేశారు.

# రౌతులపూడి మండలం రాజవరం గ్రామంలో ముద్రగడ పర్యటన



**జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** రౌతులపూడి మండలం రాజవరం గ్రామం లో మాజీ మంత్రి పిఏసి కమిటీ సభ్యులు ముద్రగడ పద్మనాభం వైసీపీ కో ఆర్డినేటర్ ముద్రగడ గిరిబాబు పర్యటించారు రాజవరం గ్రామ సర్పంచ్ సోమరౌతు తిరుమల వెంకన్న దొర వెంకట వరాహ లక్ష్మి నరసయ్యమ్మ ను మాజీ మంత్రి ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరిబాబు కలిశారు. వెంకన్న దొర నివాసం లో వైసీపీ కార్యకర్తలు, నాయుకులు, అభిమానులు ముద్రగడ పద్మనాభం, ముద్రగడ గిరి బాబు ను కలిశారు. ముద్రగడ పద్మనాభం మాట్లాడుతూ ప్రజలు చూపిస్తున్న అభిమానం మరువలేనిదన్నారు ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

అఖండ భూమి


మంగళవారం 01-07-2025

## కూటమి ప్రభుత్వంతోనే అభివృద్ధి పనులు



**చెరుకుపల్లి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత గ్రామాలలో అభివృద్ధి అని మండల పార్టీ అధ్యక్షులు మల్లాది రామకృష్ణ అన్నారు. చెరుకుపల్లిజి మండలంలోని ఆరంబాక గ్రామపంచాయతీ ఎస్సీ కాలనీలో సుమారు ఐదు లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన సిసి రోడ్డు నిర్మాణ పనులకు మండల సీనియర్ నాయకులు ఎం ఆర్ కె మూర్తితో కలిసి ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎం ఆర్ కె మూర్తి మాట్లాడుతూ గత ఐదు సంవత్సరాలలో గ్రామాల్లో రోడ్లు అధ్వానంగా మారాయని కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రతి గ్రామంలో సిసి రోడ్ల నిర్మాణం ప్రభుత్వం చేపట్టిందని ఆయన గుర్తు చేశారు. గ్రామాల్లో ప్రజలు అభివృద్ధికి సహకరించి గ్రామాలను మరింత ఉన్నతంగా తీర్చిదిద్దుకోవాలని ఆయన సూచించారు. కార్యక్రమంలో ఈవోపీఆర్డి జి శ్రీనివాసు , పంచాయతీ కార్యదర్శి జి మురళీకృష్ణ మండల పార్టీ కార్యదర్శి ఈఊరి దుర్గాప్రసాద్, వేము మోహన్, రవికుమార్, పలువురు టిడిపి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైల దేవస్థానం శ్రీ స్వామి అమ్మవార్ల అన్నప్రసాద వితరణకువిరాళం



**శ్రీశైలం జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలదేవస్థానం నిర్వహిస్తున్న శాశ్వత అన్నప్రసాద వితరణ విరాళం రూ. 1,000,00/-లను అమిత్‌కుమార్ మన్నూర్, గుల్బర్గా, కర్ణాటక వారు విరాళాన్ని అందజేశారు. పర్యవేక్షకులు పి. దేవిక, సీనియర్ అసిస్టెంట్ సి.హెచ్. కోమలికి అందజేయడం జరిగింది. దాతకు తగు రశీదు, ప్రసాదాలు, శేషవస్త్రం అందజేయబడ్డాయి

## మురుగునీరు తరలింపుకు మార్గం ఏర్పాటు చేస్తాం



ఎంపీడీఓ ఏ రాజు.

**ఆలమూరు, జూన్ 30(అఖండ భూమి న్యూస్):** మండల కేంద్రం ఆలమూరులోని స్థానిక ప్రభుత్వ సామాజిక ఆస్పత్రి (సీహెచ్‌సీ)లో రోజుల తరబడి నిల్వ ఉంటున్న మురుగునీరును గ్రామ పంచాయతీ డ్రైనేజీకి తరలించే ఏర్పాటు చేస్తానని ఎంపీడీఓ ఏ రాజు అన్నారు. కొత్తపేట ఆర్‌డీఓ పి.శ్రీకర్ ఆదేశాల మేరకు ఎంపీడీఓ రాజు సోమవారం స్థానిక సీహెచ్‌సీని పరిశీలించారు. ఆస్పత్రులో ఎదుర్కొంటున్న ఇబ్బందులను వైద్యాధికారులు అభిలాష్, మనుదీప్‌ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ నేలపూడి లావణ్య, కార్యదర్శి కె.మోక్షాంజలితో చర్చించారు. ప్రస్తుతం ఆస్పత్రిలో మురుగునీరు తరలించేందుకు తాత్కాలిక ఏర్పాట్లు చేయాలని నిర్ణయించారు. అలాగే ఆస్పత్రిలో వ్యర్థాలను నిల్వ చేసి ఒకేసారి తరలించే విధంగా చెత్తకుండీలను ఏర్పాటు చేస్తామని వారు ఎంపీడీఓ రాజుకు తెలిపారు.

## సోంపురం ఆనందపురం రోడ్డును గాలికి వదిలేస్తారా?

సిపిఎం జిల్లానాయకుడు చల్ల జగన్



**వేపాడ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** వేపాడ రోడ్డుగా పిలిచే సోంపురం -ఆనందపురం రోడ్డు కూ 36 లక్షలు ఎండిబి నిధులు కేటాయించి అప్పటి రాష్ట్ర మంత్రివర్యులు బొత్స సత్యనారాయణ చేతుల మీద ప్రారంభించి ఏళ్ళ గడుస్తున్న వేపాడ- ఆనందపురం రోడ్డు పనులు పూర్తి చేయకపోవడం విచారకరమని సిపిఎం జిల్లా నాయకుడు చల్ల జగనన్నారు. సోమవారం వేపాడ మండల కేంద్రంలో గుంతల రోడ్డు వద్ద జగన్ మాట్లాడుతూ మండల కేంద్రానికి ప్రజలు రావాలన్న నా నా అవస్థలు పడుతున్నారన్నారు . పనులు మధ్యలో ఆపేసి కాంట్రాక్టర్ వెళ్ళిపోయారని అప్పటి జగన్ ప్రభుత్వం నిర్మాణం పూర్తి కాకపోయినా కూటమి ప్రభుత్వం కూడా శ్రద్ధ చూపకపోవడం వలన 29 పంచాయతీల ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారన్నారు. అలాగే వేపాడంటేనే బెంబేలెత్తిపోతున్న అధికారులు తక్షణమే స్పందించి వేపాడ - ఆనందపురం రోడ్డును పూర్తి చేసి మండలప్రజల రవాణా కష్టాలను తీర్చాలని జగన్ కోరారు.

## పదవి విరమణ పై వెళ్లిన ఉపాధ్యాయుడుకు ఘన సన్మానం



**వేపాడ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** మండలంలోని నీలకంఠ రాజపురం ప్రాథమిక ఉన్నత పాఠశాల నుంచి పదవీ విరమణ పై వెళ్లిన ఉపాధ్యాయుడు చింతల గణేష్ మాస్టారు దంపతులకు ఘనంగా వీడ్కోలు సభ ఏర్పాటు చేసి డిసిసిబి మాజీ చైర్మన్ వే చలపు వెంకట చిన రాము నాయుడు చేతుల మీదుగా ఘన సన్మానం చేయడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఏ శ్రీనివాసరావు తెలిపారు. సోమవారం నీలకంఠరాజపురం ప్రాథమిక ఉన్నత పాఠశాలలో హెచ్ఎం ఏ శ్రీనివాసరావు అధ్యక్షతన ఏర్పాటు చేసిన ఈ సమావేశంలో పాఠశాల నుండి పదవీ విరమణ పై వెళ్లిన చింతల గణేష్ మాస్టర్ దంపతులకు వేచలపు వెంకట చిన రామ నాయుడు ఘనంగా సన్మానించారు. అనంతరం వారు పాఠశాలకు చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమములో మాజీ జెడ్పిటిసి మూకల కస్తూరి, మాజీ ఎంపీటీసీ వేచలపు జగ్గుబాబు, పాఠశాల కమిటీ చైర్మన్ కింతాడ సత్యవతి,పాటశాల ఉపాధ్యాయులు, సి ఆర్ పి లు. విద్యార్థులు పాల్గొన్నారు.


## మహా న్యూస్ కార్యాలయంపై దాడి హేయమైన చర్య



**ఎమ్మెల్యే కోళ్ల లలిత కుమారి. జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** తెలుగు రాష్ట్రాల్లో ప్రముఖ మీడియా ఛానల్ మహా న్యూస్ ప్రధాన కార్యాలయంపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నానని శృంగవరపుకోట ఎమ్మెల్యే కోళ్ళ లలిత కుమారి అన్నారు.దుండగులు దాడి చేసి విధ్వంసం సృష్టించడం దారుణమని ప్రజాస్వామ్యంలో ఇటువంటి దాడులకు తావు లేదు, ప్రజలు, సమాజం ఇలాంటివి ఎప్పటికి ఆమోదించరు. మహా టీవీపై దాడి చేసినవారిపై తెలంగాణ ప్రభుత్వం వెంటనే స్పందించి చర్యలు తీసుకోవాలని కోరారు. మహా న్యూస్ యాజమాన్యానికి సంఘీభావం తెలుపుతున్నానని అన్నారు. ఇటువంటి దాడులను పార్టీలకతీతంగా అందరూ ఖండించాలని ఆమె అన్నారు.

## మార్షల్ ఆర్ట్స్ లో ఛాంపియన్షిప్ సాధించిన నాగ సాయి తన్మయి

అభినందించిన కరాటే చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్" బాకూరు పాండురాజు"



**కొయ్యూరు అల్లూరి జిల్లా జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** జాతీయస్థాయి పాఠశాల క్రీడా పోటీల్లో మొదటిసారిగా ఆంధ్ర రాష్ట్రం నుండి పాల్గొని జాతీయస్థాయిలో ట్యాంగ్ టా మాస్టర్ ఆర్ట్స్ లో ఛాంపియన్షిప్ సాధించిన మినుములు నాగసాయి తన్మయి నీ పాడేరు సెంటెన్స్ ప్రిన్సిపల్ మరియానా, వైస్ ప్రిన్సిపల్ అన్నమారి ఇంటర్నేషనల్ కొపుకాన్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరు పాండు రాజు అభినందించారు. మణిపూర్ రాష్ట్రంలో జరిగిన 68వ జాతీయ పాఠశాల క్రీడా పోటీల్లో పాడేరు సెంటెన్స్ పాఠశాల 9వ తరగతి విద్యార్థి నాగ సాయి తన్మయి ఇంటర్నేషనల్ కొపుకాన్ కరాటే క్లబ్ చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ బాకూరు పాండురాజు వద్ద శిక్షణ తీసుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో కరాటే చీఫ్ ఇన్ స్ట్రక్టర్ ఎగ్జామినర్ పాండురాజు మాట్లాడుతూ జాతీయ స్థాయిలో ఛాంపియన్షిప్ సాధించడానికి ప్రోత్సహించిన అల్లూరి జిల్లా కలెక్టర్ దినేష్ కుమార్ జిల్లా విద్యాశాఖ అధికారి బ్రహ్మాజీరావు జిల్లా స్పోర్ట్స్ అధికారి జగన్మోహన్ జిల్లా పాఠశాల గేమ్స్ సెక్రెటరీ కొండబాబు మాజీ సెక్రెటరీ సూరిబాబు జిల్లా పిఈటిపిడి ఆర్గనైజేషన్ భూపతి రాజు కు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది పీడీలు గణేష్ పరశురాం తదితరులు పాల్గొన్నారు

## కబ్జాదారుల చెర వీడని కలియుగ దైవం వెంకటేశ్వరస్వామి ఆలయం





**చెరుకుపల్లి జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** బాపట్ల జిల్లాలోని చెరుకుపల్లిజి మండల కేంద్రము లోని ఖాదర్ ఖాన్ సెంటర్లో దశాబ్దాల కాలంగా కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం ఉంది. వెంకటేశ్వర స్వామి వారంటేనే నిత్య కళ్యాణం పచ్చ తోరణం అన్నట్లుగానే రోజు ఈ ఆలయం భక్తుల రాకపోకలతో స్వామి దర్శన భాగ్యం కల్పిస్తూ ఉండేవారు. పూర్వం దాతల సహాయ సహకారాలతో భూమి విరాళంగా ఇవ్వడంతో ఇక్కడ శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణం భక్తులకు మనోభావాలకు అనుగుణంగా , ఆధ్యాత్మికంగా ఆలయం రూపాంతరం చెందింది. శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయం అంటేనే భక్తులకు ఈ ఆలయంస్మరణకు వచ్చేది. నాటి నుండి దశాబ్దాల కాలంగా స్వామి వారికి నిత్య పూజా కార్యక్రమాలు ఈ ఆలయంలో జరుగుతూ ఉండేది. స్వామి వారికి కళ్యాణోత్సవం, ఊరేగింపు, విశేష పూజా కార్యక్రమాలను ఈ ఆలయంలో శాస్త్రోక్తంగా భక్తులు నిత్యం నిర్వహిస్తూ ఉండేవారు. ఇంతటి ప్రాధాన్యత కలిగినటువంటి ఈ ఆలయం 216 ఏ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా ఆలయ ప్రాకారాన్ని కొంతమేరకు తొలగించడం జరిగింది. ఈ నేపథ్యంలో మిగిలి ఉన్న రెండు సెంట్లు భూభాగంలో స్వామివారి ఆలయాన్ని నూతనంగా నిర్మించాలని భక్తులు సమాలోచన చేస్తుండగా గ్రామానికి చెందిన ప్రస్తుత ఉపసర్పంచ్ రెండు సెంట్లు స్థలాన్ని ఆక్రమించుకొని వ్యాపార భవనాన్ని నిర్మించుకోవడం జరిగింది. దేవాలయ భూమిని ఆక్రమించుకునేటువంటి దుర్బుద్ధికి ఎవరు పాల్పడతారులే అనుకున్న భక్తులకు నిర్మాణం చేపట్టే ప్రక్రియలు అసలు విషయం బయటికి రావడంతో యావన్మంది భక్తులు విస్తు పోయారు. జరిగిన ఆక్రమణ గురించి ఆక్రమణదారున్ని ప్రశ్నించగా ఇది నా కుటుంబ సభ్యుల ల పేరున ఉంది నేను కూల్ డ్రింక్ షాపు ,జ్యూస్ పాయింట్ వ్యాపారం చేసుకోవాలి అని చెప్పడంతో గ్రామస్తులు భక్తులు విస్తు పోయారు. ఆక్రమణదారునికి ఇదే ఆలయం సమీపంలో సొంత స్థలం ఉన్నప్పటికీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ భూభాగాన్ని ఆక్రమించుకోవడం గమనార్హం. దీనిపైన భక్తులు ఇప్పటికే ప్రభుత్వ వివిధ శాఖల అధికారులు దృష్టికి సమస్యను తీసుకువెళ్లడం జరిగింది. భక్తులకు కలియుగ దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారి ఆలయ భూమి ఆక్రమణకు గురవటం పట్ల ఆగ్రహ వేషాలు వెల్లువెత్తుతున్నాయి. ఇప్పటికే భక్తులు ఈ చర్యను తీవ్రస్థాయిలో ఖండిస్తూ కార్యాచరణ చేపట్టడం కూడా జరిగింది. ఆక్రమణదారు ఇప్పటికైనా స్వామివారి ఆలయ భూభాగ ఆక్రమణ పట్ల క్షమాపణ చెప్పి ఆలయ నిర్మాణానికి సహకరించాలి, లేనిపక్షంలో కార్యాచరణను మరింత ఉధృతం చేస్తామని గ్రామం, చుట్టుప్రక్కల ప్రాంతాల్లోని భక్త మహాశయులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వ అధికారులు కూడా తక్షణమే స్పందించి పరిస్థితి తీవ్రతరం కాకముందే ఆక్రమణదారుల నుండి ఆలయ భూమిని విడిపించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉంది.

## పేలుడు పదార్థాల నిల్వ గిడ్డంకి ప్రజాభిప్రాయం అక్కర్లేదా

నిబంధనలకు విరుద్ధంగా జనావాసాలు,గ్రామ సమీపంలో అనుమతులు ఎలా ఇస్తారు

ప్రజల ప్రాణాలతో చెలగాటమాడుతారా అంటున్న గ్రామస్తులు

**వేపాడ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** పేలుడు పదార్థాల పేలుళ్ల దాటికి ఇప్పటికే రాష్ట్రంలోనూ అనేకమంది ప్రాణాలు గాల్లో కలిసిపోతున్న విషయాలు ఎప్పటికప్పుడు పత్రికల ద్వారా వెలుగులోకి వస్తూనే ఉన్నాయి. పైగా జిల్లాకు అనుకొని ఉన్న అనకాపల్లి జిల్లాలో కూడా ఇదే సంఘటన జరిగి నెలకు పైగా కావస్తుంది.అలాంటిది పేలుడు పదార్థాల నిల్వ గిడ్డంగిని గ్రామ సమీపంలో మామిడి తోటలో నిర్మిస్తే అనుమతులు అధికారులు ఎలా ఇస్తారని మండలంలోని చామలాదేవి అగ్రహారం గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.చామలాదేవి అగ్రహారం రెవిన్యూలో సర్వే నెంబరు 4లో వావిలపాడు గ్రామానికి చెందిన భూ యజమానుల దగ్గర ఏడువాక ఉమా మహేశ్వర రావు అనే వ్యక్తి రెండు ఎకరాలు లీజుకి తీసుకొని బ్లాస్టింగ్ పేలుడు పదార్థాల గిడ్డంగిని నిర్మించి పంచాయతీ తీర్మానంతో పాటు జిల్లా అధికారుల అనుమతులకు ప్రయత్నిస్తున్నట్లు తెలిసిన వెంటనే గ్రామస్తులు జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదులు చేసినప్పటికీ అధికారులు పట్టించుకోకపోవడం దారుణం అంటున్నారు.పేలుడు పదార్థాల గిడ్డంగి నిర్మించే ముందు ప్రజల అభిప్రాయ సేకరణ చేపట్టవలసిన అవసరం అధికారులకు లేదా, రాతి క్వారీలు తవ్వకానికి ఇదే పేలుడు పదార్థాలతో పేలించేందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజల అభిప్రాయంతో పాటు ఎన్జీవో సంస్థల ధ్రువపత్రాలను కూడా ఇచ్చిన తర్వాతే క్వారీల తవ్వకాలకు అనుమతులు అధికారులు మంజూరు చేస్తారు.కానీ ఏకంగా పేలుడు పదార్థాల గిడ్డంగి అనుమతుల విషయంలో ఎందుకు అభిప్రాయ సేకరణ చేపట్టలేదని దీని వెనక అధికార పార్టీ నాయకుల హస్తం ఉన్నట్లు తెలుస్తుంది.గిడ్డంగి యజమాని కూడా అధికార పార్టీ నాయకులు అండదండలు పుష్కలంగా ఉన్నాయని అధికారులైనా గ్రామస్తులైనా ఏం చేస్తారని బహిరంగంగా అంటున్నట్లు గ్రామస్తులు అంటున్నారు. ఒకవేళ ఏదైనా జరగరాని సంఘటన జరిగితే అప్పుడు ఎవరు బాధ్యత వహిస్తారని ప్రశ్నిస్తున్నారు. గిడ్డంగి నిబంధనలకు విరుద్ధంగా నిర్మించారని జిల్లా కలెక్టర్ గ్రీవెన్స్ లో గ్రామస్తులు ఇచ్చిన ఫిర్యాదులకు అలాగే పత్రికలలో వచ్చిన వార్తలపై స్పందించి వచ్చిన అధికారులు ఏం చేశారన్నది ఎవరికి అంతుపట్ట లేదని గ్రామస్తులు అంటున్నారు.జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు ఇచ్చిన వెంటనే గిడ్డంగిని సీజ్ చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ సంబంధిత దిగువ స్థాయి అధికారులు గిడ్డంగి యజమానితో కుమ్మక్కై ఎటువంటి చర్యలు చేపట్టకపోవడం పలు అనుమానాలకు తావిస్తోందని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పంచాయతీ తీర్మానం ఇచ్చారని సంగతి తెలిసినాడే కలెక్టర్ గ్రీవెన్స్ లో ఫిర్యాదు చేశామని అప్పటినుంచి ఫిర్యాదులు చేస్తూనే ఉన్నా పేలుడు పదార్థాల నిల్వ గిడ్డంగికి అనుమతులు





ఇవ్వడం చూస్తే ప్రజల ప్రాణాలంటే అధికారులకు లెక్కలేదనే అనిపిస్తుందని వాపోతున్నారు.ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి పూర్తిస్థాయిలో దర్యాప్తు చేపట్టి గిడ్డంగికి అనుమతులు రద్దు చేయాలని లేకుంటే పెద్ద ఎత్తున ధర్నా చేయడంతో పాటు కోర్టులను ఆశ్రయిస్తామని గ్రామస్తులు అంటున్నారు.

## ప్రజల సమస్యలు పరిష్కరించలేనప్పుడు!!

ప్రభుత్వ కార్యాలయాలు ఎందుకు??

ప్రభుత్వ అధికారులు ఎందుకు??

కాలువ సమస్య 7 రోజుల్లో పరిష్కరించాలి లేనియెడల ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ధర్నాకు పిలుపునిస్తాం!!

దాదిపోగు నవీన్ మాదిగ

ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్









**కర్నూలు కలెక్టరేట్ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** ఎమ్మిగనూరు మండలం ఏనుగుబాల గ్రామం ఎస్సీ కాలనీలో ప్రభుత్వ కాలువ పూడ్చిన ప్రభుత్వ స్కూల్ టీచర్ షుద్రక్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని కాలువలో ఉన్న మట్టి తీయించకుండా వీరితోనే కుమ్మక్కై కాలువ సమస్యను మరుగున పెట్టిన ఏనుగుబాల పంచాయతీ సెక్రెటరీ, ఎమ్మిగనూరు. డిప్యూటీ ఎంపీడీఓ, ఎంపీడీఓ అధికారులను సస్పెండ్ చేసి కాలువలో ఉన్న మట్టి తీయించి యధావిధిగా నీళ్లు పారే విధంగా చేయాలి. ఎమ్మిగనూరు మండలం ఏనుగుబాల గ్రామం ఆరెకంటి రాజు %ం/శీ% రోగెన్న అను నేను వ్రాయునది మా ఇంటి పక్కన ఉన్న ప్రభుత్వ కాలువ ను 2023 సంవత్సరంలో టీచర్ షుద్రక్ మరియు తన కుటుంబ సభ్యులు బంధువులు కలిసి కాలువ పూడ్చారు ఈ విషయంపై గతంలో కలెక్టర్ కి ఎంపీడీవో కి ఎస్ఐ కి కాలువను తీయించాలి అంటూ అర్జీలు ఇవ్వటం జరిగింది. అధికారులు స్పందించి ఎస్సై నిరంజన్ రెడ్డి పంచాయతీ సెక్రటరీ మహిళా కానిస్టేబుల్ సర్పంచు ఎమ్మార్పీఎస్ నాయకులు ఆధ్వర్యంలో 26/04/2023 నా కాలువను తీయించడం జరిగింది అదేవిధంగా మమ్మలను చూసి ఓర్వలేక అసూయతో మరొకసారి 09/04/2025 నా ఏనుగుబాల గ్రామ నివాసి అయిన స్కూల్ టీచర్ ఎస్ షుద్రక్ ట్రాక్టర్లో మట్టి తీసుకొని వచ్చి కాలువను పూడ్చడం జరిగింది కాలువను పుడిచినది అంతయు మా సీసీ కెమెరాలో రికార్డు అయి ఉన్నది చెద్రిక్ పై చట్టపరమైన చర్యలు తీసుకొని కాలవలో ఉన్న మట్టి తీయించి యధావిధిగా నీళ్లు పారే విధంగా చేయాలి అంటూ గత 80 రోజుల నుండి పంచాయతీ సెక్రెటరీ డిప్యూటీ ఎంపీడీవో , ఎంపీడీవో, తాసిల్దార్, డిపిఓ, సబ్ కలెక్టర్, కలెక్టర్ కి చాలా అర్జీలు ఇచ్చాము ఒక్క అధికారి కూడా పట్టించుకున్న పాపాన పోలేదనీ ఆవేదన వ్యక్తం చేశారు. కాలువ సమస్యను పరిష్కరించలేకపోవడంతో సోమవారం ఏపీ ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో అధికారుల నిర్లక్ష్య వైఖరిని ప్రజలందరికీ తెలియజేయాలని కాలువ సమస్య పరిష్కరించకుండా నిర్లక్ష్యం చేసిన అధికారులను సస్పెండ్ చేయాలని తక్షణమే కాలువ సమస్యను పరిష్కరించాలని సోమవారం కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మీడియా ముందు ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి దాదిపోగు నవీన్ మాదిగ మరియు, ఏపీ ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు కిరణ్ మాదిగ మాట్లాడుతూ కాలువ సమస్య 7 రోజుల్లో పరిష్కరించాలి లేనియెడల ఉమ్మడి కర్నూలు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాలలో ధర్నాకు పిలుపునిస్తాం!! అంటూ మాట్లాడారు అదేవిధంగా ప్రభుత్వ అధికారులు ఎవరి కోసం పని చేస్తున్నారో అర్థం కాకుండా పోతుంది ప్రజల సమస్యలు పట్టించుకునేది ఎవరు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ వందల మంది తమ సమస్యలతో తిరుగుతూ ఉన్నారు కానీ ఈ అధికారులు పట్టించుకోవడం లేదు ఇలాంటి అధికారుల అవినీతి ఇలాంటి అధికారుల అన్యాయాన్ని ఎండగట్టాలని బుద్ధి చెప్పాలని ఈ రోజున కలెక్టర్ ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించడం జరుగుతుంది అనంతరం కలెక్టర్ కి అర్జీ ఇవ్వడం జరిగింది కలెక్టర్ 6 రోజుల్లో సమస్య పరిష్కరిస్తామనీ తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారులి ఏపీ ఎమ్మార్పీఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ దాదిపోగు నవీన్ మాదిగ జిల్లా అధ్యక్షులు కిరణ్ మాదిగనంద్యాల జిల్లా అధ్యక్షులు విజయుడు జిల్లా కార్యదర్శి పరిగల ప్రకాష్ రాజ్ మాదిగ జిల్లా అధికార ప్రతినిధి హరిజన జయన్న మాదిగ జిల్లా ఉపాధ్యక్షులు టైలర్ రాముడమంత్రాలయం నియోజకవర్గం అధ్యక్షులు గుండుపోగుల నేపాల్ ఎమ్మిగనూరు నియోజకవర్గం అధ్యక్షులు మీనిగ నాగేష్ మాదిగ ఎమ్మిగనూరు తాలూకా ప్రధాన కార్యదర్శి ఎం విజయ్ ఎమ్మిగనూరు టౌన్ ఉపాధ్యక్షుడు సురేషు మండల అధ్యక్షులు ఆరెకంటి రాజు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో డెంగ్యూ మాసోత్సవాలను విజయవంతం చేయండి

డ్రైడే-ఫ్రైడే ను పటిష్టంగా అమలు చేయాలి

జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి





**నంద్యాల కలెక్టరేట్ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** జిల్లాలో జూలై 1 నుంచి డెంగ్యూ మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించి డెంగ్యూ నివారణకు పటిష్ట చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్లోని పిజిఆర్ఎస్ హాలులో డెంగ్యూ మాసోత్సవాలకు సంబంధించిన ప్రచార కరపత్రాలను జెసి, వైద్యాధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం జూలై నెలలో జాతీయ డెంగ్యూ మాస ఉత్సవాలను నిర్వహించాలని ఆదేశించిందన్నారు. ఇందుకు ప్రభుత్వం మూడు పద్ధతులను పాటించాలని సూచించిందని చెప్పారు.. డెంగ్యూను ఓడించడం, నీటిని పరిశీలించడం, శుభ్రం చేయడం, మూతల పెట్టడం తప్పనిసరిగా పాటించాలన్నారు. అలాగే మలేరియా నివారణకు కూడా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని వైద్యాధికారులకు సూచించారు. ప్రజలు ఆరోగ్యంగా ఆనందంగా జీవించేందుకు రాష్ట్ర ప్రభుత్వం 2047 విజన్ ప్రణాళికలతో ముందుకు వెళ్తోందని... డెంగ్యూ, మలేరియాలను నివారించి ప్రజల ఆరోగ్య సంరక్షణకు తగిన విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జెసి సి.విష్ణుచరణ్, డిఆర్ఓ రాము నాయక్, డిఎంహెచ్ఓ వెంకటరమణ, వివిధ శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జడ్పీ చైర్మన్ ను మర్యాదపూర్వం కలిసిన వేపాడ వైసిపి నాయకులు



**వేపాడ జూన్ 30 (అఖండ భూమి న్యూస్):** విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ జిల్లా పార్టీ అధ్యక్షులు మజ్జి శ్రీనివాసరావుని( చిన్న శ్రీను) వేపాడ మండల వైసీపీ శ్రేణులు సోమవారం మర్యాదపూర్వకంగా కలిసారు. వేపాడ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర బూత్ కమిటీ వింగ్ సెక్రెటరీగా నియమితులైన దొగ్గ సత్యవంతుడుతో కలిసి మండల వైసీపీ శ్రేణులు జిల్లా పార్టీ అధ్యక్షులుని మర్యాదపూర్వకంగా కలిసి దుశాలులతో సన్మానించారు.ఈ కార్యక్రమంలో వేపాడ మండల పరిషత్ ఉపాధ్యక్షులు అడపా ఈశ్వరరావు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దుల్ల మహేష్ మెరపల సత్యనారాయణ రుద్ర వెంకట్రావు నియోజకవర్గం బిసి అధ్యక్షులు మండల సీనియర్ నాయకులు సోంపురం సర్పంచ్ మురిపిండి గంగరాజు మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు నిరుజోగి వెంకట్రావు పలు గ్రామాల సర్పంచులు సిహెచ్. బాల బాబు, బోజంకి రామనాయుడు, ఎంపీటీసీలు ఆకుల సత్తిబాబు తొండవరపు వెంకటరమణ, మండల యువత అధ్యక్షులు ఉగ్గిన శ్రీను మండల జెసిఎస్ కన్వీనర్ బి.శ్రీను వీలుపర్తి మాజీ సర్పంచ్ జి.సత్యం నాయుడు కేఆర్ పేట మాజీ సర్పంచ్ పైడి బాబు కరకవలస మాజీ సర్పంచ్ దుల్ల అప్పన్న, వైసిపి నాయకులు బొడ్డు శ్రీను, తాతారావు, నిరుజోగి శ్రీను, చామంతుల గంగాధర్ నాగిరెడ్డి రాజు నాయుడు, నాగిరెడ్డి శివ సత్యం నాయుడు అవతారం శ్రీను మల్లేశ్వర రావు ఆయా గ్రామాల పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

Editor, Printed, Published and Owned by“MASAPOGU ESWARAIAH ,“H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2“Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559